ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

టెన్త్, ఇంటర్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు 3లో
అమరావతిలో పేదల ఇళ్ల స్థలాలకు సుప్రీం పచ్చజెండా

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
18-5-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 107, పేజీలు : 10+4 వెల : 6.50

తెలంగాణ-ఆంధ్ర సరిహద్దులో

# ఘోర ప్రమాదం


ప్రమాదంలో నుజ్జునుజ్జుఅయిన ఆటో

**ఆటోను లారీ ఢీకొన్న ఘటనలో ఆరుగురు కూలీలు దుర్మరణం**

**పలువురికి తీవ్ర గాయాలు**

**మృతులందరు నల్లగొండ జిల్లావాసులు**

**5 లక్షల పరిహారం ప్రకటించిన తెలంగాణ సిఎం కెసిఆర్**

**దాచేపల్లి (పల్నాడుజిల్లా), మే 17, ప్రభాతవార్త:** కూలీలతో వస్తున్న ఆటోను లారీ ఢీ కొనడంతో ఘోర రోడ్డు ప్రమాదం జరిగి ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందగా తీవ్ర గాయలైన పలువురిని గురజాల వైద్యశాలకు, మిర్యాలగూడ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ మిర్యాలగూడ వైద్యశాలలో ఒకరు మృతి చెందారు. ఈ ప్రమాదానికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి.

పల్నాడు జిల్లా దాచేపల్లి మండలంలోని పొందుగల చెక్‌పోస్టు వద్ద బుధవారం తెల్లవారు జామున ఈ సంఘటన జరిగింది. పోలీసులు తెలిపినవివరాలు ఇలా ఉన్నాయి. ≫2

# ప్రజాభ్యుదయానికే మహాక్రతువు

## అష్టోత్తర శత కుండాత్మక చండీరుద్ర, రాజశ్యామల సుదర్శన సహిత మహాలక్ష్మి యజ్ఞం మహాపూర్ణాహుతిలో పాల్గొన్న సిఎం జగన్

**విజయవాడ, మే17,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా సంక్షేమం, రాష్ట్రాభ్యుదయం కోసం నిర్వహించిన అద్భుత మహా క్రతువులో పాల్గొనే భాగ్యం తనకు కలిగినందుకు సంతోషంగాఉందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. దీక్ష, యాగఫలం రాష్ట్ర ప్రజలకు మరింత మంచి చేయాలని, మహాలక్ష్మిదేవి కటాక్షం అందరికి లభించాలన్నారు. గత ఆరు రోజులుగా విజయవాడ నగరంలోని ఇందిరా గాంధీ నగరపాలక సంస్థ క్రీడామైదానంలో జరుగుతున్న అష్టోత్తర శత కుండాత్మక చండీ రుద్ర, రాజశ్యామల సుదర్శన సహిత శ్రీ మహాలక్ష్మి మహా యజ్ఞం బుధవారం ముగిసింది. మహా యజ్ఞానికి మహా సంకల్పంతో సిఎం జగన్ నాంది పలికారు. 108 కుండాలతో, నాలుగు ఆగమనాలతో, 500ల మంది రుత్వికులతో మహాయజ్ఞం నిర్వహించారు. ఈ మహాయజ్ఞంలో ప్రతి రోజు ఉదయం యాగ క్రతువులు నిర్వహించారు. సాయంత్రం ఆరు గంటల నుండి స్తోత్రపారాయణాలు, వచనాలు, సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి.. వీటితో పాటు ప్రధాన ఆలయాలకు చెందిన దేవతా మూర్తుల కల్యాణ మహోత్సవాలు నిర్వహించారు. ఈ క్రతువు పుర్ణాహుతి కార్యక్రమంలో సిఎం జగన్ పాల్గొన్నారు. తాడేపల్లిలోని తన నివాస గృహం నుంచి యాగశాలకు చేరుకున్న సిఎం జగన్‌కు శేష వస్త్రం అందజేసి వేదాశీర్వచనాలతో వేదపండితుల వేదాశ్శీస్సుల నడుమ ఉప ముఖ్య మంత్రి (దేవాదాయ) కొట్టు సత్యనారాయణ, దేవాదాయ శాఖ కమీషనర్ శ్రీరాము సత్యనారాయణ, పలువురు ఆధ్యాత్మిక. తాత్విక వేత్తలు ఘనస్వాగతం పలికారు. అభిషేక మండపంలో శ్రీమహాలక్ష్మి అమ్మవారికి పట్టుచీరను సిఎం జగన్ సమర్పించారు. అమ్మవారికి సిఎం జగన్‌కు ప్రత్యేక పూజలను నిర్వహించారు.

కంచి నుంచి ప్రత్యేకంగా తెప్పించిన స్వర్ణప్రతిమ రూపంలో ఉన్న అమ్మవారికి సిఎం జగన్ అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరు రోజల పాటు జరిగిన ఈ మహాక్రతువు భారీగా విజయవంతమైందన్నారు. ప్రజలు, రాష్ట్ర శ్రేయస్సు కోసం ఈ రకమైన యాగ తపస్సును చేయడం దేశంలోనే ఇదే మొదటిగా జరిగిందన్నారు. ఇన్నాళ్లుగా ≫2


యాగపూర్ణాహుతి కార్యక్రమంలో సిఎం జగన్

# ఉద్యోగుల బదలీలకు గ్రీన్ సిగ్నల్

**ఉత్తర్వులు జారీ**

**విజయవాడ,మే17, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉద్యోగుల బదలీలపై నిషేదాన్ని తాత్కాలికంగా నిలుపుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 22 నుంచి 31 వరకు బదలీలకు అవకాశం కల్పిస్తూ ఆర్థిక శాఖ ఆదేశాలు ఇచ్చింది. ఉద్యోగుల బదిలీలకు సంబంధించి మార్గదర్శకాలు విడుదల చేస్తూ ఉత్తర్వులు వెలువరించింది. ఏప్రిల్30 నాటికి ఐదేళ్ల సర్వీసు పూర్తయిన వారికి బదలీ తప్పనిసరని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఏప్రిల్ 30 నాటిక రెండేళ్ల సర్వీసు పూర్తయిన వారికి బదిలీకి అవకాశంకల్పిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. గిరిజనప్రాంతాల్లో భర్తీచేసాక ఇతర ప్రాంతాలపై దృష్టి సారిస్తామని ప్రభుత్వం తెలిపింది. వాణిజ్యపన్నులు, రిజిస్ట్రేషన్ల శాఖలు, ఎక్సైజ్, రవాణా, వ్యవసాయ శాఖలు బదలీల ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఎసిబి కేసులు, విజిలెన్స్ విచారణ ఉన్నవారి వివరాలు చెప్పాలనిఆర్థిక శాఖ ఆదేశాలు జారీ చేసింది. జూన్ 1 నుంచి ఉద్యోగుల బదలీలపై మళ్లీ నిషేధం వర్తిస్తుందని ఆర్దికశాఖ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. బదిలీలు పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించింది. బదలీల కోరే వారు నిబంధనలను అనుసరించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి వుంటుంది. రెండు సంవత్సరాలు సర్వీసు పూర్తయిన వారికి బదలీ కోరే అర్హత లభిస్తోంది. అయితే ఆయా ప్రాంతాల్లో ఖాళీలను అనుసరించి బదిలీలు చేస్తారు. కచ్చితంగా బదిలీలంశంలో సర్వీసు అయిదేళ్లు ఒక చోట పూర్తయిన వారికి ప్రాధాన్యతను ఇస్తారు. ఈ క్రమంలోనే ఒక ప్రాంతం నుంచి మరోచోటికి పరస్పర బదిలీలు కుడా సర్వీసు నిబంధనలను అనుసరించే జరుగుతాయి. అయితే బదిలీల ప్రక్రియకు సంబంధించి కేవలం 10 రోజుల వ్యవధిని మాత్రమే ఇచ్చింది.

ఖరీఫ్ సీజన్‌లో రూ.1.08 లక్షల కోట్ల

# ఎరువుల సబ్సిడీ

**కేంద్ర కేబినెట్ ఆమోదం**

**న్యూఢిల్లీ,మే 17:** కేంద్ర కేబినెట్ బుధవారం ఎరువుల సబ్సిడీకింద 1.08 లక్షలకోట్ల రూపాయలు మంజూరు చేసింది. బుధవారం ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ 2023:24 ఖరీఫ్ సీజన్‌కు గాను ఈసబ్సిడీని ఆమోదించింది. దీనివల్ల ఎరువుల రిటైల్ ధరలు పెరగడానికి అవకాశం ఉండదని కేబినెట్ అభి ≫2

# మాజీ మంత్రి అఖిల ప్రియకు జైలు

**టిడిపి నాయకుడు ఎవి సుబ్బారెడ్డిపై దాడికేసులో భర్త భార్గవ్ సహా మరో ఇద్దరు అరెస్టు**

**నంద్యాల, ఆళ్లగడ్డలో ఉద్రిక్త వాతావరణం**



**నంద్యాల, మే 17, ప్రభాతవార్త:** యువగళం లోకేష్ పాదయాత్రలో భాగంగా నంద్యాల నియోజకవర్గంలోని కొత్తపల్లె గ్రామం దగ్గర మంగళవారం రాత్రి మాజీ ఆర్‌ఐసి చైర్మన్, టిడిపి నాయకుడు ఎవి సుబ్బారెడ్డిపై మాజీ మంత్రి అఖిల ప్రియ, ఆమె వర్గీయులు కలిసి దాడిచేసిన సంఘటన పాఠకులకు విధితమే. ఈసంఘటనపై పోలీసులు అఖిల ప్రియపై మరికొందరిపై హత్యాయత్నం కేసు నమోదుచేశారు. అయితే అఖిలప్రియ తన చున్ని పట్టుకొని లాగారని అందుకనే ఆవిధంగా చేయాల్సి వచ్చిందని తనకు న్యాయం చేయాలని డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డికి ఫిర్యాదు చేయడంతో ఎవి ≫2



E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: VISHNU CARS PVT. LTD.: (NELLORE) CALL: 9100776888. NOVELTY REDDY & REDDY: (BHIMAWARAM) CALL: 9948814222. MITHRA AUTO: CALL: 8297174444. SANTOSH: CALL: 9209094999. VARUN: CALL: 9885260333. BHARGAVI: (NELLORE) CALL: 9848074447. JAYALAKSHMI: (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. REDDY & REDDY MOTORS: (ELURU) CALL: 9133377574. E-OUTLETS: VARUN: (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. MITHRA AUTO: (MACHILIPATNAM) CALL: 8886063493. JAYALAKSHMI: (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. BHARGAVI: (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. REDDY & REDDY: (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455.

*Offer includes consumer offer, retail support and ISL/ Corporate offer (wherever applicable) on WagonR (S-CNG- variant only). *Terms & Conditions apply. The terms and conditions are subject to change without any prior notice. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. The black glass shade on the vehicle is due to lightning effect. Images used are for illustration purposes only. #As certified by test agency under rule 115(G) of central motor vehicle rule, 1989. Creative visualization. Colors shown may vary from actual body colors due to printing on paper. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offer is valid till 31st May 2023.



బుధవారం ధర్మశాలలో టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామాతో భేటీ అయిన పంజాబ్ కింగ్స్ సహయజమాని ప్రీతి జింటా

# ప్రజాభ్యుదయానికే మహాక్రతువు

>> జరుగుతున్న యాగం సత్ఫలితాలను ఇస్తోందన్నారు. ప్రజలంతా సంతోషంగా, నిర్మలమైన రీతిలో ఉండాలన్నారు. రాష్ట్రం సంక్షేమాభివృద్ధిలో ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా సాగుతున్నాయంటే అందుకు దేవుని దయే కారణమన్నారు. ప్రజల చల్లని దీవెనతో తమ ప్రభుత్వం అందరి మన్ననలను పొందుతూ ముందడుగులు వేస్తోందన్నారు. అనంతరం ఆఖండాహుతి జరిగింది. రాజశ్యామల అమ్మవారు వేంచేసి ఉన్న వైఖానస యాగశాలలో పూర్ణాహుతికి సంబంధించిన ఈ కార్యక్రమంలో పరమశివుడికి అత్యంత ప్రీతిపాత్రమైన నల్ల కలువలతో వేద మంత్రోచ్ఛారణల మధ్య రుత్విక్కులు, ఘనాపాటీలు, పండితులు విశేష పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో దత్తస్వామి, జీయర్‌స్వామి, శారదా పీఠానికి చెందిన పరిపూర్ణానంద స్వామితో సహా వివిధ పీఠాలకు చెందిన అధిపతులు పాల్గొన్నారు. వారందరికి పాదాభిషేకం చేసి సిఎం జగన్ ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా వారు పాలకుని విజయమే కీలకమని, ఇదే దిశలో ఆయన ముందుకు సాగాలని ఆశీస్సులు అందించారు. సనాతనధర్మ పరిరక్షణకు ప్రభుత్వపరంగా కృషి చేయాలన్నారు. సిఎం జగన్ సంకల్పంతో దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో 6 రోజుల పాటు సాగిన యాగం నేడు సిఎం జగన్ చేత పూర్ణాహుతి దీక్షతో ముగిసినట్లు పండితులు ప్రకటించారు. మంత్రులు తానేటి వనిత, బొత్స సత్యనారాయణ, జోగిరమేష్, టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, తదితరులు పాల్గొన్నారు. యాగం ముగింపు కార్యక్రమానంతరం దేవాదాయ, ధర్మాదాయ శాఖను నిర్వహిస్తున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ మహాయజ్ఞం అమ్మవారి కృపా కటాక్షాలతో అత్యంత వైభవంగా జరిగిందన్నారు. ఎనిమిది ప్రధాన ఆగమాలని అనుసరించి ఒకే దగ్గర దేవతామూర్తులకి యాగాలు నిర్వహించామన్నారు. ఇందులో ప్రధానంగా నాలుగు ఆగమాలైన పాంచరాత్రం, వైఖానస, వైదిక స్మార్తం, శైవాగమసారం యాగాలు నిర్వహించామన్నారు. ఆరు రోజుల పాటు ఎటువంటి అవాంతరాలు రాకుండా మహాయజ్ఞం నిర్విఘ్నంగా జరిగిందన్నారు. 600 మంది రుత్విక్కులు, 200 మంది వేదపండితులు ఈ యాగాలలో పాల్గొన్నారన్నారు. ప్రతి రోజు రాష్ట్రంలోని కీలక పుణ్యక్షేత్రాలకు చెందిన దేవతలు, స్వామివార్ల కల్యాణాలను నిర్వహించామన్నారు. ఆయా దేవాలయాలనుండి ప్రసాదాలను తీసుకుని వచ్చి భక్తులకు అందించామన్నారు. ముందుబెండవ సైతం రెక్క చేయకుండా రుత్విక్కులు ఈ మహా యజ్ఞంలో పాల్గొన్నారన్నారు. అనుగ్రహభాషణ చేసిన పీఠాధిపతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



అభిషేక మంటపంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి పూజలు చేస్తున్న సిఎం జగన్

# ఘోర ప్రమాదం

>> తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా దామరచర్ల మండలం నరసాపురం గ్రామానికి చెందిన 23 మంది కూలీలు మిరపకాయలు కోసేందుకు ఏపీలోని పల్నాడు జిల్లా గురజాల మండలం పులిపాడు గ్రామానికి తెల్లవారుజామున 4గంటల ప్రాంతంలో ఆటోలో వస్తుండగా పొందుగుల వద్ద మిర్యాలగూడ వైపు వెళ్తున్న లారీ ఢీ కొనడంతో ఇస్లావత్ మంజుల(25)భూక్యా పద్మ(27)సానియా సక్ర (35)భూక్యా నాని(55)మాళావత్ కవిత(30) అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. తీవ్ర గాయాలపాల్గొన వారిని ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక సిఐ బిలాలుద్దీన్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను క్రమబద్దీకరించి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గాయాల పాలైన 10మందిని స్థానిక ప్రైవేటు వైద్యశాలకు, మిర్యాలగూడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ మరొకరు మృతిచెందారు. మొత్తం మృతుల సంఖ్య ఆరుకు చేరుకుంది. ఈ ఘటనతో దామరచర్ల నరసాపురంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ దుర్ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కూలి పనులకు కోసం వెళ్తూ అసువులు బాసినవారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు సిఎం కేసీఆర్ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియో ప్రకటించారు. గాయపడ్డ వారికి రూ.లక్ష పరిహారం ప్రకటించారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావుతో మాట్లాడిన సిఎం కేసీఆర్ గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు.

# ఎరువుల సబ్సిడీ

>> ప్రాయం వ్యక్తంచేసింది. కేంద్ర మంత్రి మన్సుక్ మాండవీయ మాట్లాడుతూ 70వేల కోట్లరూపాయలు యూరియా ఎరువుకోసం, 38 వేల కోట్లు డిఎపి ఇతర ఎరువులకు సబ్సిడీగా ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీనివల్ల ఖరీఫ్ సీజన్‌లో 12కోట్లమంది రైతులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. మొత్తం 1.08 లక్షలకోట్లు ఎరువుల సబ్సిడీగా ఈ సీజన్‌లో అంటే ఏప్రిల్ సెప్టెంబరు మధ్యకాలంలో వ్యయం చేస్తామన్నారు. దీనివల్ల ఎరువుల రిటైల్ ధరల్లో ఎలాంటి మార్పులుండవని చెప్పారు. ప్రస్తుతం యూరియా బస్తా 276 రూపాయలు, డిఎపి 1350 రూపాయలు చొప్పున విక్రయిస్తున్నారు.

## రాష్ట్రానికి ఎన్‌జిటి జరిమానాపై

# స్టేకు సుప్రీంకోర్టు తిరస్కృతి

**విజయవాడ, మే17, ప్రభాతవార్త ప్రతినిధి:** చిత్తూరు జిల్లా ఆవులపల్లి, ముదివేడు, నేతిగుంటపల్లి ప్రాజెక్టు నిర్మాణాలపై ఎన్జీటీ చెన్నయ్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై స్టే ఇచ్చేందుకు భారత అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. ఎన్జీటీ వేసిన జరిమానాపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. భారీ జరిమానా చెల్లింపుపై మాత్రం పాక్షికంగా స్టే ఇచ్చింది. గాలేరు నగరి సుజల స్రవంతి, హంద్రీనీవా సుజల స్రవంతి అనుసంధానం నంలో భాగంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో చేపడుతున్న ఆవులపల్లి, నేతిగుట్టపల్లి, ముదివేడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల పనులను వెంటనే ఆపాలని గతంలో ఎన్జీటీ గతంలో ఆదేశాలు జారీ చేసింది. ప్రాజెక్టు పనుల్లో ఉల్లంఘటనలపై రాష్ట్ర ప్రభుత్వానికి రూ.100కోట్లు జరిమానా విధించింది. దీన్ని సవాల్ చేస్తూ ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం ఎన్జీటీ విధించిన స్టే ఎత్తివేతకు నిరాకరించింది. అయితే సందర్భంలో రూ.100కోట్లు చెల్లింపు సంబంధించి స్టే ఇచ్చింది. పాక్షికంగా జరిమానా మొత్తాన్ని చెల్లించకునే వెసులుబాటు కల్పించింది. ప్రస్తుతం కృష్ణా బోర్డుకు రూ.25కోట్లు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సుందరేశ్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. ఈ కేసులో ఏపీ ప్రభుత్వం తరపున న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు విన్పించారు. ఎన్జీటీ రూ.100 కోట్లు జరిమానా విధించడం చట్టబద్దం కాదని ఆయనవాదించారు. ప్రాజెక్టులను మీకు అనుకూల రీతిలో విడగొట్టడం ఎలాచట్టబద్దమని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. రూ.100కోట్లు జరిమానా నిలుపుదల చేయాలని కోర్టును ముకుల్ రోహత్గి కోరారు. దీనిపై సుప్రీంకోర్టు స్పందించింది. జరిమానా పాక్షికంగా చెల్లింపు చేయాలని ఆదేశం చింది ఏపీ ప్రభుత్వ పిటిషన్‌పై ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. దీంతో తదుపరి విచా రణను న్యాయస్థానం అక్టోబరుకు వాయిదా వేసింది.

# డికెఎస్, సిద్ధరామయ్యలతో రాహుల్ భేటీ

**న్యూఢిల్లీ, మే 17:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యమెజార్టీ సాధించిన కాంగ్రెస్ పార్టీ పాలన పగ్గాలుచేపట్టేందుకు శాసనసభా పక్షనేత ఎంపిక ఇప్పటికీ ఆలశ్యం అవుతూ ఉంది. సిఎం పదవిరేసులో ఉన్న ఇద్దరునేతలు ప్రస్తుతం ఢిల్లీలోనే మకాంవేశారు. ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేను కలిసిన తర్వాత తాజాగా బుధవారం ఏఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీని కూడా వేరువేరుగా కలిశారు. ముఖ్యమంత్రి పదవికి ఉన్న అర్హతలన్నింటినీ ఇప్పటికే హైకమాండ్‌కు తెలిపిన వీరిద్దరూ రాహుల్‌ను కలిసి తమ అభ్యర్థిత్వంపై చర్చలుజరిపారు. ఇప్పటికే కేంద్ర పరిశీలకులు ఎమ్మెల్యేల అభిప్రాయాలను సేకరించి హైకమాండ్‌కు నివేదించిన సంగతి తెలిసిందే. కర్ణాటక సిఎం అభ్యర్థిని రాహుల్, సోనియాతో నిర్ణయిస్తారని ఇప్పటికే ప్రకటించిన మల్లిఖార్జున్ ఖర్గే తన అభిప్రాయాన్ని ఇప్పటికే వీరిద్దరికీ తెలియజేశారని కర్ణాటక నేతలు పేర్కొంటున్నారు. మరోవైపు ఇరువురునేతల మద్దతు దారులు రాహుల్ నివాసం వద్దకు చేరి నినాదాలు చేయడం ఆరంభించారు. తమనేతకే సిఎం పదవి ఇవ్వాలంటూ భారీ ఎత్తున ప్రదర్శనలు నిర్వహించారు. ఇదిలా ఉంటే కాంగ్రెస్ జాతీయ నేత రణదీప్‌సింగ్ సూర్జేవాలా మాట్లాడుతూ రానున్న 24 గంటల్లో కేబినెట్‌నుసైతం ప్రకటిస్తామని చెప్పారు. అందుతున్న వివరాలను బట్టిచూస్తుంటే కాంగ్రెస్ హైకమాండ్ సిద్ధరామయ్యవైపు చూస్తోంది. ఎక్కువ మంది ఎమ్మెల్యేలు ఆయనకే మద్దతిస్తున్నారు. పార్టీ విజయానికి కీలకంగాపనిచేసిన శివకుమార్‌ను సైతం సిఎంపదవికి నామినేట్‌చేయాలన్న ఒత్తిళ్లు కూడా పెరిగాయి. దీనితో రాహుల్ గాంధీ రంగంలోకి దిగి ఇద్దరినుంచి అభిప్రాయాలను తీసుకున్నారని చెపుతున్నారు. అలాగే డికెశివకుమార్‌ను కొంతవరకూ కొంతచేసి బుజ్జగించారని దీనితో డికె ఎస్ తగ్గినట్లు కూడా పార్టీ శ్రేణులు పేర్కొంటున్నాయి. పార్టీ హైకమాండ్ తనను సిఎంగా ఎంపికచేయనంతమాత్రాన తాను పార్టీకి ద్రోహం చేయనని, పార్టీ విద్రోహచర్యలకు పాల్పడబోనని శివకుమార్ చెప్పారు. ఇదిలా ఉంటే లింగాయత్ వీరశైవ మహాసభ తమ సామాజిక వర్గానికి ముఖ్యమంత్రి పదవిని కేటాయించాలని ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గేకు లేఖరాశారు. మొత్తం 46 మంది లింగాయత్ నేతలను బరిలోకి దింపితే వారిలో 34 మంది గెలిచినట్లు వారు వివరించారు. ఇద్దరునేతలు ఇప్పటికే ఢిల్లీలోనే మకాంవేసి ఉన్నారు. హైకమాండ్ ఎవరికి సిఎం బాధ్యతలు అప్పగించాలన్న అంశంపై ఇప్పటికే ఒక నిర్ణయానికి రాలేకపోవడంపై రాష్ట్రంలో అధికారం కోల్పోయిన బిజెపికి ప్రధాన విమర్శనాస్త్రంగా మారుతోంది. ఎన్నికలు ముగిసి వారం రోజులవుతున్నా మెజార్టీ సాధించినా ఇప్పటికీ ముఖ్యమంత్రి ఎవరన్నది నిర్ణయించుకోలేకపోతోందంటూ రాష్ట్రనేతలు ఇప్పటి నుంచే విమర్శలు ప్రారంభించారు. హైకమాండ్ మాత్రం మరో 48 గంటల్లోగా ముఖ్యమంత్రిని నిర్ణయిస్తుందని, వారితోపాటే కేబినెట్‌నుకూడా ప్రకటిస్తామంటూ ప్రకటనలు చేస్తోందేకాని ఎంపికలో విపరీత తాత్సారం జరుగుతున్నదని కేడర్‌లో నిరుత్సాహం పెరుగుతోంది.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:17/05/23

DAY - SINGAM SERIES Dr No:187
1st Prize Rs.100000/- 746918
2nd Prize Rs.7000/- 46827
3rd Prize Rs.3500/-
36839 56683 60272 61240 68927
73837 77296 78643 79598 92545
4th Prize Rs.200/-
0389 2065 2621 2901 3405 4846 6246
6815 7467 7796
5th Prize Rs.100/-
0880 1507 2206 2798 3187 3794 4429
4456 7132 7262
6th Prize Rs.50/-
0091 1214 2576 4369 5290 6607 8898
0246 1396 2640 4410 5296 6609 8921
0331 1514 2704 4491 5343 6714 9109
0335 1646 2853 4504 5508 6756 9192
0360 1732 2935 4520 5516 7149 9295
0379 1769 2965 4541 5746 7376 9397
0499 1790 2966 4566 5866 7480 9491
0565 1842 3236 4605 6092 7708 9554
0635 1893 3240 4619 6244 7791 9692
0996 1957 3269 4653 6321 7850 9702
1034 1998 3348 4763 6348 8045
1053 2260 3412 5194 6370 8350
1085 2265 3709 5199 6458 8419
1095 2370 4099 5278 6481 8461
1182 2502 4319 5282 6588 8528

DAY - KUIL SERIES Dr No:187
1st Prize Rs.100000/- 128543
2nd Prize Rs.7000/- 60570
3rd Prize Rs.3500/-
08394 28078 41338 43399 50788
66052 67466 78611 87808 99519
4th Prize Rs.200/-
0921 1544 2061 2174 4243 5482 6344
8456 8472 8885
5th Prize Rs.100/-
1832 3343 4434 5173 6050 7568 8296
8658 9402 9606
6th Prize Rs.50/-
0047 1391 2497 4052 5983 7017 8508
0051 1411 2542 4088 6010 7200 8527
0072 1456 2577 4379 6128 7211 9019
0188 1500 2621 4384 6185 7236 9056
0348 1501 2802 4473 6210 7308 9292
0463 1581 2965 4474 6266 7358 9445
0567 1712 3055 4481 6286 7558 9485
0594 1718 3133 4799 6392 7754 9657
0747 1758 3217 5266 6400 7845 9898
0750 1867 3359 5348 6447 8115 9925
0759 1882 3561 5496 6578 8282
0929 2049 3788 5561 6767 8326
1085 2063 3814 5679 6813 8370
1260 2271 3905 5723 6988 8485
1323 2409 3972 5859 7000 8496

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:17/05/23

DAY - ROSA SERIES Dr No:187
1st Prize Rs.100000/- 996197
2nd Prize Rs.7000/- 48646
3rd Prize Rs.3500/-
14813 14910 38908 39058 54424
54783 56824 57750 70389 79685
4th Prize Rs.200/-
0810 2338 2965 3307 4023 5340 5537
5574 6543 6756
5th Prize Rs.100/-
0785 1310 1450 1471 2548 2793 4815
8002 8038 9281
6th Prize Rs.50/-
0066 2166 3681 4894 6084 7551 9001
0196 2202 3688 4924 6305 7633 9098
0339 2489 3808 4934 6351 7674 9156
0447 2505 4049 5037 6401 7732 9188
0598 2554 4125 5080 6443 7815 9287
0876 2579 4207 5398 6494 7856 9496
0931 2839 4257 5401 6549 7865 9583
0938 2872 4315 5598 6553 7883 9646
1043 2891 4346 5636 6608 8042 9678
1080 3022 4435 5649 7006 8225 9922
1209 3138 4455 5786 7079 8298
1632 3232 4542 5840 7300 8441
1658 3238 4805 5847 7323 8734
1686 3266 4822 5892 7333 8761
1837 3670 4828 6055 7420 8789

DAY - DEAR SERIES Dr No:187
1st Prize Rs.100000/- 115720
2nd Prize Rs.7000/- 55657
3rd Prize Rs.3500/-
10844 13814 21375 22108 33022
52348 57575 91593 92690 96622
4th Prize Rs.200/-
1417 1958 2889 3792 5074 5282 5718
5865 8340 8707
5th Prize Rs.100/-
0954 1660 1901 2104 3460 3994 4238
6044 7126 8793
6th Prize Rs.50/-
0195 1878 2865 4281 6119 6937 8243
0233 1881 3011 4380 6173 7053 8463
0332 1891 3116 4538 6240 7201 9156
0354 2109 3182 4630 6262 7293 9372
0491 2154 3227 4830 6322 7309 9422
0651 2235 3254 5199 6504 7410 9425
0854 2243 3256 5260 6525 7516 9500
0944 2346 3382 5413 6561 7670 9687
1090 2489 3456 5692 6642 7747 9860
1103 2630 3494 5742 6677 7923 9908
1227 2683 3622 5900 6708 7942
1308 2727 3876 5981 6736 8073
1557 2787 3912 6017 6799 8135
1591 2793 3917 6077 6836 8190
1640 2837 4139 6098 6879 8209

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:17/05/23

DAY - THANGAM SERIES Dr No:187
1st Prize Rs.100000/- 369283
2nd Prize Rs.7000/- 78014
3rd Prize Rs.3500/-
08330 35161 41981 45457 61230
67539 79375 81349 87329 97309
4th Prize Rs.200/-
1122 4135 5763 6101 6480 6535 7501
7966 7990 8176
5th Prize Rs.100/-
0497 2165 4503 4618 4662 8840 9026
9223 9766 9874
6th Prize Rs.50/-
0032 1635 3455 4687 6125 7672 9079
0328 1726 3464 4710 6183 7825 9115
0499 1898 3594 4715 6193 8145 9165
0539 1983 3676 4804 6313 8203 9464
0605 2209 3745 4839 6330 8304 9471
0619 2269 3749 5002 6669 8343 9493
0979 2407 3803 5030 6691 8396 9704
1087 2425 4170 5048 6701 8505 9718
1137 2443 4209 5071 6849 8553 9775
1310 2610 4221 5182 6887 8721 9949
1323 2772 4276 5345 6958 8801
1403 2911 4311 5509 7465 8857
1538 3145 4356 5683 7536 8862
1606 3217 4619 5819 7607 8943
1614 3325 4621 5943 7610 9004

DAY - VAIRAM SERIES Dr No:46
1st Prize Rs.50000/- 963665
2nd Prize Rs.7000/- 92616
3rd Prize Rs.3500/-
00610 05825 16144 18815 25307
31129 65483 80697 83465 97145
4th Prize Rs.200/-
0019 0139 0961 1802 3272 7980 8978
9423 9602 9620
5th Prize Rs.100/-
0821 1219 2089 3705 7076 7799 8052
8719 9406 9569
6th Prize Rs.50/-
0054 1305 3455 4494 5786 7662 9159
0168 1410 3531 4572 5851 7664 9193
0255 1456 3576 4665 5880 7943 9456
0256 1596 3758 4698 5910 8019 9553
0393 1903 3779 4866 6208 8051 9680
0405 2069 3810 4880 6348 8139 9747
0452 2147 3904 4936 6580 8203 9803
0470 2237 3943 5163 6633 8241 9860
0484 2273 3978 5207 6694 8263 9973
0661 2434 4016 5358 6896 8279 9981
0664 2666 4198 5389 6898 8411
0931 2966 4404 5413 6946 8445
1102 3142 4416 5536 7626 8700
1181 3378 4423 5587 7639 8741
1254 3417 4475 5628 7661 9109

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:17/05/23

DAY - NALLANERAM SERIES Dr No:187
1st Prize Rs.50000/- 524240
2nd Prize Rs.7000/- 97894
3rd Prize Rs.3500/-
20442 27924 35281 35694 40042
61979 62790 63903 71515 91893
4th Prize Rs.200/-
0339 0957 1888 2512 3222 4579 8441
8765 9167 9370
5th Prize Rs.100/-
1354 1859 2942 4879 6406 6609 6622
7327 9580 9904
6th Prize Rs.50/-
0100 1419 2657 3708 5055 6935 8471
0134 1447 2724 3825 5442 6974 8638
0149 1539 2819 3831 5491 7336 8651
0285 1615 2889 3909 5497 7404 8802
0370 1678 2929 4038 5607 7420 9188
0376 1792 3068 4155 5829 7425 9268
0390 1858 3178 4204 5851 7458 9291
0427 1946 3421 4311 5931 7711 9299
0455 2316 3520 4325 6059 7780 9342
0518 2328 3551 4367 6295 7961 9631
0661 2367 3567 4560 6349 8029
0666 2395 3582 4598 6671 8049
0717 2427 3621 4769 6711 8259
0742 2434 3629 4790 6908 8338
1222 2485 3662 5005 6911 8456

DAY - MANI SERIES Dr No:46
1st Prize Rs.50000/- 679517
2nd Prize Rs.7000/- 22860
3rd Prize Rs.3500/-
01531 06837 09775 30875 43884
46883 63924 66761 67566 94539
4th Prize Rs.200/-
2068 2258 2469 2552 3204 3353 3661
4214 6330 9716
5th Prize Rs.100/-
0014 0271 1392 1608 2435 2692 3453
7249 8987 9057
6th Prize Rs.50/-
0164 1197 3308 4589 5708 7324 8618
0231 1683 3561 4634 5784 7355 8923
0282 1792 3600 4637 5852 7571 9237
0456 1865 3790 4644 6008 7687 9367
0504 1888 3882 4656 6080 7784 9369
0538 2310 3934 4842 6297 7852 9378
0551 2359 4089 4845 6444 7917 9489
0645 2414 4113 4913 6479 8022 9616
0678 2568 4193 4975 6501 8058 9621
0763 2597 4203 4986 6593 8081 9955
0905 2598 4275 5126 6659 8254
0921 2615 4326 5204 6954 8458
0978 2952 4331 5380 7124 8470
0982 3143 4415 5461 7132 8527
1022 3165 4525 5677 7164 8540

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:17/05/23

DAY - KUMARAN SERIES Dr No:187
1st Prize Rs.50000/- 768117
2nd Prize Rs.7000/- 52928
3rd Prize Rs.3500/-
13938 29065 29255 30169 31287
62668 64683 67758 68248 87407
4th Prize Rs.200/-
0156 0997 1810 2751 3101 4624 4626
4779 5573 6284
5th Prize Rs.100/-
4173 4296 4589 5031 5433 5951 7441
7752 7807 9766
6th Prize Rs.50/-
0107 1959 3400 5247 6382 7945 9456
0117 2070 3416 5253 6480 8088 9471
0140 2252 3433 5351 6604 8128 9518
0327 2323 3447 5556 6651 8137 9548
0385 2335 3540 5649 6735 8339 9607
0442 2730 3569 5677 6753 8483 9695
0571 2733 3783 5681 6798 8739 9717
0684 2749 3956 5807 6882 8907 9807
0767 2789 4219 5952 7009 8981 9815
1158 2946 4343 6021 7010 9226 9865
1349 3003 4559 6028 7206 9273
1506 3082 4631 6140 7317 9282
1830 3107 4939 6295 7576 9291
1848 3235 5126 6328 7627 9306
1855 3385 5132 6344 7660 9330

DAY - VISHNU SERIES Dr No:187
1st Prize Rs.50000/- 136134
2nd Prize Rs.7000/- 63204
3rd Prize Rs.3500/-
20200 22837 30096 36142 41100
61345 63016 76341 85035 86271
4th Prize Rs.200/-
1240 2055 2561 3567 3697 4100 6870
7790 8508 9321
5th Prize Rs.100/-
2192 2568 2937 5767 5892 6502 6539
7337 8989 9871
6th Prize Rs.50/-
0020 1360 2112 4375 6209 7640 9281
0055 1408 2138 4392 6445 7670 9330
0252 1426 2304 4563 6601 7735 9381
0282 1443 2306 4644 6648 7979 9484
0362 1522 2505 4770 6673 8024 9678
0425 1580 2630 4781 6872 8094 9705
0492 1598 3222 4819 6979 8245 9796
0611 1607 3394 5031 6981 8411 9899
0672 1684 3487 5226 7070 8529 9901
0699 1766 3800 5516 7113 8659 9919
0785 1919 3954 5759 7247 8660
0875 1932 3957 6045 7308 8698
0958 2033 4032 6143 7438 8811
1000 2050 4259 6152 7630 8935
1309 2107 4282 6194 7637 9019

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:17/05/23

SWARNALAXMI SERIES Dr No:187
1st Prize Rs.50000/- 795238
2nd Prize Rs.7000/- 84411
3rd Prize Rs.3500/-
16206 27721 38920 49426 51141
62335 73252 84628 84984 95600
4th Prize Rs.200/-
0453 1023 1055 1089 2966 3515 4955
5851 8199 8979
5th Prize Rs.100/-
0162 0758 2406 3953 4318 4837 5608
6850 9259 9961
6th Prize Rs.50/-
0063 1366 3344 4808 5865 7670 9053
0147 1433 3347 4859 5873 7696 9083
0187 1841 3355 4958 6142 7702 9155
0394 1914 3451 5120 6279 7902 9163
0429 1922 3469 5207 6379 7952 9218
0473 1993 3850 5247 6396 8003 9585
0485 2048 3915 5330 6968 8081 9592
0599 2331 4197 5493 7117 8097 9703
0631 2478 4244 5503 7129 8130 9730
0645 2684 4274 5668 7199 8184 9892
0820 2729 4298 5768 7247 8496
0971 2916 4376 5794 7275 8635
1020 2992 4492 5813 7300 8722
1279 3009 4665 5824 7430 8844
1355 3333 4691 5858 7517 8994

DAY - LION SERIES Dr No:46
1st Prize Rs.50000/- 859712
2nd Prize Rs.7000/- 72828
3rd Prize Rs.3500/-
15411 15841 26849 37404 48448
59546 61205 72278 83326 94623
4th Prize Rs.200/-
0246 1132 1426 5320 6208 6286 6896
7912 8905 9998
5th Prize Rs.100/-
0191 0579 1681 3538 5374 5872 8505
9233 9722 9729
6th Prize Rs.50/-
0164 1383 2519 3826 5288 7388 8772
0199 1446 2585 3858 5473 7396 8875
0259 1492 2599 3955 5653 7424 9003
0263 1516 2734 4030 5955 7562 9019
0312 1523 2835 4181 6326 7577 9295
0406 1673 2989 4272 6415 7653 9466
0576 1798 3120 4281 6434 7742 9521
0781 1824 3251 4479 6525 7832 9693
0795 1858 3387 4550 6687 7859 9827
0849 1994 3411 4692 6766 8125 9898
0943 2175 3461 4707 6767 8147
1097 2213 3534 4711 7108 8228
1155 2255 3626 4884 7294 8268
1214 2317 3671 5121 7305 8358
1247 2404 3802 5175 7374 8452

# దేశం దాటి ప్యాసింజర్లకు సారీ చెప్పిన ఎయిర్‌లైన్స్ అధినేత

**టోక్యో, మే 17:** ఎయిర్‌లైన్స్ సంస్థల పేర్లు ఇటీవల ఏదో ఒక రూపంలో తరచూ వార్తల్లో వినపడుతున్నాయి. సిబ్బంది లేదా ప్యాసింజర్ల ప్రవర్తన సరిగా లేకపోవడం కారణంగా పలు ఘటనలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. తాజాగా తమ సిబ్బంది చేసిన పనికి ఓ ఎయిర్‌లైన్స్ సంస్థ అధినేత దేశం దాటి వెళ్లి మరీ క్షమాపణలు చెప్పడం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళితే, జపాన్ రాజధాని టోక్యో శివారులోని నరిటా అంతర్జాతీయ విమానాశ్రయంలో స్టార్‌లక్స్ జెఎక్స్803 విమానంలో ప్రయణికులు మొదట మే 6న మధ్యాహ్నం 3.45 గంటలకు ఎక్కవలసి ఉంది. సాయంత్రం 5.30 గంటలకు, బోర్డింగ్ ఇంకా ప్రారంభం కాలేదు. ఈలోగా, జెఎక్స్ 801 విమాన ప్రయాణీకులు కూడా వేచి ఉన్న జెఎక్స్803 ప్రయాణికులతో చేర్చారు. కొన్ని కారణాల వల్ల రెండు విమానాలను విలీనం చేస్తున్నట్లు స్టార్‌లక్స్ సిబ్బంది ప్రయాణికులకు తెలియచేశారు. చివరికి రెండు విమానాల్లోని ప్రయాణికులను ఒకదానిలోచేర్చారు. అయితే అందులోని సిబ్బంది పనివేళలు ముగియడంతో రెండో విమానం కూడా ఆలస్యమైంది. చివరికి అర్ధరాత్రి అయ్యాక విమానం రద్దయిందని విమాన సిబ్బంది ప్రయాణికులకు తాపీగాచెప్పారు. దీంతో ప్రయాణికులు ఆ రాత్రంతా విమానాశ్రయంలోనే గడపవలసి వచ్చింది. మరుసటి రోజు వీరిని మరో విమానంలో పంపించేందుకు ఏర్పాట్లుచేశారు. ఈ ఘటన గురించి తెలుసుకున్న స్టార్‌లక్స్ ఎయిర్‌లైన్స్ చైర్మన్ చాంగ్‌కు వీ హుటాహుటిన తైవాన్ నుంచి జపాన్‌కు వెళ్లి ప్రయాణికులను స్వయంగా కలిసి క్షమాపణలు తెలియచేశారు.

# మాజీ మంత్రి అఖిల ప్రియకు జైలు

>> సుబ్బారెడ్డిపై కూడ కేసు నమోదుచేశారు. ఇరువర్గాలు ఒకరిపై ఒకరు కేసు నమోదైన దృష్ట్యా నంద్యాల, ఆళ్లగడ్డ ప్రాంతంలో టెన్షన్ వాతావరణం నెలకొంది. రాత్రి జరిగిన సంఘటన దృష్టిలో పెట్టుకొని ఉదయాన్నే ఆళ్లగడ్డలోని మాజీ మంత్రి అఖిలప్రియ ఇంటికి తెల్లవారుజామునే చేరుకున్నారు. ఆమెను అరెస్టుచేసి నంద్యాలకు తీసుకువచ్చారు. అయితే లోకేష్ పాదయాత్ర ఉండడంతో ఆమె అనుచరులు స్టేషన్ దగ్గరకు వచ్చి అడ్డంకులు సృష్టిస్తారన్న వదంతులతో పాణ్యం పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి అఖిల ప్రియను పోలీసులు విచారించారు. కేసు కట్టిన పోలీసులు మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో అఖిల ప్రియకు వైద్యపరీక్షలు నిర్వహించి కోర్టులో హాజరుపరిచారు. కోర్టులో బెయిల్ పిటిషన్ వేసినప్పటికి కొట్టివేస్తు నంద్యాల కోర్టు 14 రోజులు రిమాండ్ విధించినట్లు పోలీసులు తెలిపారు. కర్నూలు సబ్‌జైలుకు అఖిల ప్రియతో పాటు ఏడాదిన్నర కొడుకును కూడ తరలించడం విశేషం.

**అఖిలప్రియ...ఏవి సుబ్బారెడ్డిల మధ్య ఆర్థిక లావాదేవిలతో వైరం:**

రాష్ట్రవ్యాప్తంగా భూమా నాగిరెడ్డి, శోభా నాగిరెడ్డిలు అంటే కార్యకర్తలు పిచ్చి అభిమానంతో వెంట ఉండి ఆయనకు అన్నివిషయాల్లోను తోడు నీడగా నిలిచి కుటుంబ సభ్యులు సైతం అండదండగా ఉండి జిల్లానే శాసించి రాజకీయంగా అందనంత ఎత్తుకు ఎదిగారు. మాట చెప్పితే కార్యకర్తల కోసం ఎంతదూరమైన వెళ్లె మనస్థత్వం ఉన్న భూమా నాగిరెడ్డికి, మాజీ ఆర్ఐసి చైర్మన్ ఎవి సుబ్బారెడ్డిలు ప్రాణస్నేహితులుగా ఉండేవారు. అనుకోని విధంగా రోడ్డు ప్రమాదంలో భూమా శోభానాగిరెడ్డి మరణించడం అందరిని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఏడాది తరువాత భూమా నాగిరెడ్డి కూడ గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించడం జరిగింది. భూమా నాగిరెడ్డి కొన్ని అస్తులను బినామీ పేరుతో ఎవి సుబ్బారెడ్డి పేరుపై ఉంచారని కొన్ని వందల కోట్లు చేస్తాయని పలు రకాలుగా పలువురు చర్చించుకోవడం జరిగింది. భూమా నాగిరెడ్డి కూతురు అఖీల ప్రియ ఎమ్మెల్యేగా ఉంటూ మంత్రి పదవిని కూడ టిడిపి హాయంలో చంద్రబాబు ఇచ్చారు. ఆనాటి నుంచి ఎవి సుబ్బారెడ్డికి, అఖీల ప్రియకు అర్థిక సంబంధాలతో ఒకరిపై ఒకరు అరోపణలు, ప్రత్యారోపణలు చేసుకోవడం జరుగుతుంది. పార్టీకి నష్టం జరుగుతుందని అదిష్టానం చెప్పినప్పటికి ఏవరు పట్టించుకోకపోవడం విశేషం. ఎవి సుబ్బారెడ్డి గత ఏడాది క్రితం తనను హత్యచేయడానికి అఖీల ప్రియ సుపారి ఇచ్చిందని అధారాలతో తీవ్ర అరోపణలు చేశారు. ఈవిషయాన్ని పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు అనాడు తెలిపారు. నివురుగప్పినా నిప్పులా ఉన్న వీరిరువురు ఎప్పుడు ఒకరిపై ఒకరు దాడిచేసుకుంటారోనని ఆళ్లగడ్డలో ప్రజలు అందోళన చెందిన రోజులున్నాయి. వీరికి అస్తి తగాదాలు, ఆర్థికలావాదేవిలే కారణమని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎవి సుబ్బారెడ్డి కూతురు జస్వంతరెడ్డి మాట్లాడుతూ అఖీల ప్రియ మాకుటుంబంపై మొదటి నుంచి కక్ష కట్టిందని మేం పార్టీ కోసం ఎంత ఓపికగా ఉన్నా మాపై దాడిచేస్తుందని ఆరోపించారు. టిడిపి పార్టీకి ఇటువంటి వ్యక్తి అవసరమా పార్టీ అలోచించాలని ఆమె పార్టీకి విన్నపం చేశారు. నంద్యాల్లో గానీ, ఆళ్లగడ్డలో గానీ అఖీల ప్రియ పోటీచేసినా ఆమెపై నేను గానీ, నా తండ్రిగానీ పోటీచేసి ఆమె ఓటమికి కృషిచేస్తామని బహిరంగంగా సవాల్ విసరడం విశేషం.

**యువగళం పాదయాత్రలో టిడిపి వర్గీయుల ఘర్షణపై చంద్రబాబు, లోకేష్ ఆగ్రహం:**

నారా లోకేష్ యువగళం పాదయాత్రలో భాగంగా నంద్యాల నియోజకవర్గంలోని కొత్తపల్లె మెట్టవద్ద స్వాగతం పలికే విషయంలో అందరు ఏకమై స్వాగతం పలికారు. కొంతదూరం వచ్చే సరికి ఎవి సుబ్బారెడ్డి తనవర్గీయులతో స్వాగతం పలికేందుకు రాగ అఖీల ప్రియ వర్గీయుల మధ్య చిన్నపాటి ఘర్షణ వాతావరణం జరిగింది. దీంతో ఒక్కసారిగా ఆ ప్రాంతమంతా ఈలలు, కేకలు, కొట్టుకోవడం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎవి సుబ్బారెడ్డికి చొక్కాచినిగి రక్తగాయాలుగా ఉండి పోలీసులు పక్కకు తీసుకెళ్లి అసుపత్రిలో చేర్పించారు. ఆసుపత్రికి వెళ్లిన పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జీ గౌరు వెంకటరెడ్డి, ఎన్ఎండి ఫరూక్ పరామర్శించారు. విషయాన్ని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. లోకేష్, చంద్రబాబులు అగ్రహం వ్యక్తం చేశారు. ప్రశాంతంగా జరుగుతున్న యువగళం పాదయాత్రలో ఈసంఘటన జరగడంతో టిడిపి అంతర్మథనంలో పడిపోయింది. దీనికి రాజీమార్గంగా ఉన్నతస్థాయి వ్యక్తులు ప్రయత్నించినప్పటికి కుదరకపోవడం విశేషం. ఎవి సుబ్బారెడ్డి విలేకరుల సమావేశం ఉందని తెలిపినా గంటకే తిరిగి సమావేశాన్ని రద్దు చేస్తున్నట్లు విలేకరులకు సమాచారం అందించారు. దీంతో పైస్థాయిలో రాజీ ప్రయత్నాలు జరిగినట్లు తెలుస్తోంది. అయినప్పటికి అఖీల ప్రియకు టిడిపి అదిష్టానం షోకాజ్ నోటీసు జారీచేసింది. వారం రోజుల్లో సమాధానం ఇవ్వాలని తెలిపింది. చంద్రబాబు టిడిపి నాయకులకు సూచనలు ఇస్తు ఈసందర్భంలో వైఎస్సార్సీ వ్యక్తులు యువగళం పాదయాత్రలో చేరి గందరగోళం సృష్టించి చెడ్డపేరు తెచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని నాయకులు జాగ్రత్త వహించాలని సూచించారు.

## వారం - వర్జ్యం

**18-5-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తె కృత్తిక
చతుర్దశి రా.09-05; అశ్వని ఉ.07-14
వర్జ్యం సా.04-46 ల 06-21
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** రుణాలు చేయాల్సి వస్తుంది. కుటుంబంలో ప్రతికూలతలుంటాయి.

**వృషభం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. దూర ప్రాంత ప్రయాణ సూచన.

**మిథునం:** ఉన్నతాధికారం లభిస్తుంది. విద్యార్థులకు పరీక్షల్లో విజయం.

**కర్కాటకం:** రుణాలు చేస్తారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**సింహం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**కన్య:** అనుకోని వార్తలు వింటారు. సామాన్య ధన లాభ సూచనలున్నాయి.

**తుల:** ఉత్సాహంగా గడుస్తుంది. దీర్ఘకాలిక రుణాలు తీర్చి ఊరట పొందుతారు.

**వృశ్చికం:** వాహన యోగం. శారీరక, మానసిక వత్తిడికి లోనవుతారు.

**ధనుస్సు:** భాగస్వామ్య వ్యవహారాలు సానుకూలం. కుటుంబ సమస్యలు పరిష్కారం.

**మకరం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. వృథా కాలక్షేపం చేస్తారు.

**కుంభం:** రుణాలు చేస్తారు. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. ఓర్పు అవసరం.

**మీనం:** శుభ వార్తలు వింటారు. చిరు వ్యాపారులకు ఆశాజనకంగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 'ఉత్తమ' విద్యార్థులకు నగదు, పురస్కారాలు

## సర్కారు పాఠశాలల్లోని టెన్త్, ఇంటర్ విద్యార్థులకు ఇవ్వనున్నట్లు మంత్రి బొత్స వెల్లడి

## నేటినుంచే ఉపాధ్యాయులు, జూ. లెక్చరర్లకు బదిలీలు



**విజయవాడ,మే17,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలల్లో చదివి అత్యుత్తమ ప్రతిభను కనబర్చిన టెన్త్, ఇంటర్ విద్యార్థులకు నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలో బహుమతులు ఇస్తామని విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. నేటి నుంచి ఉపాధ్యాయుల బదలీ ప్రక్రియను ప్రారంభిస్తామని తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి మొదటి స్థానం కింద రూ.లక్ష, రెండవ స్థానం సాధించిన విద్యార్థికి రూ.75వేలు, 3వ స్థానం సాధించిన విద్యార్థికి రూ.50వేలు నగదు బహుమానంగా ఇస్తామన్నారు. ఈ నెల 31న నిర్వహించే రాష్ట్ర స్థాయి అవార్డుల ప్రధాన కార్యక్రమానికి సిఎం జగన్‌ను ముఖ్య అతిధిగా ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ నెల 23 నుంచి నియోజకవర్గాల స్థాయిలో సమావేశాలు నిర్వహించి ఆ స్థాయిలో ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందిస్తామన్నారు. అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో సత్కారం పొందేవారికి పతకం,ప్రతిభా ధ్రువీకరణ పత్రం అందిస్తామన్నారు.ఈ నెల27న జిల్లా కేంద్రాల్లో ఆ స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇస్తామన్నారు. జిల్లా స్థాయిలో అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులకు మొదటి స్థానానికి రూ.50వేలు,రెండవ స్థానం వచ్చిన వారికి రూ.30 వేలు, 3వ స్థానం వచ్చిన వారికి రూ.10వేలు నగదు బహుమానం అందిస్తామన్నారు.

ఆయా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులను సత్కరిస్తామన్నారు. సుమారు 2831 మందిని సత్కరిస్తామన్నారు.ఇప్పుడు అవార్డులు తీసుకునే విద్యార్థులను చూసి వచ్చే సంవత్సరంకూడా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆశిస్తున్నామన్నారు. ఇది ప్రోత్సహంతో కూడిన పోటీ అన్నారు. ఈ సమావేశానికిముందు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో మంత్రి బొత్స సత్యనారాయణ సమావేశమయ్యారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులపై వారితో చర్చించారు,ఉపాధ్యాయులు,జూనియర్ లెక్చరర్స్ బదిలీలపై సమీక్షించామని, గురువారం నుంచే ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ మొదలవుతుందని తెలిపారు. నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా బదిలీలు చేపట్టనున్నట్లు మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు.675 ఎంఆవో-పోస్టులకు సంబంధించి గురువారమే జీవో జారీ చేయనున్నట్లు తెలిపారు.350 మంది గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులు,9.269 మంది ఎస్జీటీలకు పదోన్నతులు కల్పిస్తామన్నారు.1,746 మంది పీజీ ఉపాధ్యాయుల పునర్విభజన ప్రక్రియను రేపటి నుంచే ప్రారంభించనున్నట్లు స్పష్టం చేసారు.తాజా విద్యా సంవత్సరం ప్రారంభమయ్యేలోగా బదిలీల ప్రక్రియను పూర్తి చేస్తామని తెలిపారు.కోర్టులకు వెళ్లి ప్రక్రియను అడ్డుకోవద్దని ఉపాధ్యాయసంఘాలకు విజ్ఞప్తి చేసారు.

# అమరావతిలో పేదల ఇళ్ల స్థలాలకు 'సుప్రీం' గ్రీన్ సిగ్నల్



**విజయవాడ, మే17, ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి పరిధిలో పేదలకు సొంత ఇళ్లు నిర్మించుకునే అవకాశం ఇవ్వాలన్న సిఎం జగన్ ప్రభుత్వానికి భారత దేశ సర్వోన్నత న్యాయస్థానం (సుప్రీంకోర్టు) గ్రీన్ సిగ్నల్ బుధవారం ఇచ్చింది. పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే హక్కు ప్రభుత్వానికి ఉందని సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పును ఇచ్చింది.అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు ఎపి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఆర్-5 జోన్ ఏర్పాటు చేసింది.ఈ జోన్ పరిధిలో పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు వీలుగా ఉత్తర్వులు జారీ చేసింది.దీనిపై అమరావతి ఉద్యమకారులు హైకోర్టును ఆశ్రయించారు. ప్రభుత్వ ఉత్తర్వులపై స్టే ఇవ్వాలని కోరింది. అయితే హైకోర్టు పిటిషనరు అభ్యంతరాలను తోసిపుచ్చింది. స్టేను నిరాకరించడంతో పాటు అమరావతిలో పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు అనుమతినిచ్చింది. దాంతో అమరావతి ఉద్యమకారులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. సుప్రీం కోర్టు ఈ కేసును విచారించింది.ఈ సందర్భంగా ప్రమాణ పత్రంలో ఎపి ప్రభుత్వం అమరావతి ఆర్-5 జోన్‌లో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వొచ్చునని ప్రకటించింది. ప్రభుత్వ నిర్ణయం మేరకు పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే హక్కు ప్రభుత్వానికి ఉందని నేడు తీర్పును వెలువరించింది. జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ అరవింద్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం పిటిషన్లపై విచారణ చేసట్టింది.ఆర్-5 జోన్‌లో ఇళ్ల పట్టాల పంపిణీపై సుదీర్ఘ వాదనలు జరిగాయి.

ఈ కేసులో సిఆర్‌డిఎ తరుపున న్యాయ వాది నిరంజన్‌రెడ్డి వాదనలు విన్పించారు.మాష్టర్ ప్లాన్‌లో ఎటువంటి మార్పులు లేవని, చట్ట ప్రకారమే ఇళ్ల పట్టాలు ఇస్తామని వివరించారు. తన తీర్పులో అమరావతిలో సుప్రీంకోర్టు చట్ట ప్రకారం ఐదు శాతం ఈడబ్ల్యూఎస్‌కు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని స్పష్టం చేసింది.అయితే హైకోర్టు తుది ఉత్తర్వులకు లోబడే ఇళ్లపట్టాలపై హక్కులుంటాయని ధర్మాసనం స్పష్టం చేసింది.విచారణలో భాగంగా ప్రభుత్వ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు విన్పిస్తూ 34 వేల ఎకరాలలో 900 ఎకరాల మాత్రమే పేదలకు కేటాయించామని తెలిపారు. పది మంది రైతులు మాత్రమే ఇక్కడికి వచ్చారు. సిఆర్‌డిఎ చట్టంలోని సెక్షన్ 53.1డి ప్రకారం పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అధికారం ప్రభుత్వానికి ఉందని అభిషేక్ సింఘ్వీ వాదనలో ధర్మాసనానికి వివరించారు.

# వెంకన్న దర్శనం, సేవా టిక్కెట్ల క్యాలెండర్ విడుదల

## నేటి నుంచి ఆన్‌లైన్‌లో బుకింగ్

**తిరుమల,మే 17ప్రభాతవార్తప్రతినిధి:** దేశవిదేశాల్లోని గోవిందుని భక్తుల సౌలభ్యంకోసం తిరుమల తిరుపతి దేవస్థానం వేంకటేశ్వరస్వామి దర్శనార్థం ఆన్‌లైన్‌లో విడుదల చేసే ఆర్జితసేవలు, లక్కీడిప్, అంగప్రదక్షణ, వర్చువల్‌సేవ,ప్రత్యేక దర్శనాలు కోటా క్యాలండర్‌ను విడుదల చేసింది. ఇది వరకు టిటిడి జారీచేస్తున్న ఈ దర్శనాల టిక్కెట్లు, టోకెన్ల కోసం భక్తులు ఎదురుచూసేవారు. అంతేగాక ఈ తేదీలు తెలియక తికమకపడి టిక్కెట్లు అందుకోని పరిస్థితి వచ్చేది. ఇకనుంచి టిటిడి విడుదల చేసే దర్శనాల టిక్కెట్లు, టోకెన్ల తేదీలు భక్తులకు అర్థమయ్యేలా క్యాలండర్ విడుదలైంది. ఆర్జిత సేవలకు సంబంధించి రానున్న ఆగస్టునెల కోటా టిక్కెట్లను ఆన్‌లైన్‌లో గురువారం 18వతేదీ నుంచి 20వతేదీ వరకు సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళపాదపద్మారాధన ఆర్జితసేవల లక్కీడిప్ కోసం నమోదు చేసుకోవచ్చు. 20నుంచి 22వరకు డిప్‌లో టిక్కెట్లు పొందిన భక్తులు నగదు చెల్లించి ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది. అలాగే రోజు వారీగా ఆగస్టునెలకు సంబంధించి కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకారసేవా టిక్కెట్లు కోటను 21వతేదీ ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.

**శ్రీవాణి బ్రేక్ ఆన్‌లైన్ కోటా:**

శ్రీవాణి ట్రస్ట్‌క్రింద విఐపి బ్రేక్ దర్శనాలకు సంబంధించి, వృద్ధులు, దివ్యాంగులు,అంగప్రదక్షిణ కోటాను 23న విడుదల చేస్తుంది. 300 రూపాయల ఎస్ఇడి టిక్కెట్లు కోటాను 25వతేదీ, తిరుమలకు వచ్చే భక్తులు ముందుగానే తమ వసతికి సంబంధించి ఆన్‌లైన్‌లో అడ్వాన్స్ బుకింగ్ క్రింద గదులు బుక్‌చేసుకునే సదూపాయం 26వతేదీ విడుదల చేస్తారు.

# ఆ 5 పంచాయితీలు మళ్లీ తెలంగాణలో కలపాలి

## తెలంగాణ గవర్నర్ తమిళిసైకి విన్నవించిన ప్రజలు

## విభజన సమయంలో అన్యాయం జరిగిందని ఆవేదన



గవర్నర్ తమిళిసైకి వినతిపత్రాలు అందజేస్తున్న దృశ్యం

**చింతూరు మే 17 ప్రభాతవార్త :** రాష్ట్ర విభజనలో పోలవరం పేరుతో ఖమ్మం జిల్లా నుండి విడిపోయిన ఏడుమండలాల ప్రజలకు విభజనశాపం నిత్యం వెంటాడుతూనే ఉంది. 2015, 2016ల్లో ఎటపాక మండలంలోని ఎటపాక, పిచుకలపాడు, పురుషోత్తంపట్నం, కన్నాయిగూడెం, గుండాల పంచాయితీలను తెలంగాణలో కలపాలనే డిమాండ్ తెరపైకి రావటం, నిరాహారదీక్షలు వంటి కార్యక్రమాలు చేపట్టినా కలక్రమేళ ఆ సమస్య చల్లారినట్టె కనిపించింది.కాని తాజాగా బుధవారం తెలంగాణ గవర్నర్ తమిళసై భద్రాచలం పట్టణంలో గిరిజనులతో ముఖముఖి కార్యక్రమం నిర్వహించారు.దాంతో తమ సమస్యలను గవర్నర్ దృష్టికి తీసుకొని వెళ్లాలన్న సంకల్పంతో కొందరు ఆదివాసిలు వీలీన మండలాల నుంచి ఆ కార్యక్రమానికి హాజరై విభజనతో తమకు జరిగిన అన్యాయాన్ని అక్కడి వేధికపై వివరించటంతో పాటు గవర్నర్‌కు 5పంచాయితీలతో పాటు ఎటపాక మండలాన్ని తెలంగాణాలో కలిపాలని డిమాండ్ చేశారు.పోలవరం ముంపు పేరుతో ఎపిలో కలిపి,ఖమ్మం జిల్లా నుండి విడదీసి తూర్పుగోదావరి జిల్లాలో నాలుగు మండలాలను కలిపారు.దాంతో కాకినాడ జిల్లా కేంద్రంతో అనేక అవస్థలు పడటంతో పాటు అనేక సందర్భాల్లో రాష్ట్ర విభజన తెచ్చిన తంటా ఇక్కడి ప్రజలను నేటికి పట్టిపీడిస్తూనే ఉంది.ఇప్పుడు పాకేజిలకు మంగళం పాడటం కోసం ముంపు లేదు,కాంటూరు పాయింట్స్ పేరుతో ముంపు బాధిత గ్రామాల్లో ప్రశాంతత లేకుండా చేశారు.తూర్పుగోదావరి జిల్లా అంటెనే, ఖమ్మం జిల్లా నుండి విడిపోయిన ప్రజలు పెనం మీద అట్టులా కాగిపోతుంటె , మళ్లి జిల్లాల విభజ పేరుతో విలీన మండలాలను పాడేరు జిల్లాలో కలపటంతో ఇక్కడి ప్రజల పరిస్థితి పెనం మీద నుండి పోయిలో పడ్డట్టు ఉంది.పాలకుల స్వార్ధ ప్రయోజనాల కోసం ఇక్కడి ప్రజలను నట్టేటా పోలవరంలో ముంచటం కోసం పాలకులు ఆడుతున్న నాటకంలో ఇక్కడి ప్రజలు పావులుగా మారారు. పోలవరం పేరుతో సాగదీస్తున్నారు తప్ప ఇది చివరి అంకానికి ఎప్పటికి చేరుతుందో అర్థం కాని పరిస్థితి. గత ఏడాది గోదావరి,శబరి నదులకు వచ్చిన వరద, వేల కుటుంబాలను నిరాశ్రయులను చేసింది. గత ఏడాది వరదలను దృష్టిలో పెట్టుకొని ముంపు గ్రామాల్లో ప్రస్తుతానికి సర్వేలు కొనసాగుతున్నాయి.అవి పూర్తి అయ్యేది ఎప్పుడు,ఆర్ అండ్ ఆర్ ఇచ్చేది ఎప్పుడే అనే ప్రశ్న మాత్రం ఇక్కడి ప్రజలను పట్టి పీడిస్తుంది. ముంపు ప్రాంతాల ప్రజలకు పూర్తి స్థాయిలో న్యాయం చేయటానికి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేసి ఇక్కడి ప్రజలను పావులుగా మార్చకుండా వీరి జీవితాల్లో వెలుగులు నింపటానికి కృషి చేయాలని కోరుకుంటూ చింతూరు నుంచి ప్రభాతవార్త ఈ కథనం.

# వడిబాలుతో ఆరంభమై విశ్వరూపం ప్రతిమ చెంపనరుకుడు ఘట్టంతో ముగింపు

**తిరుపతి,మే 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి పుణ్యక్షేత్రంలో వెలసిన తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో వారంరోజులపాటు అంగరంగ వైభవంగా జరిగిన గంగమ్మజాతర బుధవారం వేకువజామున ఆలయం ఆవరణలో విశ్వరూపం దర్శనం,అమ్మవారి చెంపనరుకుడు ఘట్టంతో ముగిసింది. వారంరోజులపాటు ఎంతోమంది ప్రముఖులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, తిరుపతి నగరవాసులు సారెలు సమర్పించి గంగమ్మకు మొక్కులు తీర్చుకున్నారు. అందరి సమిష్టికృషితో గంగజాతర ఇంత గొప్పవిజయాన్ని సాధించింది. తాతయ్యగుంట గంగమ్మ జాతరకు తొలిఘట్టంగా గత మంగళవారం ఉదయం ఆలయంలోని విశ్వరూపస్థానికి విశేష అభిషేకంతో మొదలై చెంపనరుకుడు ఘట్టంతో ముగిసింది.

# ప్రసన్న వరదరాజస్వామి ఆలయ నిర్మాణానికి శ్రీకారం

## గర్భాలయ నిర్మాణానికి పూజలు



ప్రసన్న వరదరాజస్వామి గర్భాలయ పనులకు శ్రీకారం చుడుతున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,మే 17 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయం శిధిలం కావటంతో రూ.6 కోట్లతో కొత్త ఆలయం నిర్మించుటకు నిర్ణయించారు.ఈ నేపథ్యంలో మొదట రూ.4కోట్లతో నిర్మిస్తున్నట్లు ప్రకటించినప్పటికి సకల సదుపాయాలతో నిర్మించుటకు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పరిశీలించి సూచనలు చేసారు. దాంతో రూ.6కోట్లతో నిర్మించుటకు దేవస్థానం చర్యలు తీసుకుంది, ఈ పనులను ఊరందూరుకు చెందిన విజయభాస్కర్‌కు అప్పగించారు.

**పురాతన ఆలయం: చరిత్ర ఘనం:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ప్రసన్నవరదరాజస్వామి ఆలయం స్థానంలో పూర్వం భక్తకన్నప్ప గుడి ఉన్నట్లు పూర్వీకులు చెబుతున్నారు. అయితే ఈ ప్రాంతాన్ని పాలించిన రాజులు వైష్ణవ భక్తులు, నగరి వీధిలో వారి సంస్థానాలు ఉండేవి. రాణులు భక్త పరాయణులు. వారు తమ ఇష్టదైవమైన శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకొనుటకు పూజలు జరిపించుకొనుటకు వీలుగా ఇక్కడి భక్తకన్నప్ప విగ్రహాన్ని ప్రస్తుతం బిక్షాల గాలిగోపురం సమీపంలోని పూల దుకాణాల వద్ద ప్రతిష్టించి ప్రస్తుతం ఆలయం నిర్మిస్తున్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయం వద్ద వరదరాజస్వామిని ప్రతిష్టించి పూజలు జరిపేవారు.1988 వరకు ఇక్కడ ప్రసన్న వరదరాజస్వామి ఆలయం టిటిడి నిర్వహణలో ఉండేది. 1988లో శాసనసభ్యుడు,శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా ఉన్న బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ప్రసన్న వరదరాజస్వామి ఆలయాన్ని శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా మార్చారు.

అంతటి ఘన చరిత్ర కల్గిన ప్రసన్నవరదరాజస్వామి ఆలయానికి ప్రత్యేకంగా నిర్వ హణ మండలిని నియమించారు.అయితే ఈ ఆలయం పురాతనమైనది. నిర్మాణం అలనా పాలనా లేకుండా శిథిలమైంది. దాంతో ప్రస్తుత చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారథ్యంలో పునర్నిర్మాణానికి నిర్ణయించారు. ఈ మేరకు టెండర్ల ప్రక్రియను ప్రారంభించారు.



# ధార్మిక విలువల పెంపుకోసమే పారాయణాలు

## అయోధ్యకాండ పారాయణం ప్రారంభంలో కంచి పీఠాధిపతి విజయేంద్రసరస్వతి

**తిరుమల, మే 17 ప్రభాతవార్త ప్రతినిధి:** రామాయణం, మహాభారతం వంటి ఇతిహాసాల పారాయణం వల్ల సమాజంలో ధార్మిక విలువలు పెంపొందుతాయని కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్వామి ఉద్ఘాటించారు. ఇలాంటి బృహత్తర కార్యక్రమాలు చేపట్టడంలో ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం కృషిని అభినందిస్తున్నానన్నారు. ఇతిహాసాలు మానవజాతి ధర్మబద్ధమైన జీవితాన్ని గడపడానికి శాశ్వత మార్గదర్శకాలన్నారు. కోవిడ్ మహమ్మారి నుంచి మానవాళిని రక్షించాలని కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తూ పారాయణ యజ్ఞాన్ని ప్రారంభించి మూడు సంవత్సరాలుగా టిటిడి విజయవంతంగా నిర్వహిస్తోందని కొనియాడారు. బుధవారం ఉదయం తిరుమలలోని నాదనీరాజనం వేదికపై అయోధ్యకాండ పారాయణం మొదలైంది. తొలిరోజు ఈ పారాయణాన్ని కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్రసరస్వతి స్వామితో కలసి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయేంద్రసరస్వతి స్వామి అనుగ్రహభాషణం చేస్తూ పారాయణాల ద్వారా ఇతిహాసాల సారాన్ని ప్రపంచానికి అందించాలని ఇఒ ధర్మారెడ్డి చేస్తున్న కృషిని స్వామి అభినందించారు. రామాయణంలోని పాత్రలు ఆదర్శంగా నిలుస్తాయని, తండ్రి ప్రేమకు చిహ్నంగా దశరథుడు,శ్రీరాముడు తండ్రి మాటను శిరసావహించే కుమారుడిగా, సీత బాధ్యతాయుతమైన భార్యగా,లక్ష్మణుడు భరతులు సోదరప్రేమకు ప్రతీకగా, హనుమంతుడిని గొప్ప సేవకునిగా అభివర్ణించారు. రామయణ మహాభారతాలు అనేక యుగాల తరువాతకూడా అజరామరంగా ఉండటానికి ఇదే కారణమన్నారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి మాట్లాడుతూ సుందరకాండ, బాలకాండను విజయవంతంగా పూర్తిచేసిన తరువాత 4వేలకు పైగా శ్లోకాలు ఉన్న అయోధ్య కాండను ప్రారంభించామన్నారు. ఎస్వీవేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి,జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఆచార్యులు కుప్పా విశ్వనాథశర్మ, ధర్మగిరి వేదవిజ్ఞానపీఠం ప్రిన్సిపాల్ కెఎస్ఎస్ అవధాని తదితరులు అయోధ్యకాండ ప్రాముఖ్యతను వివరించారు.

పారాయణం ప్రారంభానికి ముందు టిటిడి ఆస్థాన విద్వాంసుడు డాక్టర్ గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్ బృందం 'శరణుశరణు నీకు..జగదేక వందిత' అన్నమాచార్య సంకీర్తనను రాగయుక్తంగా ఆలపించారు. ధర్మగిరికి చెందిన ప్రఖ్యాత పండితుడు రామానుజాచార్యులు ప్రతి శ్లోకం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తారు. అనంత వేణుగోపాల్ శ్లోకపారాయణం చేస్తారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తుల కోసం ప్రతిరోజూ ఉదయం 7గంటల నుండి 8గంటల మధ్య ఎస్వీబిసి ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షప్రసారం చేస్తుంది.



# పారిశుధ్య నిర్వహణపై అవగాహన

## ప్లాస్టిక్ ఉత్పత్తుల నిషేధం మరింత కఠినం

## సీనియర్ అధికారులతో టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,మే 17ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలకొండపై,కాలినడక మార్గాల్లో దుకాణాదారులకు పారిశుధ్యం నిర్వహణపై అవగాహన కల్పించాలని, ట్యాక్సీ, ప్రైవేట్ వాహనాలు, ఆర్టీసి బస్సుల్లో తిరుమలకు వచ్చే యాత్రికులకు ప్లాస్టిక్ ఉత్పత్తుల నిషేధంపై అవగాహన కల్పించేందుకు కార్యాచరణ రూపొందించాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అధికారులకు ఆదేశించారు.

ఇందుకు పోలీస్, ఆర్టీసి అధికారుల సహకారం తీసుకోవాలన్నారు. తిరుమలతోబాటు ఘాట్‌రోడ్లు, నడకదారుల్లో ప్లాస్టిక్ ఉత్పత్తులను వాడకుండా భక్తులకు మరింతగా అవగాహన కల్పించేందుకు చూడాలన్నారు. విరివిగా చెత్త బుట్టలు ఏర్పాటు చేసి వ్యర్థపదార్థాలను అందులోనే వేసేలా అవగాహన కల్పించాలన్నారు. తిరుమలను ప్లాస్టిక్ రహిత ఆధ్యాత్మిక క్షేత్రంగా మార్చేందుకు నిర్వహించిన 'శుద్ధ తిరుమల సుందరతిరుమల' కార్యక్రమాన్ని టిటిడి అధికారులు, ఉద్యోగులు, ఇతర విభాగాల ఉద్యోగులు, సిబ్బంది విజయవంతం చేయడంపై టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అభినందించారు. బుధవారం పద్మావతి విశ్రాంతి గృహంలో టిటిడి సీనియర్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ రాబోయేరోజుల్లో 'శుద్ధ తిరుమల సుందరతిరుమల' కార్యక్రమానికి ప్రభుత్వ విభాగాల్లో పనిచేసేవారు, ఇతరులు స్వచ్ఛందంగా కార్యక్రమంలో భాగస్వాములు కావడానికి ముందుకు వస్తే వారిసేవలు వినియోగించుకోవాలని సూచించారు.

పద్మావతిచిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం, స్విమ్స్, బర్డ్, చిన్నపిల్లల గుండె శస్త్రచికిత్సల ఆస్పత్రులలో రోగులు, సిబ్బంది, వైద్యులకు సౌకర్యవంతంగా కెఫ్టేరియా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. వేద విశ్వవిద్యాలయంలో కొత్తగా ధ్యానమందిరం నిర్మించి అక్కడ యోగ, క్రియ శిక్షణ ఏర్పాటుచేయాలన్నారు. మ్యాన్‌స్క్రిప్ట్ ప్రాజెక్టుకు అవసరమైన మౌళిక వసతులు కల్పించాలన్నారు.

తిరుమల అడవుల్లో అకేషియా చెట్లతొలగింపుపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, న్యాయాధికారి జస్టిస్ వీర్రాజు, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, చీఫ్ ఆడిట్ అధికారి శేషశైలేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అగ్రహారం గంగమ్మ జాతర

## మొక్కులు తీర్చుకున్న భక్తులు



వేపాకు చీర ధరించి వేయి కళ్లదుత్తతో మొక్కుతీర్చుకునేందుకు వెళ్తున్న భక్తులు.

**శ్రీకాళహస్తి,మే 17 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోనూ, పరిసరాల్లోని గ్రామాల్లో వేసవి కాలంలో జాతరలు, కొలుపులు, పొంగళ్లు నిర్వహించటం ఆనవాయితి.ఈ నేపధ్యంలో తిరుపతిలోని తాతయ్యగుంట గంగమ్మ జాతరతో పాటు శ్రీకాళహస్తిలోని బిపి అగ్రహారంలో జాతరను భారీ ఎత్తున నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో మంగళవారం రాత్రి అగ్రహారంలో జాతర సంబరాలు చోటు చేసుకున్నాయి. రెండేళ్ల పాటు కరోనా కట్టడితో అగ్రహారం జాతర మొక్కుబడిగా నిర్వహించారు.ఈ ఏడాది భక్తుల భాగస్వామ్యంతో జాతరను నిర్వహించారు. సుమారు మూడు కిలో మీటర్ల వరకు విద్యుత్ దీపాల తోరణాలతో ముస్తాబు చేసారు.

**ఎటు చూసినా విద్యుత్ దీపాల దేవుళ్లు:**

శ్రీకాళహస్తిలోని అగ్రహారంలో జరిగే జాతరకు నిర్వాహకులు చక్కటి ఏర్పాట్లు చేసారు. అగ్రహారంలోని అమ్మవారి గుడి నుంచి ప్రాజెక్టు వీధి, పానగల్‌లోని సీడ్స్ కార్పొరేషన్ వరకు విద్యుత్ దీపాల తోరణాలతో ముస్తాబు చేసారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కూడలి వద్ద భారీ ఎత్తున విద్యుత్ దీపాల అమ్మవార్లను ఏర్పాటు చేసి ఆకట్టుకున్నారు.

**రెండేళ్ల తరువాత..**

శ్రీకాళహస్తి పట్టణంలో అంతర్భాగమైన బిపి అగ్రహారంలో బుధవారం జాతర సంబరాలు చోటు చేసుకున్నాయి. సమీపంలోని ఎ.ఎం పుత్తూరు, అరకొత్తురు, దొమ్మర మిట్టల్లో ఘనంగా జాతరలను నిర్వహించారు. దొమ్మర మిట్టలో కొన్ని సంవత్సరాలుగా జాతర నిర్వహించలేదు. కాగా ఎఎం పుత్తూరులో రెండు సంవత్సరాలుగా జాతరను కోవిడ్ నిబంధనలతో ఏకాంతంగా నిర్వహించారు. ఈ ఏడాది అంగరంగవైభవంగా నిర్వహించారు.

**బిపి అగ్రహారంలో సంబరాలు:**

బిపి అగ్రహారంలో బుధవారంజాతర సందర్భంగా సంబరాలు చోటు చేసుకున్నాయి. రాత్రి అమ్మవారిని చక్కగా ముస్తాబు చేసి సప్పరంలో ప్రతిష్టించి ముసుగు తొలగించారు.బలి ఇచ్చి గ్రామోత్సవాన్ని నిర్వహించారు.జాతర సందర్భంగా పానగల్‌లోని పొన్నాలమ్మ గుడి వరకు విద్యుత్ దీపాల శోభతో ముస్తాబు చేసారు.గంగమ్మ జాతర సందర్భంగా విద్యుత్ దీపాల అమ్మవార్లను దించారు. మేళ తాళాలతో, పంబజొళ్ల మోతతో తప్పెట్ల దరువుతో మందుబాబులు నాట్యాలు చేస్తుండగా అమ్మవారి గ్రామోత్సవం శ్రీరామనగర్ కాలనీ, బాలాజి కాలనీల మీదుగా గ్రామోత్సవం సాగింది.ఉదయం బిపిఅగ్రహారంలోని నడివీధిలో అమ్మవారిని స్థావరం వద్ద ప్రతిష్టించారు. అక్కడ ఉదయం నుంచి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. కొందరువేపాకు చీరలను ధరించి అమ్మవారికి వేయి కళ్ళ దుత్తలతో ముక్కులు తీర్చుకున్నారు. ఇక అగ్రహారంలోని గంగమ్మ ఆలయం, ప్రాజెక్టు వీధిలోని గంగమ్మ చెట్టు వద్ద భారీ ఎత్తున జనం పూజలు నిర్వహించారు.

**విచ్చల విడిగా జంతు బలులు, మాంసం దుకాణాలు:**

జాతర సందదర్భంగా అగ్రహారం, ప్రాజెక్టు వీధుల్లో మాంసం దుకాణాలు విచ్చల విడిగా వెలిసినాయి. ఇక జంతు బలులు సాధారణంగా జరిగాయి. రోడ్లన్ని రక్త సిక్తమయ్యాయి. రెండేళ్లుగా జాతరను చూడని జనం ఈ ఏడాది జనంతో నిర్వహించటంతో సంబరాలు మిన్ను ముట్టాయి. జాతర కమిటి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందే కట్టడి చేసారు.ఇక డివైయస్‌పి బీమారావు సారధ్యంలో సిఐ అంజూయాదవ్ సూచనలతో, ఎస్ఐ తిమప్పలు బందోబస్తు నిర్వహించారు.


విధిని, వాస్తవాన్ని మరచి
దారి తప్పితే అధోగతి తప్పదు.

-ట్రయాన్ ఎడ్వర్డ్

# జల దోపిడీని అడ్డుకోవాలి!

ప్రజావసరాలు పట్టించుకోకుండా ప్రజలకు దూరమైన ఏవ్యవస్థ కానీ, నాయకులు కానీ పతనానికి దగ్గరవుతున్నట్లే. అందులో మరో వాదనకు తావులేదు. చరిత్ర చెప్పిన సత్యమిది. సాగునీటి విషయంలో గతంలో పాలకులు చేసిన విన్యాసాలు, వ్యవహరించినతీరు, ఆవేదనే కాదు జుగుప్సాకరంగా ఉంది. తెలుగు రాష్ట్రాల ప్రయోజనాలకు ఇప్పటికే భారీనష్టం జరిగిందనే చెప్పొచ్చు. ఇంకా జరుగుతూనే ఉంది. దీనిని నివారించడం అలావుంచి, కేవలం రాజకీయ లబ్ధికోసం ఒకరిపై ఒకరు చేసుకుంటున్న ఆరోపణలు, వేస్తున్న ఎత్తుగడలు, తీసుకుంటున్న చర్యలు రాష్ట్రాలు, ప్రాంతాలు, జిల్లాలమధ్య కూడా జలయుద్ధాలు తెచ్చిపెట్టే ప్రమాదం కన్పిస్తున్నది. ఈ పరిస్థితే దాపురిస్తే ఎంతటి మారణహోమం జరుగుతుందో, శాంతిభద్రతలు ఎంతగా దిగజారిపోతాయో ఊహకందదు. తెలుగు రాష్ట్రాల విభజన తర్వాత అనేక సమస్యలతోపాటు నీటి వాటా నిర్ణయించడంలో కేంద్రపెద్దలు వ్యవహరిస్తున్న తీరు, చేస్తున్న జాప్యం తీవ్ర అభ్యంతరకరం. గోదావరి, కృష్ణా నీటి విభజన విషయంలో తొమ్మిదేళ్లు కావస్తున్నా ఇప్పటికీ నిర్ణయాలు తీసుకోకపోవడం కూడా దురదృష్టకరం. రెండు రాష్ట్రాల మధ్య వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈపరిస్థితి ఇలావుంటే ఎగువనున్న మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు ఇష్టానుసారంగా నీటికి అడ్డంగా అక్రమ ఆనకట్టలు నిర్మించి నీటిని తరలించుకుపోతున్నట్లు వార్తలు అందుతున్నాయి. తాజాగా కర్ణాటక అప్పర్ భద్రపై నిర్మిస్తున్న ఆనకట్టవల్ల రాయల సీమ ప్రాంతానికి ముఖ్యంగా అనంతపురం జిల్లాకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తమవుతున్నది. సాంకేతికంగా ఎంతో అభివృద్ధిచెందాం. ప్రపంచమంతా ఒక గ్లోబల్ విలేజ్‌గా మారిపోయిందని, ఎక్కడ ఏ మూలన ఏం జరిగినా క్షణాల్లో తెలుసుకోగల సాంకేతిక సామర్థ్యం సంపాదించుకున్నామని చెప్పుకుంటున్నాం. కానీ పొరుగు రాష్ట్రాల్లో ఏం జరుగుతుందో తెలుసుకోలేకపోతున్నాం. శతాబ్దాల తరబడి తెలుగు రాష్ట్రాలకు చేరుకుంటున్న నీటి వనరులకు అడ్డుకట్ట వేస్తున్నారనే వార్తలు వాస్తవాలో కాదో ప్రభుత్వం చెప్పలేకపోవడం విడ్డూరంగా ఉంది. గతంలో ఒప్పందాలకు విరుద్ధంగా ఎవరు ఎక్కడ ఏ రూపంలో అడ్డుకుంటున్నారో తెలుసుకోలేకపోవడం ఆనాటి పాలకుల చేతకాని తనానికి, అసమర్థతకు లేక ఈ రెండింటిని మించి రాజకీయపరమార్థం ఏమైన ఉందనుకోవాలనో బోధపడడం లేదు. ఇప్పటికీ ఇలాంటి ఆన కట్టల నిర్మాణం జరుగుతున్నాయనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. అవి మూడోకంటికి తెలియకుండా రాత్రికి రాత్రి నిర్మాణం అయ్యేవికాదు. దాచిపెట్టడానికి అసలే వీలయ్యేవి కావు. నెలలతరబడి, సంవత్సరాల తరబడి వందలాది, వేలాది కూలీలు శ్రమించి నిర్మించే ప్రాజెక్టు, ఆనకట్టల గూర్చి పాలకులకు తెలువడం లేదంటే ఏమనుకోవాలి?వాస్తవంగా చూస్తే అటు గోదావరిలో కానీ కృష్ణాలో కానీ అపారమైన జల సంపద ఉంది. ఏయే ప్రాంతాల్లో ఎంత నీరుఉంది? ఎలా ఉపయోగించుకోవా లి?అనే విషయంలో స్పష్టమైన జలఒడంబడికలున్నాయి. వాటిని పాటించకుండా ఎగువ నున్న రాష్ట్రాలు ఇష్టానుసారంగా ఆనకట్టలు కట్టాయి, కడుతున్నాయి. ఇప్పుడే కాదు గతంలో గోదావరి నదిపై శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గర్భంలో నిర్మించిన బాబ్లీప్రాజెక్టు చూడడానికి కూడా ఆనాటి తెలుగుదేశం నాయకులు చేసిన ప్రయత్నం అప్పటి మహారాష్ట్ర పాలకులు పోలీసులను పెట్టి అడ్డుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి వచ్చే చీమను కూడా అక్కడికి వెళ్లనీయమన్నట్లు వ్యవహరించారు. ఆ ప్రాజెక్టును పూర్తి చేశారు. చిన్న చిన్న ప్రాజెక్టులు అని చెప్తున్నా లిఫ్టులద్వారా ఎప్పటికప్పుడు కావల్సినంత నీరు తరలించుకుపోయే అవకాశాలున్నాయి. మహారాష్ట్ర, కర్ణాటక ప్రభుత్వాలు ఎక్కడవీలైతే అక్కడ సాధ్యమైనంత నీటిని ఆపుకునేం దుకు ఎప్పటికప్పుడు అడుగులు వేస్తూనే ఉన్నాయి. కర్ణాటక ప్రభుత్వం ఎలాంటి ఆడంబరాలు లేకుండా నిశ్శబ్దంగా గతంలో ఆల్మట్టి ఎత్తు పెంచుకున్నది. ఫలితంగా దాదాపు 170ఏళ్ల చరిత్రలో కృష్ణా, డెల్టాలోని చివరి భూముల రైతులు సాగునీటికోసమేకాదు తాగునీటికోసం అల్లాడే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ ప్రాంతపు రైతుల ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నాం అయింది. భూములను తెగనమ్ముకొని కర్ణాటకలోని ఆల్మట్టి ప్రాంతానికి వలసపోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆనాడు అధికారంలో ఉన్న నేతలు సమర్థవంతంగా వ్యవహరించి ఉంటే తగిన ఆధారాలు సేకరించి ఢిల్లీపెద్దలకు వివరించి ట్రిబ్యునళ్లు, న్యాయస్థానాల ముందు ఉంచగలిగితే ఈ పరిస్థితులు దాపురించే వికావు. వాస్తవంగా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి నదీజలాల పంపకంపై ఎన్నో ట్రిబ్యునళ్లను, కమిటీలను నియమించారు. మరెంతో అధ్యయనం జరిగింది. వాటి సూచనల మేరకే రాష్ట్రాలమధ్య ఒప్పందాలు కుదిరాయి. అప్పుడప్పుడు వివాదాలు ఉత్పన్నమైనప్పుడు అత్యున్నత న్యాయస్థానం విస్పష్టమైన తీర్పులు ఇస్తున్నది. కేవలం రాజకీయ అవసరాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టారనే ఆరోపణలతో జరిగిన సంఘటనలే బలం చేకూరుస్తున్నాయి. జరిగిందేదో జరిగిపోయింది. ఇకముందైనా ఎగువ రాష్ట్రాల వారు ఇష్టానుసారంగా ఆనకట్టలు కట్టి నీటిని అడ్డుకోకుండా చూడాల్సిన బాధ్యత ప్రస్తుత పాలకులపై ఉంది. మీటింగులతోనో, పత్రికా ప్రకటనలతో సరిపెట్టుకోకుండా మనకు నీటిని అందించే నదులపై ఎగువ రాష్ట్రాలు ఎక్కడెక్కడ ఏయే ప్రాజెక్టులు కడుతు న్నారు, మరెక్కడ భారీపంపుల ద్వారాఎత్తిపోతల పథకాలు చేపడుతున్నారో ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి అటు కేంద్రం ముందు, ఇటు న్యాయస్థానాల ముందు తిరుగులేని ఆధారాలతో రుజువు చేసి నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రచయిత మేధావిలా ఆలోచించాలి కానీ, సగటు మనిషికి అర్థమయ్యేంత సులువుగా రాయాలి.



అరిస్టాటిల్

యుద్ధకాలంలోనైనా, శాంతి సమయంలోనైనా ప్రభుత్వ ఆశయం ఒక్కటే కావాలి. పాలకుల కీర్తి కన్నా సామాన్యుల సంతోషం మిన్న.



విలియం హెన్రీ హ్యారిసన్

## ప్రజావాక్కు



### శిథిలమవుతున్న సాగునీటి వ్యవస్థ!

రాష్ట్రంలో పెద్ద జలాశయాల నుంచి పంట కాలువల వరకు గత నాలుగు సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోక శిథిలావస్థకు చేరుకున్నాయి. వరదల్లో అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి 17నెలలు గడిచినా పాలకులు నిర్మాణం పనులు చేపట్టకపోవడం పాలకుల చిత్తశుద్ధికి అద్దంపడుతున్నది. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఎత్తిపోతల పథకాల నిర్వహణ, అజమాయిషీ లేక మూతపడుతున్నాయి. రిజార్వయర్ల నుంచి పంట కాలువల వరకుగేట్లు, షట్టర్లు, లాకులు తుప్పుపట్టి పనిచేయని స్థితిలో ఉన్నాయి. వర్షాకాలం ముందుగానే మరమ్మతు, నిర్వహణ పనులు మొదలు పెట్టాల్సి ఉన్నా పాలకుల్లో చలనం లేదు. ఇలా అయితే రైతులు తీవ్రంగా నష్టపోతారు!

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి!

రాష్ట్ర హైకోర్టులోనే కాకుండా లోకాయుక్త వద్దకు వేల కొలది ఫిర్యాదులు పరిష్కారం కోసం వస్తున్నాయి. పరిస్థితి తీవ్రతను గుర్తించి, ప్రజలసౌలభ్యం కోసం రాష్ట్రలోకాయుక్త కర్నూల్‌తో పాటు విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో లోకాయుక్త జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. అయితే 18 నెలలు గడిచినా ప్రభుత్వం జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయలేదు. ఆ దిశగా ప్రయత్నాలు కూడాలేవు. పాలనా వికేంద్రీకరణ ద్వారా అభివృద్ధి సాధ్యమని చెబుతున్న పాలకులు లోకాయుక్త జోనల్ కార్యాలయాలు ఎందుకు ఏర్పాటుచేయడం లేదు. అలాగే లోకాయుక్త కార్యాలయాల్లోదాదాపు70పోస్టులు భర్తీచేయాల్సి ఉన్నా గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. రాష్ట్ర రాజధాని విషయం వివాదాస్పదం చేసి, మరల సుప్రీంకోర్టును త్వరగా పరిష్కరించాలని కోరిన రాష్ట్ర ప్రభుత్వం లోకాయుక్త కార్యాలయం నిర్వహణ గాలికి వదిలేసింది.

-ఉప్పలపాటి రాజా, ఏలూరుజిల్లా

### అప్పుల వివాదాలు

ప్రతి గ్రామంలో అప్పులవివాదాలు పోలీసు స్టేషన్ చుట్టూ తిరుగుతూ ఉన్నాయి. ఆపద సమయంలో తీసుకొని బాండ్ పేపర్ రాసుకొని డబ్బులుఅడిగితే వివాదాలు జరుగుతున్నాయి. తగిన సమయంలో వడ్డీ అసలు ఇచ్చే విధంగా పోలీసు స్టేషన్‌ల్లోనే వివాదాలను ఎస్‌ఐసమక్షంలో పరిష్కరించాలి. కోర్టుల చుట్టూ తిరగడం వలన సమయం వృధా అవుతుంది. వృధా ఖర్చులు, రోజంతా పనులు పోతున్నాయి. కాలయాపన జరుగుతుంది.

-రాపాక రవీందర్, జనగాం

### ఆహార పదార్థాల కల్తీ

తెలుగు రాష్ట్రాల్లో ఆహారపదార్థాల కల్తీవిపరీతంగా పెరిగిపోతూ ఉన్నది. ముఖ్యంగా హోటల్స్, బేకరీలు, ఫ్రై సెంటర్స్‌లో ఎక్కువగా కల్తీ పదార్థాలు విక్రయిస్తున్నారు. ఆహార పదార్థాల్లో రుచికోసం రంగులు కలపడం, మసాలాలు అధికంగా వాడటం వల్ల అవి తిన్న వారికి జీర్ణావస్థలో మార్పులు వచ్చి జీర్ణాశయం దెబ్బతినడం, అల్సర్లు, కాలేయ వ్యాధులు సంభవించి మృత్యువాతపడుతూ ఉన్నారు. సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలులేకపోవడం వల్లవారు ఇష్టానుసారం పదార్థాలు తయారు చేసి విక్రయిస్తున్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు వీరిబారిన పడిఅనారోగ్య సమస్యలు తెచ్చుకొని డబ్బులు కూడా విపరీతంగా ఖర్చు పెడుతూ ఉన్నారు. కల్తీ ఆహార పదార్థాల సెంటర్ల మీద దాడులు చేసి వానిని సీజ్ చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### నకిలీ వైద్యుల ఆటలు సాగవు

వైద్యులు అందరూ కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న జాతీయ వైద్యకమిషన్ వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా వారిపేరు, తండ్రి పేరు, వైద్యునిగా నమోదుతేదీ, వైద్యవిద్యార్హతలు మొదలగు సమాచారం నమోదు చేసుకోవాలని, ప్రతీ ఐదేళ్లకోసారి రెన్యువల్ చేసుకోవాలని, అంతేకాక ఈవెబ్‌సైట్‌ని ప్రతీఒక్కరూ చూసుకోవచ్చని, ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందని కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలు జారీచేయడం హర్షణీయం. ఇది దేశ ప్రజలందరికి చాలా ఉపయోగకరం. ఇలా చేయడం వలన నకిలీవైద్యులను, నకిలీ ఆస్పత్రులను గుర్తించడం సులభతరం అవుతుంది. ప్రజలకు మరిన్ని నాణ్యమైన వైద్యసేవలు లభ్యమవుతాయి.

-డి.జె.మోహనరావు, శ్రీకాకుళంజిల్లా

### అప్పుఇచ్చిన వారికి అదే చెప్పారా?

అప్పులు తీసుకొచ్చి ప్రజలకే ఇస్తున్నాంఅని మంత్రి బొత్స సత్యనారాయణ సెలవిచ్చారు. మరి ఆ అప్పు ఇచ్చిన వారికి అదే విషయం చెప్పారా? అప్పు ఎంత తెచ్చారు? ఎందుకు తెచ్చారు? ఆ డబ్బే ప్రజలకు ఇస్తే ఎంత తెచ్చారు? ఎంత ఇచ్చారు వివరాలుచెప్పాలి. అంతిమంగా రుణభారం మోయవలసింది ప్రజలేకదా! పదిలక్షల కోట్లు అప్పు తీసుకువచ్చి, లక్ష కోట్లు పంచి మిగిలిన తొమ్మిది లక్షల కోట్ల రూపాయలు బొక్కేరా? అభివృద్ధి లేకుండా రుణం ఎలా తీరుస్తారుచెప్పాలి. రుణాలు ఇచ్చిన బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, రుణ వినియోగంపై విచారణ జరపాలి.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అధిక ఉష్ణోగ్రతలతో అల్లాడుతున్న జనం!

*ప్రజలు వేసవి కాలంలో వడదెబ్బ బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సి ఉంది. కార్మికులు, కర్షకులు, కూలీలు తదితర పేద, మధ్యతరగతి ప్రజలు వారి జీవనోపాధి కోసం ఏ కాలంలో నైనా బతుకుతెరువుకై వ్యవసాయ పనులకు, ప్రభుత్వం వారి ఉపాధి హామీ పథకం పనులకు వెళ్లక తప్పదు. కానీ వారి పనివేళల్లో వేసవి మండే ఎండల తీవ్రత దృష్ట్యా మిట్టమధ్యాహ్నం వేళలో పనులను ఆపివేయాలి. ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. వీలైనంతవరకు ఉదయం 11 గంటలలోపు, సాయం త్రం నాలుగు గంటల తర్వాత బయటకు వెళ్లేలా పనులను చక్క బెట్టుకోవాలి. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రాణప్రమాదం సంభవి స్తుంది. నిపుణుల హెచ్చరికల దృష్ట్యా వేసవిలోని మండే ఎండల్లో తగు జాగ్రత్తలు, భద్రత పాటించకపోతే వడదెబ్బ బారినపడి అనారోగ్యాల పాలు కావలసి వస్తుంది. సమస్య తీవ్రమైతే ప్రాణనష్టం కూడా జరుగుతుంది.*



మేకిరి దామోదర్

ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులు కాలాలకు అతీత పరిస్థితులను చూస్తున్నాం, అనుభవిస్తున్నాం. వేసవి రాకముందే ఉష్ణోగ్రతలు పెరిగిపోయి ఉక్కపోత, అకాల వర్షాలు, శీతాకాలంలో రాత్రిపూట వేడి, ఇలాంటి వాటి అన్నింటికీ వాతావరణ మార్పులే ప్రధాన కారణం. ఈ పరిస్థితులే దేశవ్యాప్తంగా కనిపిస్తున్నాయి. 2023లో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని అంతర్జాతీయ వాతావరణ శాస్త్రవేత్తలు ముందుగానే ప్రభుత్వాలను హెచ్చరించారు. వాటితో పోరాడేలా అధిక వేడి కార్యాచరణ ప్రణాళికలు, అవగాహన, రక్షణ చర్యలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ పరస్పర విరుద్ధ వాతావరణాలే ఈ ఎల్‌నినో, లానినా. ఇవి రెండు స్పానిష్ పేర్లు. భూమధ్యరేఖ వెంబడి పసిఫిక్ మహాసముద్రం ఉపరితలంపై అసాధారణ వేడి లేదా చల్లదనం లాంటివినమోదవుతుంటాయి. దీన్నే సదరన్ ఆసిలేషన్ సిస్టమ్ అంటారు. దీని వలన ప్రపంచ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలను, వర్షపాతాన్ని ప్రభావితం చేస్తాయి. ఎల్‌నినో అయితే విపరీతమైన వేడి తక్కువ వర్షపాతం, లానినాలో వర్షాలు విపరీతంగా ఉంటాయి. ఈ రెండు పరిణామాలు ప్రతి నాలుగైదు ఏళ్లకు భ్రమణంలో ఈ రెండు పరిణామాలు ఒకదాని తర్వాత ఒకటి సంభవిస్తాయి. మనదేశంలో 90 శాతం భూభాగం వేడి గాలులకు గురయ్యే ప్రమాదం ఉందంటున్నారు. ఆ పరిణామాల ప్రభావం మేరకు ఉదయం నుంచే ఎండ భగభగ మండిపోతుంది. మనదేశవ్యాప్తంగా ఇవే పరిస్థితులు ఉంటున్నాయి. అందులో 1990-2020 మధ్యకాలంలో వడగాల్పుల వల్ల దేశంలో 25,983 మంది మరణించినట్లు ప్రభుత్వ గణాంకాలే చెప్తున్నాయి. 2050 నాటికి దేశంలోని 24 నగరాల్లో వేసవి ఉష్ణోగ్రతల సగటు 35 డిగ్రీలకు మించిపోనుందని ఓ అంచనా తెలుపుతుంది. ప్రపంచంలో అధిక వేడి ఉంటున్న దేశాల్లో భారత్ ఒకటి కావడం ప్రమాద సంకేతమని అంటున్నారు. అలాగే ప్రకృతి విపత్తుల పరంగా రాష్ట్రంలో వడగాలులు ఎక్కువగా ప్రాణాలు తీస్తున్నాయి. 2015 నుంచి 2017 వరకు 973 మరణాలు సంభవించాయి. భానుడి భగభగలతో రాష్ట్రంలో గత మూడు రోజులుగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటాయి. ఈ వడదెబ్బకు ముగ్గురు మరణించారు. ఈసారి వడగాలులు తీవ్రత పెరగనుందని అందుకు తగ్గట్టుగా కేంద్ర,రాష్ట్ర స్థానిక ప్రభుత్వాలు రాబోయే నీటి ఎద్దడిని తట్టుకునేలా వేసవి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాల్సి ఉంది. వేసవిలో వచ్చే ప్రధాన సమస్యలు వడదెబ్బ, నీటి ఎద్దడి, మండుతున్న నిత్యవసర సరుకుల ధరలు వెరిసి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పై సమస్యలపై సరైన నివారణ చర్యలు చేపట్టలేకపోతే తీవ్రమైన ప్రమాదాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. పిల్లలు, వృద్ధులు, మధ్య వయసుల వారు అందరూ కొన్ని జాగ్రత్తలు పాటిస్తూ ముందుకు



వెళ్లాల్సి ఉంది. రాజకీయ పార్టీలు పాలక ప్రతిపక్షాలు బురద రాజకీయాలు మాని వేసవిలో జనం బాధలు నివారణకు శాశ్వత పరిష్కారాలు చేపట్టాలి. నేడు వేసవి ఉష్ణోగ్రతలు ఏకంగా గత చరిత్రను తిరగరాసి రికార్డులు సృష్టిస్తున్నాయి. గత కొన్నేళ్లుగా మనదేశంలో ఎక్కువ ప్రాణాలు హరిస్తున్న ప్రకృతి విపత్తుల్లో వేసవిలో అగ్నిప్రమాదాలు, పిడుగులు, సంభవిస్తున్నాయి. ప్రజలు నిత్యావసరాలు, చదువులు, పర్యాటక ప్రయాణాలు, పెళ్లిళ్ల లాంటివి ఎన్నోకార్యాల కోసం బయటకు తిరగాల్సి ఉంటుంది. కావున ప్రజలు వేసవి కాలంలో వడదెబ్బ బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సి ఉంది. కార్మికులు, కర్షకులు, కూలీలు తదితర పేద, మధ్యతరగతి ప్రజలు వారి జీవనోపాధి కోసం ఏ కాలంలో నైనా బతుకుతెరువుకై వ్యవసాయ పనులకు, ప్రభుత్వం వారి ఉపాధి హామీ పథకం పనులకు వెళ్లక తప్పదు. కానీ వారి పని వేళల్లో వేసవి మండే ఎండల తీవ్రత దృష్ట్యా మిట్టమధ్యాహ్నం వేళలో పనులను ఆపివేయాలి. ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. వీలైనంతవరకు ఉదయం 11 గంటలలోపు, సాయంత్రం నాలుగు గంటల తర్వాత బయటకు వెళ్లేలా పనులను చక్క బెట్టుకోవాలి. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రాణప్రమాదం సంభవిస్తుంది. నిపుణుల హెచ్చరికల దృష్ట్యా వేసవిలోని మండే ఎండల్లో తగు జాగ్రత్తలు, భద్రత పాటించకపోతే వడదెబ్బ బారినపడి అనారోగ్యాల పాలు కావలసి వస్తుంది. సమస్య తీవ్రమైతే ప్రాణనష్టం కూడా జరుగుతుంది. కావున 'చేతులు కాలాక ఆకులు పట్టుకునే' కంటే వేసవికాలంలో పిల్లలు, వృద్ధులు, మధ్యవయస్కులు అనే తేడా లేకుండా వడదెబ్బ నిశ్శబ్ధంగా కబళించి వేస్తుంది. అందుకే ఎండ తగలకుండా ఉండే ప్రయత్నాలు చేయాలి. అత్యవసరమైతేనే బయటకు వెళ్లాలి. వేసవిలో మన ఆరోగ్యం మన చేతుల్లోనే రక్షిత మంచినీరు తాగుతుండాలి. మజ్జిగ, నిమ్మకాయ రసం, పండ్ల రసాలు, కొబ్బరినీరు, తీసుకోవడం చాలా మంచిది. ఆహారం మితంగా తీసుకోవాలి. ఈకాలంలో దొరికే సొర, దోస, పుచ్చకాయ లాంటి నీరు అధికంగా ఉండే ఆకు కూరలు, కూరగాయలు ఆహారంలో తీసుకోవాలి. ముంజలు లాంటివి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఎప్పుడూ ఖాళీ కడుపుతో ఉండకూడదు. అనివార్యంగా బయటికి వెళ్లాల్సివస్తే గొడుగు తీసుకువెళ్లాలి. కళ్లకు కూలింగ్ అద్దాలు, తలకు, ముక్కుకు రక్షణగా టోపీ లేదా స్కార్ఫ్ గుడ్డ కట్టుకోవాలి. ఆహార పదార్థాలు తీసుకోవడంలో తగు జాగ్రత్తలు పాటించాలి. మసాలాలు, మాంసాహారం అధికంగా కొవ్వు ఉండే పదార్థాలకు, నూనెలు వేపుళ్లకు దూరంగా ఉండాలి. టీ, కాఫీ, వల్ల శరీరం డిహైడ్రేషన్‌లోనవుతుంది. కావున వీటిని నియంత్రించాలి. అలాగే బట్టలు ముదురు రంగు దుస్తులు వాడరాదు. లేత, తెలుపు, కాటన్ వస్త్రాలు చాలా శ్రేయస్కరం. అంతేకాదు వేడిమిని నియంత్రించగలవు. శరీరానికి చల్లదనాన్ని ఇస్తాయి. సన్‌స్క్రీన్‌లోషన్ రాసుకోవాలి. సమ్మర్ కిట్‌లోపైన చెప్పిన వాటితోపాటు మెత్తని టవల్ ఓఆర్ఎస్, గ్లూకోజ్ ప్యాకెట్లు ఉంచుకోవడం మంచిది. అలాగే ఉష్ణోగ్రతలు అధికమవుతున్నందువల్ల అగ్నిప్రమాదాలు, విద్యుత్ పరికరాల వాడకంలో మొబైల్‌ఫోన్ల వాడకంలో, ప్రయాణ సాధనాలైన బైకులు, కార్లు వంటి వాడకంలో కూడా తగు జాగ్రత్తలు పాటించాలి. లేనిపక్షంలో అత్యధిక ఉష్ణోగ్రతల వల్ల ప్రమాదాలు సంభవించి ఆస్తినష్టం, ప్రాణనష్టం కూడా తోడవుతుంది. వేసవి సెలవుల్లో పిల్లలు, పెద్దలు ప్రయాణాల్లో అప్రమత్తత ఎంతో అవసరం ఉంది. వేసవి కాలంలో ఎవరైనా ఎండలో తిరగవద్దు అంటారు. తిరగడం తప్పని పరిస్థితుల్లో ఎక్కడికి అక్కడ తగుజాగ్రత్తలు తీసుకుంటూ వేసవి చిట్కాలు పాటిస్తూ, మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకునే మనలో ఉన్న శక్తిని ఆయుధంగా చేబుని ఆందోళన చెందకుండా ఎండాకాలం గండాన్ని అలవోకగా దాటేసి హాయిగా వర్షాకాలన్ని ఆహ్వానిద్దాం. అన్నికాలాలను అధిగమిస్తూ జీవించడమే మనిషి జీవన స్వభావం. ఇదే ప్రకృతి మనకుఇచ్చిన అద్భుతమైన శక్తి సామర్థ్యం. ●

# పోషకాహార లోపం వ్యాధులకు మూలం

ఎస్.రామ కిష్టయ్య

ఈ రోజుల్లో అన్నం విలువ కొంత మందికే తెలుస్తుంది. ఎందుకంటే అన్నం తినేవాడి కన్నా దానిని పండించే వారికే దాని విలువ తెలుస్తుంది. ఆహారం పారేయడానికి ఒక్క నిమిషం చాలు. కాని ఆ ఆహారాన్ని పండించడానికి కనీసం మూడు నెలలు పడుతుంది. ఈ విషయం తెలియక చాలా మంది దానిని వృథా చేస్తారు. ఒకరు రోజంతా కష్టపడి కూలి పనులు చేసి డబ్బు సంపాదిస్తారు. ఇంకొకరు రోజంతా ఏసీ గదుల్లో కంప్యూటర్ల ముందు కూర్చొని కుస్తీపడతారు. ఎవరు ఎలా కష్టపడినా కడుపు నింపుకోవడానికి కోటీ విద్యలు కూటి కొరకే అని మన పెద్దలు ఎప్పుడో చెప్పారు. ముందు కడుపు నిండాకే మనిషి మరో దాని గురించి ఆలోచిస్తున్నాడు. ప్రస్తుతం కనీస అవసరాల కిందికి చాలా వచ్చాయి. ఎన్ని ఆ జాబితాలో చేరినా మొదటి స్థానంలో ఆహారమే ఉంటుంది. ఎందుకంటే ఆహారం లేకుండా సృష్టిలో ఏప్రాణి జీవించలేదు కాబట్టి. కానీ ప్రస్తుత రోజుల్లో మనుషులు లక్షల రూపాయలు సంపాదిస్తున్నా కూడా కడుపు నిండా భోజనం చేయడం లేదు. బరువుపెరుగుతామనో, లావు అయిపోతామనో ఇలా కారణాలు చెబుతున్నారు. కొందరేమో తినడానికి తిండి లేక అవస్థలు పడుతున్నారు. ఈ రెండు కారణాల వల్ల పోషహాకార లోపాన్ని ఎదురుకుంటున్న వారు చాలా మంది ఉన్నారు. ఎలాంటి ఆహారం తినాలనే విషయాలపై అవగాహన అవసరం. ప్రతి ఒక్కరికీ ఎలాంటి జబ్బుల బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన ఆహారం తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, పప్పుధాన్యాలతోపాటు గింజలు, విత్తనాలు, పల్లీలు, శనగలు, ఉలవలు, బొబ్బర్లు, జీడిపప్పు, బాదంపప్పు, వాల్‌నట్స్ వంటివి ప్రతిరోజూ తీసుకోవాలి. భారతీయులు రోజూ కనీసం 400 గ్రాముల కూరగాయలు, పండ్లు తీసుకోవాలని భారత పోషకాహార సంస్థ చెబుతోంది. రాగులు, జొన్నలు, వరి, గోధుమ, వంటి ధాన్యాన్ని కూడా ఎక్కువగా తీసుకోవాలి. మరీ ప్రత్యేకంగా కొవ్వులు, చక్కెర, ఉప్పు వాడకాన్ని చాలా తక్కువగా వాడటం ఉత్తమం. 50 శాతం కేలరీలు అందిస్తున్న పంటలు ఎనిమిది రకాలు ఉన్నాయి. బార్లీ, బీన్స్, వేరుశనగ, మొక్కజొన్న, వరి, జొన్న, గోధుమలు వీలైనంత ఎక్కువగా ఆహారంలోభాగం చేసుకోవాలి. బయట లభించే ఆహారాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఫాస్ట్‌ఫుడ్ అసలు తినకపోవడం చాలామంచిది. చిన్నారులకు కనీసం 9 నెలలవరకు తల్లి పాలు ఇవ్వాలి. పుట్టగానే డబ్బాపాలను అలవాటు చేస్తే అప్పటి




నుంచే వారిలో పోషకాహార లోపం తలెత్తే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. పోషకాహారం తీసుకోవడంతోపాటు తగినంత వ్యాయామం చేయడం కూడా చాలా అవసరం. మన భూమి మీద మనిషి తినగలిగే మొక్కల జాతుల సంఖ్య దాదాపు 30 వేలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 852 మిలియన్ల మంది దీర్ఘకాలంగా అతి పేదరికం కారణంగా ఆకలితో అలమటిస్తున్నారు. ఈ సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉంది. అందుకు కారణాలు అనేకం. విపరీతమైన జనాభా పెరుగుదల, వాతావరణ మార్పు, ఆహార ధాన్యాలను జీవ ఇంధనాల కోసం ఉపయోగించడం, మౌలిక ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గించి లాభదాయకమైన వాణిజ్య పంటలవైపు మొగ్గుచూపడం, ఇలా ఎన్నో కారణాలు. వీటి పర్యవసానంగా ఆహార ధాన్యాల ధరలు అందుబాటులోకి లేనంతగా పెరగడం మరో సమస్య. ప్రపంచ జనాభాలో దాదాపు సగం పట్టణాలు, నగరాల్లో జీవిస్తున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో 70శాతం కంటే ఎక్కువ మంది పల్లెల్లో నివసిస్తున్నారు. అయినా అనేక కారణాల వల్ల వ్యవసాయం కుంటుపడింది. ఆఫ్రికాలో కొన్ని దేశాలలో కరవు నిత్యం తాండవిస్తూనే ఉంది. ఆసియాలో దాదాపు 60 శాతం జనాభా పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. అదే ఆఫ్రికాలో ఆ శాతం 75దాటింది. దాదాపు 22దేశాలలో (వాటిలో 16 ఆఫ్రికాలోనే) పోషకాహార లోపం35శాతం దాటిందని తేలింది. భారతావనిలో విస్తారమైన కోట్లాది ఎకరాల భూములుండి, లక్షలాది ఎకరాల పంట భూములలో పప్పుధాన్యాలు, తదితర ఆహార ధాన్యాలతో విలసిల్లింది. ఆహార ధాన్యాల ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిచిన మనదేశం స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా, పాలకుల పేదరిక నిర్మూలనా పథకాలు లక్షలకోట్ల పంచవర్ష ప్రణాళికలు ఈ ఏడు దశాబ్దాల్లో పేదరికం ఆకలి తీర్చలేదు. పేదలు దరిద్రులుగా, ధనికులు బిలియనీర్లు, ట్రిలియనీర్లు కావడానికి ఉపయోగపడ్డాయి తప్ప సగటు మనిషి ఆకలి తీర్చడంలో విఫలమయ్యాయి. దేశస్థూల జాతీయ ఆదాయం చూపి చంకలు గుద్దుకుంటున్న పాలకులు జాతీయాదాయంతో పాటు జాతులకు ఆహార భద్రత కల్పించడంలో విఫలమయ్యారు. దీనికి ఉదాహరణ పనికి ఆహార పథకంలో అవినీతి, పేదలకిచ్చే సబ్సిడీ ఆహార భద్రత కార్డుల్లో అవినీతి, ఆహార అవసరాలు తీర్చుట గురించి అవకాశం కల్పించినా రైస్‌మిల్లర్ల మాయాజాలం వెరసి అవినీతి ఎందెందు వెతికినా అందందు కలదన్నట్టు అవినీతి బీజాలు మహావృక్షాలై పాలకుల ప్రజాస్వామ్యవ్యవస్థను వెక్కిరిస్తున్నాయి. వ్యవసాయ రంగానికి ఒక సమగ్ర విధానమంటూ లేకపోవడంతో వ్యవసాయాన్ని సమాధిచేసి, ఉన్న వ్యవసాయంలో వాణిజ్యపంటలను ప్రోత్సహించింది. ప్రపంచ వేదికల్లో గొప్పలకు పోయే మన పాలకులు ఏలికలు వాస్తవ పునాదులపై నిలబడి, మాటల్లోకాకుండా ఆచరణతోకూడిన ఆహార భద్రత పరిష్కారానికి పూనుకోవాలి. అదే జాతి ప్రయోజనాలకు శ్రేయస్కారం. ●

# కౌలు రైతులను ఆదుకునేదెవరు?

మోటె చిరంజీవి

యేడాది యాసంగి సేద్యం రైతులను నట్టేట ముంచింది. పెరిగిన సాగు వ్యయాన్ని భరించి అప్పులు తెచ్చి మరీ ఎలాగోలాగా పంటలనుసాగు చేసిన రైతులు ప్రకృతి ప్రకోపంతో కుదేలైపోతున్నారు. ఈ సీజన్‌లో వరుసగా మూడోసారి వడగళ్లు కురవడంతో రైతులు కోలుకోలేని ఆర్థిక అప్పుల ఊబిలో కూరుకుపోయారు. మూడుసార్లు కురిసిన అకాల వర్షాలు, వడగళ్ల వానలతో రైతుల పంటలన్నీ నాశనమయ్యాయి. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల్లో వడగళ్ల వానలు ఊహకందని నష్టాన్ని మిగిల్చాయి. 27వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందంటే అకాల వర్షాల బీభత్సం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక ఖమ్మం జిల్లాలో 20వేల ఎకరాలకుపైగా, జనగామ జిల్లాలో 21వేల ఎకరాల్లో, మెదక్ జిల్లాలో 15వేల ఎకరాల్లో ఇలా మొత్తంగా మూడు రోజుల్లో కురిసిన అకాల వర్షాలకు దాదాపు ఆరు లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అంచనా. గత నెలలో కురిసిన వర్షాల ధాటికి రాష్ట్రవ్యాప్తంగా 72వేల ఎకరాల్లో వరిపంటకు నష్టం జరగ్గా, ఆ తర్వాత పదిహేను రోజుల వ్యవధిలోనే మరోసారి కురిసిన వడగళ్ల వానకు ఒక లక్షా 50వేల ఎకరాల్లో వివిధ పంటలు ధ్వంసమయ్యాయి. ఇటీవల కురిసిన వర్షాలకు దాదాపు ఐదులక్షలా 50వేల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. ముఖ్యంగా వరి సాగు చేసిన రైతులకు కన్నీరే మిగిలింది. ఈ యేడాది యాసంగిలో తెలంగాణ రికార్డు స్థాయిలో 54 లక్షలపై చిలుకు ఎకరాల్లో వరి సాగయింది. అయితే అకాల వర్షాలు, ఈదురుగాలులు, వడగళ్ల వానలతో చేతికందిన వరిపంట నేలపాలైంది. వరి ధాన్యం గలలు వినిపించాల్సిన చోట రైతుల కన్నీటి కడగండ్లు వినిపిస్తున్నాయి. పలు జిల్లాల్లో కోతకు వచ్చిన వరి పైరు వడగళ్ల వానలకు పూర్తిగా దెబ్బతింది. చివరకు కొనుగోలు కేంద్రాలకు తరలించిన ధాన్యం ప్రభుత్వం కొనేలోపే వర్షార్పణం కావడంతో రైతుల కళ్లలో కన్నీరు ప్రవహిస్తోంది. వరికోత దశలో అకాల వర్షాలు, వడగళ్లు పడుతుండడంతో వరి కంకులు రాలిపోయి ఉత్త గడ్డే మిగిలిందని రైతులు వాపోతున్నారు. కళ్లముందే పంట వడగళ్ల వానకు ధ్వంసమవుతున్నా చూస్తూ ఊరుకోవడం తప్ప ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలోకి కూరుకుపోయామని రైతులు కన్నీటి పర్యంతరమవుతున్నారు. అకాల వర్షాలకు రాష్ట్రంలో కౌలు రైతుల కష్టాలు అన్నీఇన్నీ కావు.



యేటేటా పంటసాగు కయ్యే పెట్టుబడులు పెరగడంతోపాటు భూమి కౌలుధర కూడా యేటా పెంచుతుండడంతో వారికి కష్టాలే మిగులుతున్నాయి. ఇది చాలదన్నట్లు అకాల వర్షాలకు వేలాది రూపాయలు కౌలు చెల్లించి, లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంటలు కూడా దెబ్బతినడంతో వారు నిలువునా అప్పుల ఊబిలో కూరుకుపోయారు. కొన్ని గ్రామాల్లో ఎకరాలకు రూ.25వేలు చెల్లించి మరీ భూములను కౌలుకు తీసుకున్న రైతులకు వడగళ్ల వాన కారణంగా కనీసం కౌలు చెల్లించలేని పరిస్థితులు నెలకొన్నాయి. పంట నష్టపరిహారం చెల్లిస్తామని ప్రభుత్వం చెబుతున్నా కౌలు రైతులకు చెల్లించే విషయంలో ఇప్పటివరకు ఎలాంటి మార్గదర్శకాలు విడుదల చేయకపోవడంతో అప్పులు ఎలా తీర్చాలో తెలియడం లేదని రైతులు వాపోతున్నారు. రైతులను అకాల వర్షాలు కలవరపెడుతున్నాయి. నెలరోజుల వ్యవధిలోనే మూడుసార్లు కురిసిన వడగళ్ల, అకాల వర్షాలు, ఈదురుగాలుల వల్ల వేలాది ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. అకాల వర్షాలు రైతులను నీడలా వెంటాడాయి. ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు కోతకు వచ్చిన దశలో వర్షాలు రైతుల పుట్టి ముంచుతున్నాయి. చేతికందిన పంట నేలపాలవుతుంటే రైతుల కన్నీళ్ల పర్యంతరం అవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కురిసిన అకాల వర్షాలు, వడగళ్ల వాన ప్రభావంతో యాసంగి పంటలకు భారీ నష్టం వాటిల్లింది. అన్నదాతలు ఊహించని విధంగా కష్టాల్లో పడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా అకాల వర్షాల ప్రభావంతో చేతికి రావలసిన మొక్కజొన్న పంట, వరి, శనగ తీవ్రంగా దెబ్బతినగా, ఉద్యానవన పంటలకు తీవ్ర నష్టం జరిగింది. ముఖ్యంగా మామిడి రైతన్న కన్నీటి పర్యంతమయ్యాడు. మూడుసార్లు కురిసిన వర్షాల వల్ల పలు జిల్లాల్లో వేలాది ఎకరాల్లో వరి, మొక్కజొన్న, మామిడి కూరగాయలు ఇతర పంటలు దెబ్బతిన్నాయి. దీంతో కోట్ల రూపాయల దిగుబడులను రైతులు కోల్పోయారు. కనీసం పంట పెట్టుబడులు కూడా దక్కకుండా పోయాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు కొన్ని లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్టుగా అంచనా వేశారు. తెలంగాణ రాష్ట్రంలో 12 నుంచి 13 లక్షల టన్నుల వరకు మామిడి దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేస్తే అకాల వర్షాల ప్రభావంతో సగం కంటే తక్కువకు మామిడి దిగుబడి పడిపోయే అవకాశం ఉందని ప్రస్తుతం తెలుస్తుంది. ఇదిలావుంటే కూరగాయల, పంటలు సైతం తీవ్రంగా నష్టపోయిన పరిస్థితి ఏర్పడింది. అకాల వర్షాలతో రైతులు ఇబ్బందిపడుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం సహాయం అందించడం మరిచి ప్రభుత్వంపైన విమర్శలు గుప్పిస్తుంది. ప్రతిపక్షాలు సూచనలు చేయాలి గాని డిమాండ్ చేయకూడదని అంటున్నారు విశ్లేషకులు. రైతులను ఆదుకునే విధంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. తక్షణ ఆర్థికసహాయం అందించాలి. ●

# లెఫ్టినెంట్ గవర్నర్‌లకు నేరుగా నియమించే అధికారాలు లేవు

## సుప్రీంకు చేరిన ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ వివాదం



**న్యూఢిల్లీ, మే 17:** ఢిల్లీ పుర పాలక సంస్థలో లెఫ్టినెంట్ గవర్నర్ నామినేట్ సభ్యులను నియమించడం అంటే ప్రజా స్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని విస్మరించడమేనని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఈ నామినేషన్ల కేంద్రానికి ఎంతో కీలకంగా మారడాన్ని కూడా సుప్రీం బెంచ్ ఆశ్చర్యం వ్యక్తంచేసింది. జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహా, జెబి పార్డీవాలాలతోకూడిన బెంచ్ ఢిల్లీప్రభుత్వం దాఖలుచేసి పిటిషన్ విచారణపై తీర్పును రిజర్వులో ఉంచింది. లెఫ్టినెంట్ గవర్నర్‌కు మున్సిపల్‌కౌన్సిల్‌లో పెద్దల నియామకానికి అధికారాలపై ఢిల్లీప్రభుత్వం ఈ పిటిషన్ దాఖలుచేసింది. మున్సిపల్ కార్పొరేషన్‌లో 250 మంది ఎన్నికైన కార్పొరేటర్లు ఉంటే 10 మంది నామినేటెడ్ సభ్యులు కూడా ఉంటారు. గత ఏడాది డిసెంబరులోనే ఆమ్ ఆద్మీపార్టీ బిజెపిని మున్సిపల్ఎన్నికల్లోకూడా ఓడించింది. మొత్తం 134 వార్డులను గెలుచుకుంది. ఎంసిడిలో 15 ఏళ్లపాటు పాలన కొనసాగించిన బిజెపికి చెక్‌పెట్టి మెజార్టీస్థానాలు దక్కించుకుంది. బిజెపి 104స్థానాలతో గెలిచింది. కాంగ్రెస్ పార్టీ మూడోస్థానంలో నిలిచి ఏడు స్థానాలు మాత్రమే గెలిచింది. ప్రత్యేక ప్రతినిధులుగా 12 మందిని ఎంసిడిలో నియమించడం కేంద్రానికి అంత ప్రత్యేకత ఏమిటని సుప్రీంప్రశ్నించింది. లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఈ అధికారాలివ్వడం ఎన్నికైన ప్రజాప్రభుత్వాలను విస్మరించడమేనని బెంచ్ వెల్లడించింది. అదనపు సొలిసిటర్ జనరల్ సంజయ్‌జైన్ ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తరపున వాదనలు వినిపించారు. జిఎన్‌సిటిడి చట్టంలోని69వ సవరణ నోటిపై అయిందని, దీనిప్రకారమే ఎల్జీకి అధికారాలంఉటాయని చెప్పారు. అయితే తాజాగా తెచ్చినసవరణలు ఢిల్లీసుపరిపాలనను దెబ్బతీస్తాయన్నారు. 1991 నాటి చట్టానికి తెచ్చిన 69వ సవరణ ప్రకారంచూస్తే ఢిల్లీని కేంద్ర రాజధాని ప్రాదేశిక ప్రాంతంగా మార్చినట్లు తెలుస్తోంది. లెఫ్టినెంట్ గవర్నర్‌కు కొన్ని అధికారాలు దఖలుపరిచారని, మరికొన్నింటిని రాష్ట్రప్రభుత్వానికి దఖలు పరిచారని సంజయ్‌జైన్ వివరించారు.సీనియర్ న్యాయవాది అభిషేక్‌సింఘ్వి ఢిల్లీ ప్రభుత్వం తరపున వాదనలు వినిపించారు. ఎలాంటి ప్రత్యేక అధికారాలను కూడా గడచిన 30 ఏళ్లుగా రాష్ట్రప్రభుత్వానికి దఖలుపరచలేదని, లెఫ్టినెంట్ గవర్నర్‌లు నగరపాలిక సూచనలు సిఫారసుల ప్రకారమే ప్రత్యేప్రతినిధులను నామినేట్‌చేయాలిస ఉంటుందని వివరించారు. లెఫ్టినెంట్ గవర్నర్లు సొంతంగా ప్రత్యేక్ర పతినిధులను నియమించే అధికారాలు లేవని సింఘ్వి వాదించారు. 12 జోటన్లు ఉన్నాయని, 12 వార్డుకమిటీలున్నాయని, ఈప్రత్యేకప్రతినిధులను ఏ కమిటీలో అయినా నియమించవచ్చని 30 ఏళ్లలో తొలిసారి లెఫ్టినెంట్ గవర్నర్ నేరుగా ఈసభ్యులను ఎంసిడికి నియమించారని ఆప్ ప్రభుత్వం వాదించింది. ప్రజాస్వామ్య ప్రభుత్వాలను నిర్వీర్యం చేసేవిధంగా లెఫ్టినెంట్ వర్నర్ నియామకాలున్నాయని వాదించింది. భూమి పోలీస్ శాంతిభద్రతలు మినహా మిగిలిన అన్నింటిలోను ఢిల్లీప్రభుత్వానికే హక్కులు అధికారాలుంటాయని సుప్రీం ఇప్పటికే స్పష్టంచేసింది. ఈప్రకారం మంత్రి మండలి సిఫారసులు ఆధారంగానే ఎంసిడికి సభ్యులనునియమించాలని, మున్సిపల్ చట్టంలోని సెక్షన్లను ఉదహరిస్తూ వాదనలు వినిపించారు.

# వచ్చే ఐదేళ్లలో మరింత వేడెక్కనున్న వాతావరణం



**జెనీవా, మే 17:** ప్రపంచవ్యాప్తంగా రానున్న ఐదేళ్లు మరింతగా ఉష్ణోగ్రతలు పెరుగుతాయని ఐక్యరాజ్యసమితి హెచ్చరించింది. ప్రపంచ సగటు ఉష్ణోగ్రత 1850నుంచి 1900 సంవత్సరం సగటుకంటే 1.15 సెంటిగ్రేడ్ అధికంగా ఉంటుందని హెచ్చరించింది. పారిస్ సదస్సు ఒప్పందాల్లో నిర్దేశించిన ప్రతి ష్టాత్మక లక్ష్యంఅధిగమించి నమోదవుతాయని సమితి హెచ్చరించింది. వచ్చే ఐదేళ్లలో మూడింట రెండొంతుల స్థాయి లో ఉష్ణోగ్రతలుపెరుగుతాయని ప్రపంచ వాతావరణసంస్థ వెల్లడించింది. 2015 నుంచి 2022 మధ్య ఇప్పటివరకూ నమోదయిన అత్యంత వేడిమి కలిగిన ఎనిమిదేళ్లు గడిచాయని, రానున్న కాలంలో వాతావరణంలో వచ్చే మార్పులకొద్దీ వేగవంతమైన ఉష్ణోగ్రతలు మరింతపెరుగుతాయని అంచనావేసింది. 2023:2027 సంవత్సరాల మధ్య కనీసం ఒక సంవత్సరానికి పారిశ్రామిక పూర్వస్థాయిలకంటే వార్షిక ప్రపంచ ఉపరితల ఉష్ణోగ్రతలు 1.5 సెంటీగ్రేడ్ కంటే ఎక్కువ ఉంటాయని, ప్రతి ఐదేళ్లకు 1.1 సెంటిగ్రేడ్‌నుంచి 1.8 సెంటీగ్రేడ్ వరకూ ఉంటుందని వివరించింది. ప్రపంచ వాతావరణసంస్థ చీఫ్ పెట్టేరి తాలాస్ మాట్లాడుతూ పెరుగుతున్న ఫ్రీక్వెన్సీ ఆధారంగానే ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉంటుందన్నారు. రాబోయే నెలల్లో వేడెక్కుతున్న ఎల్‌నినో అభివృద్ధిచెందుతుందని అంచనా వేసారు. మానవ ప్రేరేపిత వాతా వరణ మార్పులతోకలిసి ప్రపంచ ఉష్ణోగ్రతల్లో మార్పులు నెలకొంటాయని వివరించింది. ఆరోగ్యం, ఆహారభద్రత, నీటినిర్వహణ, పర్యావరణ పరంగా విస్తృత పరిణామాలకు దారి తీస్తుందని, ఇందుకు ప్రపంచ మానవాళి సిద్ధంగా ఉండాలని సమితి పరిధిలోని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. జూలై నెలాఖరునాటికి ఎల్‌నినో అభివృద్ధిచెందే అవకాశాలు 60శాతం ఉన్నాయి. సెప్టెం బరు చివరినాటికి 80శాతంగా ఉంటా యని సంస్థ చీఫ్ వివరించారు. ఎల్‌నినో అభివృద్ధిచెందిన తర్వాత సంవత్సరంలో ప్రపంచ ఉష్ణోగ్రతలను పెంచుతుందని, 2024సంవత్సరంలో కూడా సంభావ్యత ఎక్కువ ఉంటుందన్నారు. వాస్తవానికి 1960 నుండి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. 2015నుంచే కనీసం 1.5 సెంటిగ్రేడ్ చొప్పున పెరుగుతున్నట్లు ప్రపంచ వాతావరణసంస్థ హెచ్చరించింది. బ్రిటన్ వాతావరణ కేంద్రం పదేళ్ల వాతావరణపరిస్థితుల అంచనాలపై అధ్యయనంచేసి సమితికి నివేదికలు ఇస్తుంది. 2023 నుంచి 2027 మధ్య ఒక సంవత్సరం 1.5 డిగ్రీల సెంటిగ్రేడ్‌ను దాటిపోతుందని, అలాస్కా, దక్షిణాఫ్రికా, దక్షిణాసియా, ఆస్ట్రేలియాలోని కొన్ని ప్రాంతాలుమినహా సుమారు అన్ని ప్రాంతాల్లో 2023లో ఉష్ణోగ్రతలు 1991నుంచి 2020 సగటుకంటే ఎక్కువ ఉండే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం ప్రకటించింది.

అయితే దక్షిణ పసి ఫిక్ మహాసముద్రం పరిధిలోని కొన్ని ప్రాంతాలు సాధారణ సగటుకంటే మరింత చల్లగా మారే అవకాశం ఉందని ఐక్యరాజ్య సమితిపరిదిలోని ప్రపంచ వాతావరణ కేంద్రం ప్రకటించింది.

# డికె శివకుమార్‌కు సుప్రీంకోర్టులో ఊరట

**బెంగళూరు, మే 17:** ముఖ్యమంత్రి రేసులో ఉన్న కాంగ్రెస్ పార్టీ కర్ణాటక అధ్యక్షుడు డికె శివకుమార్‌కు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ముఖ్యమంత్రిగా శివకుమార్, సిద్ధరామయ్యలలో ఎవరికి ఎంపిక చేయాలనే అంశంపై అధిష్టానం చర్చోచర్చలు జరుపుతున్న సమయంలో డికెకు ఊరట లభించింది. ఆయనపై ఉన్న అక్రమాస్తులకు సంబంధించిన కేసులో డికెకు సుప్రీంకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. ఆయనపై ఉన్న అక్రమాస్తులకు సంబంధించిన కేసులో డికెకు సుప్రీంకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది.



ఆయనపై దర్యాప్తుకు సంబంధించి మధ్యంత స్టే ఇస్తూ కర్ణాటక హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సిబిఐ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్‌పై విచారణను జులై 14వ తేదీకి సుప్రీం వాయిదా వేసింది. జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ సంజయ్ కారోల్‌లతో కూడిన ధర్మాసనం ఈ రోజు దీనిపై విచారణ చేపట్టింది. డికె శివకుమార్ తరఫున అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. మే 23న ఇందుకు సంబంధించిన కేసు హైకోర్టు ముందుకు రానున్నట్లు చెప్పారు. దీంతో సిబిఐ వేసిన పిటిషన్‌ను వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. శివకుమార్‌పై సిబిఐ ప్రొసీడింగ్స్ మీద ఫిబ్రవరి 10న కర్ణాటక హైకోర్టు స్టే విధించింది. 2017లో శివకుమార్ ఆస్తులపై ఐటి దాడులు జరిగాయి. ఈ కేసుకు సంబంధించి ఇడి దర్యాప్తును ప్రారంభించింది. ఇడి దర్యాప్తు అనంతరం ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు సిబిఐ రాష్ట్ర ప్రభుత్వం అనుమతిని కోరింది. సెప్టెంబర్ 25,2019న అనుమతి లభించడంతో అక్టోబర్ 3, 2020న శివకుమార్‌పై సిబిఐ అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసింది. ఈ కేసు 2020 నాటిదిఅని, అయితే అసెంబ్లీ ఎన్నికలకు ముందు సిబిఐ తనకు పదే పదే నోటీసులు జారీ చేయడం ద్వారా తనను మానసిక ఒత్తిడికి గురి చేస్తోందని డికె శివకుమార్ ఎన్నికలకు కొన్ని నెలల ముందు హైకోర్టును ఆశ్రయించారు. ఫిబ్రవరి 10న స్టే ఇచ్చిన కోర్టు ఆ తర్వాత పలుమార్లు పొడిగించింది. దీంతో సిబిఐ దీనిని సుప్రీంకోర్టులో సవాల్ చేసింది.



# పార్లమెంటు ఎన్నికలకు సిద్ధం అవుతున్న ఐరోపా కూటమి

**బ్రస్సెల్స్, మే 17:** 40 మిలియన్ల యూరోపియన్ ఓటర్లు ఇకపై ఐదేళ్ల కాలానికి కొత్త యూరోపియన్ పార్లమెంటు ప్రతినిధులను ఎన్నుకునేందుకు రంగం సిద్ధంచేసారు. వచ్చే ఏడాది జూన్ ఆరవ తేదీ, తొమ్మిదవ తేదీలమధ్య ఇయు అధ్యక్ష ఎన్నికలు ఉంటాయని బుధవారం ప్రకటించారు. ఐరోపా కూటమిలోని 27 సభ్యదేశాలనుంచి యూరోపియన్ పార్లమెంటుకు 700 మంది సభ్యులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. యూరోపియన్ చట్టాలకు అనుగుణంగా ఈపార్లమెంటు కొనసాగుతుంది. స్ట్రాస్‌బర్గ్ కేంద్రంగా ఈపార్లమెంటు పనిచేస్తుంది. ఈ ఎన్నికలనంతరం యూరోపియన్ కమిషన్‌కు అధ్యక్షుడిని కూడా నియమిస్తారు. ప్రస్తుత ప్రెసిడెంట్ ఉర్సుల వాండర్‌లేయెన్ రెండోసారి కూడా ఆమెకొనసాగేందుకు ఆసక్తితో ఉన్నట్లు ఎక్కడా బహిరంగ వ్యాఖ్యలుచేయలేదు. కూటమిలో ప్రధానంగా ఉన్న వామపక్ష పార్లమెంటు సభ్యులు కీలకంగా ఉన్నందున వాండర్సెన్‌కు రెండోసారి రావాలనుకుంటే సాధ్యమవుతుందన్న అంచనాలున్నాయి. గత ఎన్నికలు 2019లో మే 23వ తేదీ 26వ తేదీలమధ్య జరిగాయి. కూటమి దేశాల ఆమోదానుసారం ఎన్నికల తేదీలునిర్ణయిస్తారు. నెదర్లాండ్స్‌లో గురువారం, మాల్టాలో శనివారం, ఫ్రాన్స్‌లో ఆదివారం ఇలా విభిన్న తేదీల్లో ఈ ఎన్నికలు జరుగుతాయి. కొన్ని దేశాలు బెల్జియం వంటి దేశాల్లో సార్వత్రిక ఎన్నికలు కూడా అదేరోజు జరుగుతాయి. బ్రిటన్‌దేశం ప్రాతినిధ్యం లేకుండా మొట్టమొదటిసారి 2024లో యూరోపియన్ యూనియన్ ఎన్నికలు జరుగుతున్నాయి. 2020లోనే బ్రెగ్జిట్‌పరంగా బ్రిటన్ కూటమినుంచి వైదొలిగిన సంగతి తెలిసిందే.

# రైతులకు బిగ్ షాక్ - ఎరువులపై సబ్సిడీ తగ్గించే దిశగా సర్కార్ యోచన!

**న్యూఢిల్లీ,మే17:** ఈ యేడాది భారతదేశంలో రుతుపవనాలు రావడంలో 4 రోజులు ఆలస్యం అవుతుందని వార్తలు వస్తున్నాయి. వ్యవసాయ రంగానికి ఇది నిజంగా చేదు వార్త కాగా, మరో బిగ్ షాకింగ్ న్యూస్ సిద్ధంగా అవుతుంది. రైతులపై ఎరువుల ధరల భారం పడనుంది. కేంద్ర కేబినెట్ మీటింగ్‌లో ఎరువులపై సబ్సిడీని తగ్గించాలని నిర్ణయించారు. ఈ యేడాది భారత దేశంలో రుతుపవనాలు రావడంలో 4 రోజులు ఆలస్యం అవుతుందని వార్తలు వస్తున్నాయి. వ్యవసాయ రంగానికి ఇది నిజంగా చేదు వార్త కాగా, మరో బిగ్ షాకింగ్ న్యూస్ సిద్ధంగా అవుతుంది. అవును రైతులపై ఎరువుల ధరల భారం పడనుంది. బుధవారం జరిగిన కేంద్ర కేబినెట్ మీటింగ్‌లో ఎరువులపై సబ్సిడీని తగ్గించాలని నిర్ణయించారు. దాంతో రానున్న రోజుల్లో ఎరువుల ధరలు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. ఈ క్యాబినెట్ మీటింగ్‌లో ఎరువులపై సబ్సిడీ తగ్గించాలని నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. డిఏపి, ఎంఒపి వంటి ఎరువులపై న్యూట్రెండ్ ఆధారిత సబ్సిడీ అందుబాటులో ఉంది. ఇందులో మొత్తం 35.36 శాతం తగ్గించారు. ఎరువులపై సబ్సిడీ కొత్త రేట్లు త్వరలో విడుదల కానున్నాయి. ఎరువులపై కొత్త సబ్సిడీ రేట్ల గురించి ప్రభుత్వ వర్గాల నుంచి అనధికారిక సమాచారం వస్తోంది.



# బిజెపి ఓటమికి 'వన్ ఆన్ వన్' వ్యూహం



## మమతా బెనర్జీతో నితీష్, విపక్ష నేతల భేటీ

**కోల్‌కతా, మే 17:** కర్ణాటకలో కాంగ్రెస్ భారీ విజయాన్ని కైవసం చేసుకోవడంతో ఒక్కసారిగా విపక్షాలన్ని ఏకతాటిపైకి వచ్చి బిజెపిని ఎదుర్కొనేలా పావులు కదిపేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా ఈ పాటికే పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తాను ముందుగానే కాంగ్రెస్‌కి మద్దతిస్తానని ప్రకటించిన సంగతా తెలిసిందే. అయితే ఆ అనూహ్యమైన యూటర్న్ బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌తో జరిగిన సమావేశం అనంతరమే దీదీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు జనతాదళ్ పార్టీ నిర్ణయం తీసుకున్నట్లు జనతాదళ్ పార్టీ సీనియర్‌నాయకుడు కెసి త్యాగి చెప్పారు. ఆయన మమతాకు విపక్షాల మధ్య సమస్యలు పరిష్కారమయ్యేలా ఐక్య సూత్రం వన్‌ఆన్ వన్ వ్యూహం గురించి తెలియజేసిన తర్వాతే ఆమె ఇలా నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. నిజానికి మమత 2024 ఎన్నికలకు ముందు కాంగ్రెసేతర థర్డ్ ఫ్రంట్ ఏర్పాటు చేయాలని అనుకున్నారని చెప్పారు. నితీష్‌తో జరిగిన సమావేశం అనంతరం ఈ వ్యూహానికి సానుకూలంగా స్పందించినట్లు త్యాగి తెలిపారు. ఈ మేరకు మమతా బలమైన పార్టీలన్నీ 2024 ఎన్నికలకు బిజెపిని తమ సొంత గడ్డపై ఎదుర్కొనడం కోసం కలిసి ఉండాలని అన్నారు. నితీష్‌కుమార్ వ్యూహాన్ని అంగీకరిస్తూ ప్రతిపక్ష పార్టీలన్నీ బిజెపికి వ్యతిరేకంగా ఒకరిపై ఒకరు అభ్యర్థులను నిలబెట్టాలనే నిర్ణయానికి వచ్చారు. ప్రతిగా ప్రతిపక్ష పోటీలో ఉన్న జాతీయ పార్టీల్లో 200 స్థానాలను కైవసం చేసుకున్న కాంగ్రెస్ మద్దతివ్వాలని చెప్పారు. అలాగే ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్న చోట బిజెపి పోరాడదు. అందుకు ఉదాహరణ కర్ణాటకలో కాంగ్రెస్ విజయమే. ప్రజలు దౌర్జన్యాలను వ్యతిరేకిస్తున్నారు. ప్రజాస్వామ్య హక్కులు బుల్డోజర్ చేయబడుతున్నాయి అని బెనర్జీ అన్నారు. ఎక్కడైనా బలంగా ఉన్నవారి ప్రాంతంలో వారిని కలిసి పోరాడాలి. ఉదాహరణకు పశ్చిమబెంగాల్‌లో తృణమూల్, ఢిల్లీలో ఆప్, బీహార్‌లో నితీష్‌కుమార్, తేజస్వి యాదవ్ వాళ్లు పోరాడాలి. అలాగే తమిళనాడులో ఎంకెస్టాలిన్ పోరాడాలన్నారు.

బలమైన పార్టీకి మన ప్రాధానత్య ఇవ్వాలి. కాంగ్రెస్‌కు 200 సీట్లు వచ్చి బలంగా ఉంటే పోరాడనివ్వండని, అందుకు మద్దతిస్తాం అని మమతా చెప్పారు. అంతేగాదు మనం బిజెపిని ఓడించి మంచి జరగాలంటే కొన్ని ప్రాంతాలలో మనల్ని మనం త్యాగం చేసుకోక తప్పదని బెనర్జీ అభిప్రాయపడ్డారు.



# హిందూజా చైర్మన్ శ్రీచంద్ పరమానంద్ హిందూజా కన్నుమూత

**లండన్:** హిందూజాగ్రూప్ చైర్మన్, హిందూజా సోదరుల్లో పెద్దసోదరుడు శ్రీచంద్‌పరమానంద్ హిదూజా బుధవారం లండన్‌లో కన్నుమూసారు. గత కొద్దికాలంగా ఆయన వయోభారం సంబంధిత అస్వస్థతకు గురయి చికిత్స పొందుతున్నారు. 87ఏళ్ల హిందూజాకు సోదరులు గోపిచంద్, ప్రకాశ్ అశోక్ సోదరులు హిందూజాగ్రూప్ పారిశ్రామిక సామ్రాజ్యానికి సారధులుగా వ్యవహరిస్తున్నారు. బ్రిటన్ పౌరసత్వంతో ఉన్న హిందూజా సోదరులు అక్కడినుంచే పారిశ్రామిక సామ్రాజ్యం విస్తంఇకు కృషిచేసారు. స్వేఛ్ఛా విపణిలో హిందూజా గ్రూప్‌ను ఆసియా, మధ్యతూర్పు, యూరోప్, అమెరి కాల్లో విస్తరించారు. బ్యాంకింగ్‌రంగంలో ఇండస్ ఇండ్ బ్యాంకును స్థాపించి కొత్తతరం ప్రైవేటు బ్యాంకుల స్థాపనకు నాంది పలికారు. భారత ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో ఎన్ ఆర్ఐలపరంగా హిందూజాగ్రూప్ విశేష కృషిచేసింది. ఎస్‌పిహిందూజాకు షానూ, వినూ అనే ఇద్దరు కుమార్తెలున్నారు. హిందూజాగ్రూపును బ్యాంకింగ్; కెమికల్స్, హెల్త్‌కేర్ రంగాల్లో విస్తరించారు. ప్రపంచ వ్యా ప్తంగా రెండులక్షలమంది ఉద్యోగులు సంస్థల్లో పనిచే స్తు న్నారు. 2022 సండే టైమ్స్ యుకె రిచ్‌లిస్ట్‌లో హిం దూజా కుటుంబం పేరు అగ్రస్థానంలో నిలిచింది. 28 బిలియన్ పౌండ్ల వ్యాపార అధినేతలుగా గుర్తింపు పొందారు.

# డ్రగ్స్ అక్రమ రవాణా.. 3 వారాల్లో ఇద్దరిని ఉరి తీసిన సింగపూర్ ప్రభుత్వం

## గతేడాది 11 మందికి మరణశిక్ష!


**సింగపూర్, మే 17:** మత్తు పదార్థాల అక్రమ రవాణాను సమర్థవంతంగా అడ్డుకునేందుకు సింగపూర్ సర్కార్ పటిష్ట చర్యలు చేపడుతోంది. డ్రగ్స్ ముఠాల ఆటకట్టించి దేశంలో మత్తుపదార్థాలబారి నుంచి కాపాడేందుకు ఎలాంటి శిక్షలకైనా వెనుకాడటం లేదు. తాజాగా డ్రగ్స్ విక్రయిస్తూ దొరికిపోయిన వారికి ఉరిశిక్షను అమలు చేసింది. అయితే గత 3 వారాల్లోనే డ్రగ్స్ విక్రయిస్తూ పట్టుబడి దోషులుగా తేలిన ఇద్దరికీ ఉరి వేసింది. అయితే ఇందులో మొదట ఉరిశిక్ష విధించిన వ్యక్తి భారత్‌కు చెందిన 46 ఏళ్ల తంగరాజు సుప్పయ్య. తంగరాజు సుప్పయ్యకు ఏప్రిల్ 26న మరణదండన విధించింది. 2022 ఇలా మత్తు పదార్థాల అక్రమ రవాణా కేసుల్లో దోషులుగా తేలిన 11 మందికి ఇలా మరణశిక్షను అమలు చేసింది. 2019లో 1.5 కిలోల గంజాయిని అక్రమ రవాణా చేస్తూ 36 ఏళ్ల సింగపూర్‌కు చెందిన వ్యక్తి పట్టుబడ్డాడు. దీంతో ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకున్న సింపూర్ పోలీసులు అతడిని కోర్టులో ప్రవేశపెట్టి అనంతరం జైలులో ఉంచారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి సాక్ష్యాధారాలను కోర్టు సింగపూర్ పోలీసులు సమర్పించగా కోర్టు ఉరిశిక్ష విధించింది. ఈ కేసులో దోషిగా తేలి మరణ దండనకు గురైన వ్యక్తి కుటుంబం విజ్ఞప్తి మేరకు అతని పేరు, వివరాలు వెల్లడించలేదని సింగపూర్ సెంట్రల్ నార్కోటిక్స్ బ్యూరో అధికారులు వెల్లడించారు. ఈ కేసులో దోషిగా తేలిన వ్యక్తికి చట్టప్రకారం అన్ని అవకాశాలు ఇచ్చామని తెలిపారు. ఈ కేసును సమీక్షించి ఉరిశిక్షను నిలిపివేయాలని ఆ వ్యక్తి చేసుకున్న క్షమాభిక్ష పిటిషన్ కొట్టివేయడంతో మరణదండన విధించినట్లు తెలిపారు. సింగపూర్ మత్తుపదార్థాల అక్రమ రవాణాను అడ్డుకుని డ్రగ్స్ రహిత దేశంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందుకోసం పటిష్ట చట్టాలు రూపొందిస్తే డ్రగ్స్ అక్రమ రవాణాను అడ్డుకోవచ్చని భావించారు. 500 గ్రాములకు మించి మత్తు



పదార్థాలు సరఫరాచేసేవారికి ఏకంగా ఉరిశిక్ష విధించాలని అక్కడి ప్రభుత్వం నిర్ణయించింది. ఆ చట్టం ఆధారంగానే వీరికి మరణదండనను అమలు చేశారు. అయితే సింగపూర్‌లో పెరుగుతున్న మరణశిక్షల అమలులో అంతర్గ తంగానే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఆందోళనలు పెరుగు తున్నాయి. దీంతో మరణశిక్షను రద్దు చేయాలని వివిధ సంఘాలు, సంస్థలు డిమాండ్ చేస్తున్నాయి. గతేడాది 11 మందిని ఈ యేడాది ఇప్పటివరకే ఇద్దరికి మరణదండన విధించడంతో సింగపూర్‌తో పాటు అంతర్జాతీయంగా ఈ డిమాండ్లు పెద్ద ఎత్తున వస్తున్నాయి. అయితే గతంలో ఉన్న మరణశిక్షను కొన్నిరోజులు నిలిపివేశారు. అయితే వీటిని మార్చి 2022లో సింగపూర్ ప్రభుత్వం తిరిగి ప్రారంభించింది. అప్పటి నుంచి 13 మంది ఖైదీలకు మరణశిక్ష విధించడంతో మరోసారి వీటిని రద్దు చేయాలన్న డిమాండ్లు తెరపైకి వస్తున్నాయి.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1019, మృతులు ఇద్దరు దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,83,152

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే17:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1019 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,83,152కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,39,965మంది కోలుకోగా 11,393మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,794చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.79 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,68,496కి చేరగా, 80,19, 249మంది వరకు కోలుకున్నారు.1,48,545మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,04,004కి చేరింది. అందులో 68,28,626మంది కోలుకున్నారు.71,902మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,87,890కి చేరింది.అందులో 40,47,253మంది కోలుకున్నారు.40,353మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితులు 36,10,334కి చేరింది. 35,71,938మంది కోలుకున్నారు. 38,076మంది మరణించారు.



# బైడెన్‌కు సీలింగ్ భయం క్వాడ్ దేశాధినేతల సదస్సు రద్దు

**వాషింగ్టన్, మే 17:** ఆస్ట్రేలియా వేదికగా వచ్చే వారం జరగబోయే క్వాడ్ సదస్సు రద్దయ్యింది. అగ్రరాజ్యంలో నెలకొన్న అత్యవసర పరిస్థితుల కారణంగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సిడ్నీ పర్యటనకు రావట్లేదు. దీంతో క్వాడ్ దేశాధినేతల సదస్సును రద్దు చేస్తున్నట్లు ఆసీస్ ప్రధాని ఆంథోనీ అల్బనీస్ వెల్లడించారు. అమెరికాకు డెట్ సీలింగ్ సమస్య వెంటాడుతోంది. డెట్ సీలింగ్‌కు చట్టసభ ఆమోదం లభించకపోతే అగ్రరాజ్యం దివాలా తీసే ప్రమాదముంది. దీంతో ఈ అంశంపై జో బైడెన్ ప్రతిపక్ష రిపబ్లికన్ పార్టీతో చర్చలు జరిపేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలోనే ఈ వారాంతంలో మొదలయ్యే తన ఆసియా పర్యటనను బైడెన్ కుదించుకున్నారు. జపాన్‌లో జరిగే జీ-7 సదస్సుకు హాజరుకానున్న బైడెన్, ఆ తర్వాత వెళ్లాల్సిన ఆస్ట్రేలియా, పపువా న్యూ గినియా పర్యటనను వాయిదా వేసుకున్నారు. ఈ విషయాన్ని ఆసీస్ ప్రధాని అల్బనీస్‌కు అమెరికా అధ్యక్షుడు ఫోన్లో సమాచారమిచ్చారు. అయితే మే 19-21 తేదీల్లో జపాన్‌లోని హిరోషిమా వేదికగా జీ-7 సదస్సు జరగనుంది. ఆ తర్వాత 22 నుంచి 24 వరకు సిడ్నీలో క్వాడ్ సదస్సు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అయితే బైడెన్ తన పర్యటనను వాయిదా వేసుకోవడంతో క్వాడ్ సదస్సును రద్దు చేస్తున్నట్లు ఆసీస్ ప్రధాని అల్బనీస్ వెల్లడించారు. వచ్చే వారం క్వాడ్ సదస్సు జరగట్లేదు. ఈ వారాంతంలో జరిగే జీ-7 సదస్సులోనే క్వాడ్ దేశాధినేతలు భేటీ అవుతారు. అయినప్పటికీ భారత్, జపాన్ ప్రధానులు మోడీ, కిషిదాను మేం మా దేశానికి సాదరంగా ఆహ్వానిస్తున్నాం. దీని గురించి వారితో చర్చిస్తున్నాం. పర్యటనపై భారత్, జపాన్ ప్రధానుల నుంచి ఇంకా అధికారిక స్పందన రాలేదు అని అల్బనీస్ వెల్లడించారు. అయితే తన ఆసీస్ పర్యటనను రద్దు చేసుకున్న బైడెన్, అల్బనీస్‌ను అమెరికాకు రావాలని ఆహ్వా నించారు. భారత ప్రధాని నరేంద్రమోడీ కూడా వచ్చే నెలలో అమెరికాలో పర్యటించనున్నారు. జూన్ 22న మోడీకి బైడెన్ శ్వేతసౌధంలో ఆతిథ్యం ఇవ్వనున్నారు. ఇక జపాన్‌లో జరిగే జీ-7 సదస్సుకు కూడా మోడీ హాజరుకానున్నారు. ఆ సదస్సులో భాగంగా మోడీ, బైడెన్ ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొననున్నారు.

# గూఢచర్యం ఉపగ్రహ పనితీరును వీక్షించిన కిమ్‌జాంగ్ ఉన్



**సియోల్, మే 17:** ఉత్తరకొరియా అధినేత కిమ్‌జాంగ్ ఉన్ దేశంలో మొట్టమొదటి మిలిటరీ నిఘా ఉపగ్రహపనితీరునుపరిశీలించారు. అంతేకాకుండా ఈ ఉపగ్రహంతో భవిష్యత్‌ప్రణాళికలతో ముందుకు పోవాలని కూడా ఆదేశించారు. ముందురోజు ఈ ఉపగ్రహాన్ని వీక్షించినట్లు కొరియా కేంద్ర వార్తాసంస్థ కెసిఎన్ఎ వెల్లడించింది. నెలరోజుల క్రితం కిమ్ ఈ శాటిలైట్ నిర్మాణాన్ని కూడా పరిశీలించారు. ఈ నిఘా ఉపగ్రహం ప్రయోగించేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. గతనెల 18వ తేదీ ఇందుకు సంబంధించిన సమాచారం లీక్ అయింది. ఉత్తరకొరియా ఇప్పటికే శిలాజింధనంతోకూడిన ఖండాంతర బాలిస్టిక్‌క్షిపణిని పరీక్షించిందన్న సమాచారంకూడా వెలువడటంతో దక్షిణకొరియా మరింతగా అప్రమత్తం అయింది. నిషేధిత ఆయు ప్రయోగాల్లో మళ్లీ కిమ్‌జాంగ్ ఈ పరీక్షలతో వెలుగులోకి వచ్చారు. గగనతల వాతావరణపరీక్షలు, సాధారణ తనిఖీల అనంతరం వాటిని ప్రయోగించే సామర్థ్యం వివరాలను ఇతర శాస్త్రవేత్తలతోకలిసి పరిశీలించినట్లు కెసిఎన్ఎ వెల్లడించింది. అమెరికా, దక్షిణకొరియాలు ఉద్రిక్తతలను పెంచేవిధంగా వ్యవహరిస్తున్నాయని, ఆత్మరక్షణకోసం తమ దేశం ఎప్పటికీ సంసిద్ధంగానే ఉంటుందని పేర్కొన్నారు. ఈనిఘా ఉపగ్రహం భవిష్యత్ కార్యాచరణకుసైతం కిమ్‌గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తేలింది. గత ఏడాది డిసెంబరులోనే కిమ్ ఈ గూఢచర్యం ఉపగ్రహ నిర్మాణానికి ఆదేశాలు జారీచేసారు. ఈ ఏడాది ఏప్రిల్‌నాటికే పూర్తి అవుతుందని కూడా ప్రకటించారు. ఇపుడు నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ ఉపగ్రహ పనితీరును కూడా తన కుమార్తెతోకలిసి పరిశీలించారు. అయితే ఈ ఉపగ్రహం తీసిన ఛాయాచిత్రాలు నలుపుతెలుపు రంగుల్లో ఉన్నాయని, అందునా స్పష్టత లేదని దక్షిణకొరియా విమర్శించింది.

# ప్రపంచ దేశాల్లో 68.85 కోట్లకు పెరిగిన వైరస్ బాధితులు 68.75 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, మే 17:** ప్రపంచదేశాల్లో కరోనా వైరస్ ఉధృతి ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. రోజురోజుకూ కొత్తకేసులు పెరుగుతుండటం పౌరులకు ఆందోళన పెంచుతోంది. ప్రపంచ వ్యాప్తంగా బుధవారం నాటికి 68.85 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.75 లక్షలమంది చనిపోయారు. మరో 38,986 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 66.08 కోట్లకు పైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమందివరకూ ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే ఉన్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.91 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 20.56 లక్షలమందిచనిపోయారు. మరో 6289 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.51కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.77 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.64 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 16.31 లక్షలమంది చనిపోయారు. మరో 6319 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.22 కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.67 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు.

# సిఎం మాట్లాడుతుండగా వేదికపైకి బిడ్డను విసిరేసిన తండ్రి

**భోపాల్, మే 17:** ముఖ్యమంత్రి దృష్టిని ఆకర్షించేందుకు ఓ తండ్రి యేడాది వయసున్న కొడుకును వేదికపైకి విసిరేసిన ఘటన చర్చనీయాంశమైంది. వివరాల్లో వెళితే. మధ్యప్రదేశ్‌లో ముఖేష్ పటేల్, నేహా అనే దంపతులు ఉన్నారు. వీరికి ఇటీవల ఓ కొడుకు జన్మించాడు. అయితే ఈ బాలుడికి గుండెలో రంధ్రం ఉన్నట్లు వైద్యులు తెలిపారు. అయిఏత అప్పటి నుంచి ముఖేష్, నేహా వైద్య ఖర్చులు పెట్టేందుకు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయినా కానీ కొడుకు ఆరోగ్యం బాగుండాలని రూ.4 లక్షల వరకు చికిత్సకు ఖర్చు చేశారు. అయినా బాలుడి ఆరోగ్యం కుదుట పడలేదు. దీంతో చిన్నారిని అతని తల్లిదండ్రులు ఇటీవల ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే వైద్యులు శస్త్రచికిత్స చేసేందుకు రూ.3.50 లక్షల వరకు అవుతుందని తెలిపారు. దీంతో ఆ తల్లిదండ్రులకు డబ్బు ఎలా సమకూర్చాలో అర్థంకాక సతమతమయ్యారు. ఈ క్రమంలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సాగర్ ప్రాంతంలో ఓ కార్యక్రమానికి హాజరయ్యారు. దీనికి ముఖేష్, నేహా కూడా తమ బిడ్డను తీసుకుని వెళ్లి సిఎంకు తమ గోడును తెలపాలని అనుకున్నారు. ఎక్కువ మంది ఉండడంతో సాధ్యపడలేదు. ఈ నేపథ్యంలో ఎలాగైనా సిఎం దృష్టి తమపై పడాలని ముఖేష్ యేడాది వయస్సున్న కొడుకును ఒక్కసారిగా వేదికపైకి విసిరేశాడు. అది గమనించిన భద్రతా సిబ్బంది బాబును కాపాడి తల్లికి అప్పగించారు. ఆ తర్వాత సిఎం అసలు విషయం తెలుసుకుని ఆ బాలుడికి వైద్య సహాయం అందించాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీచేశారు.



# ఘనంగా ఎన్‌టిఆర్ శత జయంతి వేడుకలు

## పసుపు మయంగా పట్టణం - వాల్మీకి సర్కిల్ నుండి వేదిక వరకు ఊరేగింపు

**మడకశిర టౌన్, మే 17 ప్రభాతవార్త** నటసార్వభౌముడు సంక్షేమ పథకాల ఆధ్యుడు అయినటువంటి నందమూరి తారక రామారావు



శతజయంతి వేడుకలు మడకశిర పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టణం మొత్తం పసుపు మయంగామారిపోయింది ఎటు చూసినా పసుపు జెండాలు కార్యకర్తల పసుపు చొక్కాలతో పసుపు మయంగా మారింది. ఎటు చూసినా స్వాగత తోరణాలు కార్యకర్తల్లో ఉత్సాహం జాతరను తలపించే రీతిలో జయంతి వేడుకలు నిర్వహించి ఘనమైన నివాళిని ఆ మహనీయునికి అర్పించగలిగామన్న ఆత్మ విశ్వాసాన్ని కార్యకర్తల్లో పెంపొందించగలిగారు. ఈ శత జయంతి వేడుకలు జిల్లా స్థాయిలో మడకశిరలో నిర్వహించాలని భావించినప్పటి నుంచి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడం కోసం గత వారం రోజులుగా కార్యకర్తలు శతజయంతిని ఘనంగా నిర్వహించడానికి తలమునకలయ్యారు. తొలత జిల్లా నేతలకు వాల్మీకి సర్కిల్‌లో స్వాతం పలికారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహం వద్ద జిల్లా నేతలు పార్థసారధి పల్లె రఘునాథరెడ్డి, కందికుంట వెంకటప్రసాద్, పరిటాల సునీత, శ్రీరాములు రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, స్థానిక నేతలు, వైభవంగా ఆహ్వానించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన శతజయంతిని పురస్కరించుకుని 101 టెంకాలను కొట్టారు. ర్యాలీలో జిల్లా నేతలు తరలిస్తూ ఉంటే కార్యకర్తలు నినాదాలతో చంద్రబాబుకు నారాలోకేష్‌కు జిందాబాద్‌లు కొడుతూ స్థానిక నేత గుండుమల తిప్పేస్వామికి ఘనంగా జేజేలు కొడుతూ ఎంతో ఉత్సాహంగా వేదిక వద్దకు తరలి వచ్చారు.

# ఎన్‌టిఆర్ సంక్షేమ పాలనతోనే రాష్ట్ర ప్రగతి

## - మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు** ఎన్‌టిఆర్ సంక్షేమ పాలనతో రాష్ట్ర ప్రగతి సాధ్యమని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. స్థానికపాటిబండ్ల గోపాలస్వామి కళ్యాణమండపంలో జరిగిన ఎన్‌టిఆర్ శత జయంతి, ఉమ్మడి ప్రకాశం మినీ మహానాడులో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ-సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అన్న భావనతో టిడిపిని స్థాపించిన అన్న ఎన్‌టిఆర్ విశేష ప్రజాదరణతో ముఖ్యమంత్రి పదవి చేపట్టి రాష్ట్ర ప్రగతికి బాటలు వేశారన్నారు. మండల వ్యవస్థను తీసుకురావడంతో పాటు రెండు రూపాయిలకే కిలో బియ్యం, పేదలకు పక్కా గృహాలు, మహిళలకు ఆస్తిలో హక్కు, స్థానిక సంస్థలలో మహిళలకు రిజర్వేషన్ అమలు చేసి అందరి హృదయాలలో నిలిచిపోయారన్నారు. అదే స్ఫూర్తిగా ఉమ్మడి రాష్ట్రంలో, ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రజా పాలన అందించారని, అభివృద్ధి టిడిపితోనే సాధ్యం అన్న భావన అందరిలో వచ్చేసిందన్నారు. దురదృష్టం కొద్దీ జగన్ సర్కార్ బారిన పడి జనం అల్లాడి పోతున్నారని, వైసిపి విముక్త రాష్ట్రం కోసం టిడిపి శ్రేణులు పని చేయాలన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ జిల్లాలో మాజీ మంత్రి, ప్రస్తుత మంత్రి చేతులు ఎత్తేసిన పరిస్థితి ఉందని, వైసిపి ఓటమి తప్పదని తేలడంతో అందరూ టిడిపి వైపు చూస్తున్నారన్నారు. జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ అన్న ఎన్‌టిఆర్ ఆశయాల స్ఫూర్తిగా పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిశీలకులు ఇనకొండ సుబ్రహ్మణ్యం, కొండెపి శాసన సభ్యులు డాక్టర్ డోలా బాలవీరాంజనేయ స్వామి, మాజీ శాసన సభ్యులు డాక్టర్ దివి శివరామ్, నారపుశెట్టి పాపారావు, డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, బిఎన్ విజయకుమార్, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, నగర పార్టీ అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, పార్టీ నేతలు రావుల పద్మజ, బీరం అరుణ, ఆర్ల వెంకటరత్నం, టి అనంతమ్మ, కత్తి పద్మ, కుసుమకుమారి, డాక్టర్ జి రాజ్‌విమల్, చుండి శ్యామ్, నావూరి కుమార్, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబుది రామరాజ్యం

# జగన్‌ది జంగిల్ రాజ్యం

## -జగన్ మీ డ్రామాలు ఎవరు నమ్మరు -హావాలకు పుట్టినిల్లు

## జగన్ - క్విడ్‌ప్రోకో జగన్‌ను ఏమీ చేయలేరు

**నంద్యాల, మే 17, ప్రభాతవార్త:** నవనందులకు నిలయమైన నంద్యాల్లో అభివృద్ధి జరిగిందంటే ఆది టిడిపి హాయంలోనే జరిగిందని చంద్రబాబుది రామరాజ్యమని, జగన్‌ది జంగిల్ రాజ్యమని, ఈ క్విడ్‌ప్రోకో జగన్ తల్లిని, చెల్లిని చూడలేని వ్యక్తి ప్రజలు సుభిక్షంగా ఉంచుతాడా? హావాలకు పుట్టినిలు అయిన ఈజగన్ వ్యవస్థలను తన చేతిలోకి తీసుకొని సిఐడిని జేకెడిగా మార్చి ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తున్న నీకు మా అధికారంలో అన్నితవ్వుతామని నారా లోకేష్ జగన్‌పై నిప్పులు చేరిగారు. జగన్ నీ అవినీతి ఏమిటో ప్రజలకందరికి తెలుసు లక్ష కోట్లు అక్రమంగా సంపాదించిన నీవు పేదవాడివా, ఒంటరి వాడివా అని ప్రశ్నించారు. తాడేపల్లె సూట్‌కేసుల బాగోతాలు, హవాల కుంభకోణాలు మాకు తెలుసని పేర్కొన్నారు. క్విడ్‌ప్రోకో జగన్ నువ్వు రెండు బటన్‌లు వత్తుతున్నావ్, పైబటన్‌తో పేదలకు రూ.10లు పంపిణి చేసి కింది బటన్‌తో రూ.100లు లాక్కుంటున్నావ్ అన్నారు. విద్యుత్‌చార్జీలు ఎన్నిసార్లు పెంచాయి. ఆర్టీసి చార్జీలు మూడు సార్లు పెంచావ్, నిత్యావసర ధరలు పెంచావ్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచావ్, పేదవాడి ఉసురు తీస్తున్నావ్ అని అరోపించారు. బుధవారం నంద్యాల నియోజకవర్గ పరిధిలో యువగళం పాదయాత్ర ప్రశాంతంగా అశేష ప్రజావాహిని మధ్య మేళ తాళాలతో దప్పువాయిద్యాలతో ప్రజల మధ్యన అడుగులో అడుగువేసుకుంటూ పట్టణంలో పాదయాత్ర చేశారు. మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇంచార్జీ భూమా బ్రహ్మానందరెడ్డి, మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, పార్లమెంటు టిడిపి కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, నంద్యాల పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జీ గౌరు వెంకటరెడ్డి, రాష్ట్ర ముస్లీం మైనార్టీ అధ్యక్షులు మౌలాన ముస్తాక్ అహమ్మద్, పాణ్యం నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ గౌరుచరితారెడ్డితో పాటు ఎమ్మెల్సీలు, మాజీ కౌన్సిలర్లు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు. రాజ్ థియోటర్ సమీపంలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. వేలాది మంది తరలివచ్చారు. జై లోకేష్, జై చంద్రబాబు, జై తెలుగుదేశం అనే నినాదాలతో ఆప్రాంతమంతా దద్దరిల్లింది. ఈసందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ బ్రిటిష్‌వారి గుండెల్లో పోరాడి ప్రథమ స్వాతంత్ర్య పోరాటంలో వీరోచితగా నిలిచిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పుట్టిన గడ్డలో అకలితో అలమటించి కొంవునీవంగా ఉన్నప్పుడు బ్రిటీష్‌వారు సైతం అశ్చర్యం గొలిపేవిధంగా పేదలకు తన పంట పొలాల్లో వచ్చిన ధాన్యాన్ని మొత్తం అకలి తీర్చేందుకు పుట్టిన బుడ్డా వెంగళ్‌రెడ్డి స్మారకంతో 14 బాషల్లో



ప్రావీణ్యుడిగా ఉంటూ ప్రధానమంత్రిగా పోటీలో నంద్యాల పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థిగా ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ తరుపున ఆయనకు పూర్తి మద్దతు ఇచ్చి ఆయన గెలుపునకు సహకరించి ప్రధానమంత్రి కావడానికి తోడ్పడినది తెలుగుదేశం పార్టీ అని నారా లోకేష్ వివరించారు. అలాంటి గడ్డ మీద నిలబడి నంద్యాల చారిత్రాత్మక ప్రదేశంగాను, తెలుగు గంగ ప్రాజెక్టుతో మా తాత ఎన్‌టి రామరావు ఈ ప్రాంత రైతుల చరిత్రనే మార్చి దేశానికి ఆదర్శవంతమైన అన్నదాతగా మార్పుతెచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని వివరించారు. కవులకు, కళాకారులకు, కళలకు, ప్రాజెక్టులకు, నల్లమల అటవీ సంపదకు, పుణ్యక్షేత్రాలైన శ్రీశైలం, మహానంది క్షేత్రాలకు నిలయంగా నంద్యాల జిల్లా ఉందని వివరించారు. మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ అమృత నీటి పథకం టిడిపి హాయాంలో 90 శాతం పూర్తిచేస్తే 10 శాతం కూడ ఈనాలుగు సంవత్సరాల్లో పూర్తిచేయక నంద్యాల ప్రజలు తాగునీటికి అల్లాడుతున్నారని వివరించారు. నంద్యాల్లో విత్తనోత్పత్తికి బండాగారంగా ఉన్న ఉంటూ కొత్త కొత్త వంగడాలను రైతులకు అందించే ఆర్ఎఆర్ఎస్ భూములను నాశనం చేసి వారి రియల్ ఏస్టేట్ వ్యాపారాన్ని పెంచుకుంటూ ప్రజలకు అన్యాయం చేస్తున్నారని శిల్పాపై మండిపడ్డారు.

# అసాంక్రమిక వ్యాధుల కట్టడికి హార్ట్స్‌వ్యూహం

## గుండెజబ్బుల మరణాలలో ప్రపంచ జనాభాలో భారత్ వాటా 16.5 శాతం

### ప్రజల్లో శారీరకంగా శ్రమ తక్కువ కావడం

### గుండెజబ్బుల మరణాలకు ప్రధాన కారణం

### రాష్ట్రంలో ఆరోగ్య రంగంపై జిడిపిలో 2.96 శాతం మేర ఖర్చు

### ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎంటి కృష్ణబాబు

**సచివాలయం. మే 17. ప్రభాతవార్త.** అసాంక్రమిక వ్యాధుల వ్యాప్తిని నిరోధించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన హార్ట్స్‌వ్యూహాన్ని అమలు చేసే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎంటి కృష్ణబాబు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జి-20 సదస్సు భాగస్వామ్యంతో ఢిల్లీలో జరిగిన ఒక కో-బ్రాండెడ్ కార్యక్రమంలో కృష్ణబాబు మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలో గు ండెజబ్బుల భారం పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గుండెజబ్బులతో మృత్యువాత పడుతున్న వారి సంఖ్య ప్రపంచ జనాభాలో 15.5 శాతం ఉండగా, భారత్‌లో 16.5 శాతం ఉందన్నారు. ఇది అత్యంత ఆందోళనకరమైన పరిస్థితని, దీనిని చక్కదిద్దటానికి తక్షణమే ఒక వ్యూహాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన హార్ట్స్‌వ్యూహం ద్వారా గుండెజబ్బుల నిరోధానికి, ముందస్తుగా గుర్తించేందుకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా అవసరమైన చికిత్సను అందించేందుకు వీలవుతుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రజల్లో శారీరకంగా శ్రమ తక్కువ కావడం గుండెజబ్బుల మరణాలకు ప్రధాన కారణంగా గుర్తించటం జరిగిందన్నారు. ఈ కారణం వలన ఏటా 32 లక్షల మందికి పైగా ప్రాణాలు కోల్పోగా కోల్పోతున్నారన్నారు. ప్రజల్లో శారీరకంగా దృఢత్వాన్ని పెంపొందించడం ద్వారా అసాంక్రమిక వ్యాధుల మరణాలను తగ్గించేందుకు భారత్‌లో అనేక అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ దిశగా ఏపీ ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటుందన్నారు. హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లలో యోగా తరగతుల నిర్వహణ, ప్రజల శారీరక వ్యాయామం కోసం ప్రవేటు విద్యాసంస్థలలోని ఖాళీ స్థలాలను వినియోగించుకోవటం, శారీరక శ్రమపై అవగాహన పెంపొందించేందుకు విస్తృత ప్రచారాన్ని కల్పించడం వంటి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదే విధంగా జాతీయ పొగాకు నియంత్రణా కార్యక్రమం కింద రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాలలో పొగాకు వినియోగంపై కౌన్సిలింగ్ ఇచ్చేందుకు టుబాకో క్విట్‌లైన్ సర్వీస్ ఏర్పాటు చేశామన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రాలయిన తిరుమల తిరుపతి, విజయవాడ కనకదుర్గమ్మ దేవాలయాలను ధూమపాన రహిత కేంద్రాలుగా ప్రకటించామన్నారు. స్కూల్ స్థాయిలో పొగాకు వినియోగాన్ని అడ్డుకునేందుకు టోఫీ (టూబాకో ఫ్రీ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్) కార్యక్రమాలను స్వచ్ఛంద సంస్థ సహకారంతో నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఆరోగ్య రంగంపై జిడిపిలో 2.96 శాతం మేర ఖర్చు చేస్తుమన్నారు. అసాంక్రమిక వ్యాదులెన రక్తపోటు, మధుమేహం వంటి వాటిని గుర్తించేందుకు ఎఎన్ఎంలకు బిపి అపరేటస్, హిమోగ్లోబినోమీటర్ గ్లూకోమీటర్, ఎత్తు, బరువు కొలిచే పరికరాలను అందజేసి వివరాలను సేకరించేలా చర్యలు తీసుకుమన్నారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ గుర్తింపు కార్డులను కూడా జారీ చేసి పేషెంట్‌లకు అందజేశామన్నారు. ఇప్పటి వరకూ 3.64 కోట్ల మంది ప్రజలకు ఎన్‌సిడి స్క్రీనింగ్ నిర్వహించామన్నారు. 40.82 లక్షల అనుమానిత కేసుల్లో 34.43 లక్షల మంది పేషెంట్‌లను ఫ్యామిలీ డాక్టర్ పరిశీలించారని, అందులో 18.75 లక్షల మందికి అసాంక్రమిక వ్యాధులను నిర్ధారించామన్నారు. ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ అమలు చేస్తున్న కార్యాచరణ ప్రణాళికపై చర్యలకు, అభిప్రాయ మార్పిడికి వేదికగా నిలిచిన ఈ కార్యక్రమ నిర్వాహకులకు ఈ ప్రణాళికపై హర్షామోదాలు తెలియచేసిన వారందరికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎంటి కృష్ణబాబు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యుద్ఘాతంతో నష్టపోయిన రైతులకు పంట పరిహారం చెల్లించాలి

## -టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, మే 17, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యుద్ఘాతంతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే పంట పరిహారం చెల్లించాలని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) డిమాండ్‌చేశారు.



ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని నందిగామ మండలం మాగల్లు గ్రామంలో విద్యుద్ఘాతంతో నష్టపోయిన పంటలను బుధవారం రైతులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ మాగల్లు రైతులు యంద్రపల్లి గోపికృష్ణ, షేక్ బుడేసాహెబ్‌లకు చెందిన 9 ఎకరాల పంట 11 కెవి విద్యుత్ షార్క్‌సర్క్యూట్ కారణంగా పూర్తిగా కాలిపోయిందన్నారు. 7 ఎకరాలలో మొక్క జొన్న, 2 ఎకరాల్లో వరి సాగుచేసిన రైతులు పంట చేతికందవచ్చే సమయంలో నాణ్యమైన విద్యుత్ సరఫరా లేకపోవటం వలన విదు ్యద్ఘాతంతో మసైపోయిందని విచారం వ్యక్తంచేశారు. రైతులు కన్నీటి పర్యంతం అవుతున్న పరిస్థితుల్లో రైతు కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని, వెంటనే ఎకరాకు రూ.50 వేల వంతున పరిహారం చెల్లించాలని, పంట బీమా కింద ప్రభుత్వం సహాయం అందించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో రైతులు తోట నాగమల్లేశ్వరరావు, చెరుకూరుమల్లి శేషగిరిరావు, ఉప్పు కొండూరు గురుప్రసాదు, పావులూరి శ్రీనివాసరావు, దేవరకొండ వెంకటేశ్వరరావు (కొండ), పల్లెపోగు నాగేశ్వరరావు (ప్రభు దాసు), ఇండమూరి నాగేశ్వరరావు, ఒర్సు శివకృష్ణ, సయ్యద్ సైదా, చింతోటి సాంబశివరావు, మన్నే పల్లి వినయ్, చెరుకూరు మధు, వేజండల్ల వెంకటేశ్వరరావు, అద్దంకి రంగారావు, రైతులు పాల్గొన్నారు.

# ప్రకాశంలో మూడు రోజుల్లో ఐదుగురు మృతి

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు :** ప్రకాశంలో రికార్డులు తిరగరాస్తున్న ఎండలు జిల్లాలో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. జిల్లాలోని మద్దిపాడ మండలం గుండ్లాపల్లిలో రాష్ట్రంలోనే అత్యధికంగా 46.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఈ ఎండలకు వడదెబ్బతో మూడు రోజుల వ్యవధిలో అయిదుగురు మృతిచెందారు. దీంతో ప్రతి కార్మికుడు మ 12 నుంచి సాయంత్రం 4గంటల మధ్య పనులు చేయవద్దని అధికారులు సూచిస్తున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో పనిచేయాల్సి వస్తే తలకు హెల్మెట్, టవల్, టోపి వంటివి ధరించాలని చెబుతున్నారు. ప్రకాశం జిల్లాలో ప్రజలను ఎండలు బెంబేలెత్తిస్తున్నాయి. బుధవారం జిల్లిలోని చాలా ప్రాంతాల్లో 44డి.సె పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఒంగోలు 44.07 డి.సెం, పెద్దారవీడు 45.95 డిసె, కురిచేడు 45.65 డి.సెం, పొదిలి మండలం ఉప్పలపాడు 45.39 డి.సె, కొనకనమిట్ల 45.21డి.సె, మర్రిపూడి మండలం జువ్విగుంట 45.09డి.సె, దర్శి మండలం రాజంపల్లి 44.45 డి.సె, పామూరు మండలం బొట్లగూడూరు 44.41 డి.సె, దొర్నాల మండలం పెద్దదోర్నాల 44.17 డి.సెల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.

# ఆంధ్రప్రదేశ్ జగన్ నాటకం - అభివృద్ధి బూటకం

## - త్వరలో అధికారంలోకి వచ్చేది మనం - పెందుర్తిలో చంద్రబాబు రోడ్ షో గ్రాండ్ సక్సెస్ - భారీగా తరలివచ్చిన కార్యకర్తలు

**పెందుర్తి (విశాఖపట్నం) మే 17 ప్రభాతవార్త** టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా పెందుర్తి జంక్షన్‌లో ఇదేం కర్మ మన రాష్ట్రం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున టిడిపి కార్యకర్తలు, నాయకులు హాజరయ్యారు. ము ందూ వేపగుంట జంక్షన్‌లో మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, కార్పొరేటర్లు పి.వి.నరసింహం, బల్ల శ్రీనివాసరావు, పంచగ్రామాల భూసమస్యను పరిష్కారించాలని చంద్రబాబుకు వినతిపత్రం అందజేశారు. త్వరలోనే మన ప్రభుత్వం వస్తుంది తప్పకుండా పంచగ్రామాల భూసమస్య పరిస్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం పెందుర్తి కూడలి వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలు, అక్రమాలపై ధ్వజమెత్తారు. నిత్యవసర వస్తువులు ధరలు పెంచి ప్రజలు నడ్డి విరిచే విధంగా ఈ ప్రభుత్వం లో మద్యం బాటిల్ 60 రూపాయలుంటే ఈరోజు జగన్ ప్రభుత్వం 200 చేసి పేద ప్రజల రక్తాన్ని తాగుతున్నరంటూ మండిపడ్డారు. త్వరలోనే సైకో ప్రభుత్వం పోయి సైకిల్ ప్రభుత్వం వస్తుందని దీమా వ్యక్తం చేశారు. ముందుగా మంత్రి బండారు. సత్యనారాయణమూర్తి గత ప్రభుత్వంలో సుమారు 400 కోట్లు పెందుర్తి నియోజకవర్గం అభివృద్ధి పనులు చేశామని గుర్తు చేశారు. కాని ఈ ప్రభుత్వం ఒక్క పని చెయ్యలేదు అని మండిపడ్డారు. చంద్రబాబు సమక్షంలో పెందుర్తి నియోజకవర్గం అభివృద్ధి బాటలో దూసుకువెళ్ళామని తెలియజేశారు. సైకో ప్రభుత్వంపై చంద్రబాబునాయుడు అనేక విమర్శలు చేశారు. హుదూద్ తుఫాన్ సమయంలో విశాఖపట్నం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఇక్కడ పరిస్థితులను చక్కదిద్దాము అని తెలియజేశారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలకు సైకో నుండి విముక్తి పోందుతుందని గుర్తు చేశారు.

జగన్‌రెడ్డి కుప్పం నియోజకవర్గం గురించి మాట్లడటం కాదు పులివెందుల ముందు గెలుపు అంటూ జగన్‌పై సెటార్లు వేశారు. తాము అధికారంలో ఉన్నప్పుడు పేద ప్రజలకు టిట్కో ఇల్లును మంజూరు చేస్తే ఈరోజు వరకు పేద ప్రజలకు ఇచ్చే పరిస్థితి లేదు అంటూ గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తు పై ఒటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు. రోడ్‌షో అనంతరం వేపగుంట మీనాక్షి కల్యాణమండపంలో రాత్రి బస చేసి, 18 ఉదయం సెల్ఫి విత్ చంద్రబాబు ప్రోగ్రామ్‌లో పాల్గోంటారు. అనంతరం మధ్యాహ్నం మూడు గంటలకు శృంగవరపుకోటకు రోడ్డు మార్గంలో బయలుదేరుతారు.

# మేనిఫెస్టోలోని హామీలు 98 శాతానికి పైగా అమలు

## నాలుగేళ్లలో ప్రజల ఖాతాల్లో 2.10 లక్షల కోట్లు జమ :ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, మే 17, ప్రభాతవార్త** మేనిఫెస్టోలో చెప్పిన హామీల్లో 98 శాతానికి పైగా అమలు చేసి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా గుర్తింపు తెచ్చుకుందని గడిచిన నాలుగేళ్లలో రూ. 2.10 లక్షల కోట్లు ప్రజల ఖాతాల్లో జమ చేసి అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా బుధవారం పలు అంశాలు వెల్లడించారు గతంలోనూ ఇదే రాష్ట్రం. ఇదే బడ్జెట్ మరి చంద్రబాబు జగన్ మాదిరగా ఎందుకు హామీలను అమలు చేయలేకపోయాడని ప్రశ్నించారు. మేనిఫెస్టోలో చెప్పిన హామీలను నెరవేర్చి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తన నిబద్ధతను జవాబుదారీతనాన్ని నిరూపించుకుంటే గత చంద్రబాబు ప్రభుత్వం ఏకంగా వారి మేనిఫెస్టోనే మాయం చేసిందని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత ్వం కడలి పుత్రులకు అండగా నిలవడంతో ఎల్లవేళలా ముందుంటుందని విజయసాయిరెడ్డి అన్నారు. వైఎస్సార్ మత్స్యకార భరోసా కింద వేట నిషేద సమయంలో ఒక్కో కుటుంబానికి రూ. 10వేలు చెప్పున రూ. 123.52 కోట్ల సాయం అందించిందని అన్నారు. అలాగే ఓఎన్జీసీ పైప్ లైన్ బాధితుల కుటుంబాలకు రూ. 107.91 కోట్లు అందించిందని అన్నారు. 1,23,519 మత్స్యకార కుటుంబాలకు లబ్ధిచేకూర్చిందని, మొత్తంగా నాలుగేళ్లలో 536కోట్ల సాయం అందించి కడలి పుత్రులపై తన అభిమానాన్ని చాటుకుందన్నారు.



మంత్రాలయ మఠాదిపతికి వస్త్రములు, అమ్మవారి చిత్రపటము అందచేస్తున్న ఆలయ ఈవో మరియు చైర్మన్

# దుర్గమ్మ సేవలో మంత్రాలయ మఠాధిపతి

**ఇంద్రకీలాద్రి, మే 17, ప్రభాతవార్త :** శ్రీ దుర్గ మల్లేశ్వరుల స్వామివార్ల దేవస్థానమునకు శ్రీ రాఘవేంద్ర స్వామి వారి మఠం, మంత్రాలయ మఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థ స్వామీజీ విచ్చేయగా ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ ఈవో దర్బముళ్ల భ్రమరాంబ ఆలయ మర్యాదలతో స్వాగతించగా, స్వామీజి వారు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి వస్త్రములు సమర్పించారు. శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు వేదస్వస్తి పలుకగా, ఆలయ చైర్మన్, ఈవో శ్రీ స్వామి అమ్మవార్ల ప్రసాదము, శేషవస్త్రము అందచేయగా శ్రీ సుబుదేంద్ర తీర్ధరు స్వామిజీ వారు సమస్త జనులకు అనుగ్రహభాషణము చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నంబూరి రవి, దేవిశెట్టి బాలకృష్ణ, బచ్చు మాధవీకృష్ణ, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

## పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్




**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు** ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ చెప్పారు. జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం బుధవారం కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ అధ్యక్షతన ప్రకాశం భవనంలో జరిగింది. మంత్రి సురేష్, ఎస్పీ మలికాగర్గ్, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కనకరావు పాల్గొన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలు, అట్రాసిటి చట్టం ప్రకారం నమోదైన కేసుల స్థితిగతులు, బాధితులకు పరిహారం, తదితర అంశాలపై ఈ సందర్భంగా చర్చించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి చట్టం కింద నమోదైన కేసులో దోషులకు త్వరగా శిక్ష పడేలా పోలీసులు, రెవెన్యూ యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని మంత్రి సురేష్ సూచించారు. ఎస్సీ, ఎస్టీలలో ఆత్మస్థైర్యం పెంచేలా పోలీసులు వ్యవహారించాలని ఆయన చెప్పారు. ఎఫ్ఐఆర్‌ను పూర్తి వివరాలతో సమగ్రంగా నమోదు చేయాలని ఆయన చెప్పారు. బాధితులకు సత్వరమే ఉపశమనం కలిగేలా పరిహారాన్ని కూడా అందించడంపై మరింత దృష్టి పెట్టాలని మంత్రి స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీల ఆత్మాభిమానం దెబ్బతినకుండా గౌరవంగా జీవించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. జిల్లా యంత్రాంగం కూడా ఇదే స్ఫూర్తితో పనిచేయాలని మంత్రి చెప్పారు. కేసుల నమోదు, బాధితులకు పరిహార పంపిణీ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని కలెక్టర్, ఎస్పీలకు ఆయన సూచించారు. ఎస్సీ, ఎస్టీల స్థలాలు ఆక్రమణకు గురికాకుండా చూడాలని, ఈ సామాజిక వర్గాలకు స్మశాన స్థలాలు కేటాయించడంపైనా జిల్లా రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేకశ్రద్ధ పెట్టాలని మంత్రి స్పష్టం చేశారు. ఈ చట్టం కింద నమోదైన కేసులలో దోషులకు శిక్ష పడేలా దర్యాప్తు ప్రక్రియలో దృష్టి సారించాల్సిన న్యాయపరమైన అంశాలపై పోలీసులకు అవగాహన కల్పించేలా ప్రత్యేక సదస్సులు నిర్వహించాలని జిల్లా ఎస్పీకి ఆయన సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ చట్టం కింద నమోదైన కేసులలో గత ఏడాది అక్టోబరు 1నుంచి ఈ ఏడాది ఏప్రిల్ 30మధ్య నమోదైన 75 కేసులలో 224 మంది బాధితులకు రూ.1.70 కోట్ల పరిహారం చెల్లించినట్లు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసమే నియోజకవర్గాల వారీగా ప్రత్యేక స్పందన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు వివరించారు.

# సమస్యల పరిష్కారానికి ఉద్యమం

## జెఎసి అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు

**అనంతపురం, మే 17 ప్రభాతవార్త బ్యూరో** తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అనంతపురంలో బుధవారం ఉద్యోగులు భారీ ఎత్తున నినదించారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ కదం తొక్కారు. ఈ సందర్భంగా ఏపి జేఏసీ అమరావతి అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. అనంతపురంలో రెండో ప్రాంతీయ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. 69 రోజులుగా ఉద్యమం చేస్తున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. ఆర్థిక పరమైన అంశాలను పరిష్కరించాలని కోరుతున్నా పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. ఇప్పటిదాకా శాంతియుత ఉద్యమం చూశారని, ఇక నుంచి తీవ్రస్థాయిలో ఉంటుందన్నారు. ఉద్యోగులకు సంబంధించిన న్యాయమైన సమస్యలను పరిష్కరించలేదన్నారు. తమకు రావాల్సిన డీఏలు ఇవ్వడం లేదన్నారు. సిపిఎస్ రద్దు ఊసే ఎత్తడం లేదన్నారు.



బుధవారం ట్యాంక్‌బండ్‌పై పాదచారులు రోడ్డు దాటేందుకు వీలుగా కొత్తగా ఏర్పాటు చేసిన సిగ్నల్‌ను ప్రారంభిస్తున్న కొత్వాల్ ఆనంద్. చిత్రంలో సిటీ ట్రాఫిక్ చీఫ్ సుధీర్‌బాబు తదితరులున్నారు.

## ట్యాంక్‌బండ్‌పై పాదచారుల కోసం సిగ్నల్ ఏర్పాటు

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** నగరంలోని ట్యాంక్‌బండ్ ప్రధాన రహదారిపై పాదచారులు రోడ్డు దాటేందుకు వీలుగా మధ్య భాగంలో కొత్తగా పెలికాన్ సిగ్నల్ ఏర్పాటు చేశారు. దీనిని బుధవారం సిటీ కొత్వాల్ ఆనంద్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ సేఫ్ సిటీ ప్రాజెక్టులో భాగంగా నగరంలోని 30 చోట్ల ఇటువంటి సిగ్నల్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు పాదచారులు ఎక్కడబడితే అక్కడ రోడ్డు దాటడం వల్ల ప్ర మాదాలకు గురయ్యే అవకాశం వుండడంతో ఈ తరహా సిగ్నల్స్‌ను నెలకొల్పామని ఆయన తెలిపారు. 15నుంచి 20 సెకన్ల పాటు వాహనాలను ఆపేలా ఈ సిగ్నల్స్ పనిచేస్తాయని, ఈ సమయంలో పాదచారులు రోడ్లను దాటాలని ఆయన సూచించారు. దేశంలో తొలిసారిగా ఈ సిగ్నల్స్‌ను స్వచ్ఛంద సంస్థలకు చెందిన కార్యకర్తలు నిర్వహిస్తారని ఆనంద్ తెలిపారు. నగరంలో పాదచారుల భద్రత కోసం, వారి రాకపోకల కోసం పోలీసు శాఖతో పాటు బల్దియా అధికారులు అనేక చర్యలు చేబట్టినట్లు ఆయన తెలిపారు.ఇందులో భాగంగా ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం చేబట్టడంతోపాటు సిగ్నల్స్‌ను నెలకొల్పడం జరిగిందని ఆయన అన్నారు. ఇదేసమయంలో ట్రాఫిక్‌పోలీసులకు వందబాడీకెమెరాలను కమిషనర్ అందజేశారు. దీనివల్ల ట్రాఫిక్ పోలీసులు విధుల నిర్వహణ మరింత సులభతరం అవుతుందని, ట్రాఫిక్‌కు సంబంధించి ఎక్కడ ఎలాంటి ఘటన జరిగినా అంతా తెలుసుకునేందుకు వీలుంటుందన్నారు. దీంతో పాటు ట్రాఫిక్ పోలీసు లకు కిట్స్‌ను ప్రధానం చేశారు. ఇందులో రెయిన్ కోట్, రెయిన్ షూలతో పాటు గ్లూకోజ్ ప్యాకెట్లు, వాటర్ బాటిల్ వున్నాయి.కార్యక్రమంలో సిటీ ట్రాఫిక్ చీఫ్ గొట్టె సుధీర్ బాబు, కో ఆర్డినేషన్ విభాగం జాయింట్ సిపి గజారావు భూపాల్, బల్దియా నోడల్ అధికారి ప్రియాంక, ట్రాఫిక్ డిసిపి రాహుల్ హెగ్డే సహా ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సిటీ పోలీసు విభాగంలో 94 మంది ఇన్‌స్పెక్టర్ల బదలీ

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** నగరపోలీసు విభాగంలో పనిచేస్తున్న 94 మంది ఇన్‌స్పెక్టర్లను బదలీ చేస్తూ కొత్వాల్ ఆనంద్ బుధవారం నాడు ఆదేశాలు జారీ చే శారు. బదిలీ అయిన వారిలో శాంతి భద్రతల పోలీసు స్టేషన్లతో పాటు ట్రాఫిక్ పోలీసు స్టేషన్లు, స్పెషల్ బ్రాంచి, సిసిఎస్ తదితర విభాగాలకు చెందిన వారు వున్నారు.బదిలీ అయిన వారిలో కొందరు దీర్ఘకాలంగా ఒకేచోట పనిచేస్తున్న వారుకాగా ఇంకొందరిపై పలుఅభియోగాలు రావడంతో వేటు పడినట్లు సమాచారం.

## మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని కలిసిన పిసిసిఎఫ్ డోబ్రియాల్

**హైదరాబాద్ మే 17 ప్రభాతవార్త:** అటవీ సంరక్షణ ప్రధాని అధికారి, అటవీ దళాల అధిపతిగా(పిసిసిఎఫ్, హెచ్‌ఓఎఫ్‌ఎఫ్) నియమితులైన ఆర్‌ఎం డోబ్రియాల్ సచివాలయంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మంత్రికి తన నియామకంపై కృతజ్ఞతలు తెలిపారు.

## సాగునీటి భూముల్లో మొక్కలు నాటేందుకు చర్యలపై సమీక్షించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి



**హైదరాబాద్ మే 17 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సాగునీటి భూముల్లో మొక్కలు నాటేందుకు తీసుకుంటున్న చర్యలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్షా సమావేశం నిర్వహించారు. బుధవారం సచివాలయంలో నీటిపారుదల, పంచాయతీరాజ్, అటవీశాఖ అధికారులో సిఎస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థలకు సంబంధించి అదనపు కలెక్టర్లు, డిఎఫ్ఓలు, డిఆర్‌డిఓలు, జిల్లా నీటిపారుదల అధికారులతో కూడిన సంయుక్త బృందాల పరిశీలన అనంతరం కాలువల గట్ల వెంబడి 389 బ్లాకులకు మైక్రోప్లాన్ రూపొందించినట్లు అధికారులు తెలిపారు. కలప, ఫలాలను ఇచ్చే మొక్కలు, అటవీ, గ్రామపంచాయతీ నర్సరీలలో అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు. మూడు ఎకరాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో చేపట్టే ప్లాంటేషన్ నమూనాను సిద్ధం చేయాలని సిఎస్ అధికారులను ఆదేశించారు. గ్రామాలకు సమీపంలో ఉన్న ప్రాంతాల్లో పండ్ల మొక్కలను పెంచాలని సూచించారు. మూడు ఎకరాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో ట్రెంచింగ్ చేపట్టేందుకు డిజైన్ రూపొందించాలని అధికారులకు సూచించారు. జూన్ 15వ తేది నుంచి పనులు ప్రారంభించాలన్నారు. ఈ సమావేశంలో పిసిసిఎఫ్ ఆర్‌ఎండి డోబ్రియాల్, పంచాయతీరాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ హనుమంతరావులు పాల్గొన్నారు.

## ప్రధానిగా మోడీ తొమ్మిదేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా రెండు భారీ బహిరంగ సభలు

### మాజీ ఎమ్మెల్యే లక్ష్మీనారాయణ

**హైదరాబాద్ మే 17 ప్రభాతవార్త:** ప్రధానమంత్రిగా నరేంద్రమోడి తొమ్మిదేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా నెల రోజులు పాటు మహాజన్ సంపర్క్ అభియాన్ నిర్వహిస్తున్నామని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 396 బహిరంగ సభలు నిర్వహిస్తామని, వీటిలో 52 భారీ బహిరంగ సభలు ఉంటాయన్నారు. ఈ సభల్లో రెండు తెలంగాణలో ఉంటాయన్నారు. ఒకటి ఉత్తర తెలంగాణలో, మరొకటి దక్షిణ తెలంగాణ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభలకు కేంద్ర మంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షులు నడ్డా ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారన్నారు. ఈనెల 23న పది లక్షల మంది బూత్ కార్యకర్తలతో ప్రధాని మోడి వర్చువల్ పద్ధతిలో ప్రసంగించనున్నారన్నారు. అదేవిధంగా 25వ తేది నుంచి 30వ తేది వరకు ఘర్‌ఘర్‌కు బిజెపి కార్యక్రమం నిర్వహిస్తామని, 25న ఎమర్జెన్సీ దినం సందర్భంగా ఆనాటి అరాచకాలను ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు.

## మొండెంలేని మహిళ తల లభ్యం

### భయభ్రాంతులకు గురైన స్థానికులు

**హైదరాబాద్(మలక్‌పేట), మే 17 ప్రభాతవార్త:** గుర్తుతెలియని మొండెంలేని మహిళ తల లభ్యమైన సంఘటన మలక్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ సంఘటనతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాస్ కథనం ప్రకారం గుర్తు తెలియని మొండెంలేని మహిళ తలను బ్లాక్ కవర్‌లో పెట్టి మూసారాంబాగ్ తీగలగూడ మూసీ పరివాహక ప్రాంతంవద్ద పడవేసి వెళ్లారు. కాగా ఉదయం పారిశుధ్య కార్మికులు గమనించి మలక్‌పేట పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు తలను స్వాధీనం చేసుకుని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. సంఘటన ప్రాంతాన్ని సౌత్ ఈస్ట్ జోన్ అడిషనల్ డిసిపి ఆనంద్, ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాస్‌లు సిబ్బందితో కలిసి సంఘటనా ప్రాంతానికి విచ్చేసి దర్యాప్తు చేపట్టారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం బృందాలు సంఘటనాప్రాంతానికి చేరుకుని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు. మహిళను హత్యచేసి తలను తెచ్చి ఇక్కడ పడవేసి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు.ఈమేరకు ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాస్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఒక్కఛాన్స్ ఇవ్వండి మీబతుకులు బాగు చేస్తాం

### తెలంగాణ ప్రజలకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ విజ్ఞప్తి



**హైదరాబాద్, మే 17,ప్రభావార్త:** తెలంగాణ ఉద్యమకారులను రోడ్డున పడేసి ద్రోహులను కెసిఆర్ పక్కన పెట్టుకున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ విమర్శించారు. సిఎం కెసిఆర్ రాష్ట్ర ప్రయోజనాల గురించి ఆలోచించడం లేదని మండిపడ్డారు. తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో తమ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని.. మీబతుకుల బాగు చేసేందుకు మాకు ఒక్క ఛాన్స్ ..ఒకే ఒక్కఛాన్స్ ఇవ్వండంటూ ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఖేలో భారత్ జీతో భాగ్యనగర్ క్రీడల్లో భాగంగా బషీర్‌బాగ్ నిజాం కాలేజీ మైదానంలో నిర్వహించిన క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌ను బండి సంజయ్ వీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత కెసిఆర్ కుటుంబం మాత్రమే తృప్తిగా ఉందని ఆరోపించారు. అందువల్ల రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను సిఎం కుటుంబం మాత్రమే జరుపుకోవాలని సూచించారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని కుంభకోణాలే తప్పా ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. తెలంగాణ ద్రోహులను కెసిఆర్ చంకలో వేసుకుని తిరుగుతున్నారని ..కెసిఆర్ తెలంగాణను ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా కర్ణాటక ఎన్నికలపై స్పందించిన బండి ..కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే గాంధీభవన్‌లో తప్పా ఏప్రాంతంలో సంబురాలు జరగలేదన్నారు. కాంగ్రెస్ పాఆర్టీకి మన రాష్ట్రంలో కేడర్‌లేదని బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బిజెపియేనని ధీమా వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా బిజెపి ఎంపిలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో ఖేలో ఇండియా "పేరుతో క్రీడాపోటీలు నిర్వహిస్తున్నామని క్రీడాకారులను ప్రోత్సహించాలని ఎంపి లక్ష్మణ్ మంచి నిర్ణయంతో హైదరాబాద్‌లో కూడా ఈక్రీడలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

# ఇతర రాష్ట్రాల మద్యం తెలంగాణలో అమ్మడం నేరం



బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్

**మైలార్‌దేవ్‌పల్లి, మే 17 ప్రభాతవార్త :** ఇతర రాష్ట్రాల నుంచి మద్యం సీసాలు అక్రమంగా తీసుకురావడం చట్టరీత్యా నేరమని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో గత వారం రోజుల నుంచి ఇతర రాష్ట్రాలకు చెందిన 1330 మద్యం బాటిళ్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారని మంత్రి వివరించారు.ఉప్పర్‌పల్లిలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇతర రా ష్ట్రాల నుంచి అక్రమంగా తీసుకొస్తున్న మద్యం మాఫియాపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు.శంషాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇప్పటివరకు 85 కేసులు నమోదు అయ్యాయని ఆయన తెలియజేశారు.

ఇతర రాష్ట్రాల మద్యం రాష్ట్రంలో అమ్మడం నేరమని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో తయారు చేసిన మద్యం బాటిళ్లను మా త్రమే వినియోగదారులు కొనుగోలుచేయాలని ఆయన తెలియజేశారు. విలేకర్ల సమా వేశంలో రాష్ట్రఎక్సైజ్ సూపరిండెంట్ డేవిడ్ రవికాంత్,డిప్యూటీ కమిషనర్ చంద్రయ్య, సత్యనారయణ,శ్రీనివాస్‌రెడ్డి,శ్రీనివాస్‌తోపాటుపలువురు పాల్గొన్నారు.

### మంత్రి సబిత పిఏ అంటూ ఘరానా మోసం

# కాంట్రాక్టు ఇప్పిస్తానంటూ రూ.17.65లక్షలు స్వాహా

**హైదరాబాద్, మే 17,ప్రభాతవార్త:** మంత్రి వ్యక్తిగత సిబ్బందిమంటూ నమ్మించి సమగ్ర శిక్షా అభియాన్ పథకం కింద పాఠశాలల విద్యార్థులకు సంబంధించిన ఉత్పత్తుల కాంట్రాక్టు ఇప్పిస్తామని మోసానికి పాల్పడ్డారు. ఇందుకు ఏకంగా 17.65లక్షల డబ్బును కాజేశారు. బాధిత ఫిర్యాదు మేరకు పోలీసులు వారిపై కేసు నమోదు చేసిన దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన సమగ్ర శిక్షా అభియాన్ పథకం కింద స్కూల్ షూస్ ,బ్యాగులు, సాక్సులు, విద్యార్థులుప్రభుత్వం ఉచితంగా అందిస్తుంది. వీటిని సరఫరా చేసేందుకు హరియాణా రాష్ట్రానికి చెందిన లిబర్టీ షూస్ సంస్థ ప్రతినిధులు విద్యాశాఖ మంత్రికి దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం జికె కుమార్ ,బెల్లి తేజ, ఆంజనేయులు రమేష్‌రెడ్డి అనే వ్యక్తులు కంపెనీ నిర్వాహకులను సంప్రదించారు. జీకె కుమార్ మంనరతి వ్యక్తిగత సహాయకుడిగా, తేజ రెండో సహాయకుడిగా ,ఆంజనేయులు రాజకీయ కార్యదర్శిగా ,రమేష్‌రెడ్డి పిఆర్వోగా పరిచేయం చేసుకుని కాంట్రాక్టు ఇప్పిస్తామని చెప్పి డబ్బును తమ ఖాతాలో వేయించుకున్నారు. అయితే ఇప్పటివరకు కాంట్రాక్టు రాకపోవడంతో తీసుకున్న మొత్తాన్ని ఇవ్వాలని లిబర్టీ ప్రతినిధులు కోరగా తప్పుడు ఇన్వాయిస్‌లతో నమ్మించే ప్రయత్నం చేశారు.

అనుమానం వచ్చిన కంపెనీ వారు ఈవ్యవ హారంపై బంజారాహిల్స్ పిఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఈకేసులో పోలీసులు 7గురు వ్యక్తులపై కేసు నమో దు చేశారు. కాగా జీకేకుమార్ గతంలో మంత్రి వద్ద వ్యక్తిగత సహాయకుడిగా పనిచేసినట్లు సమాచారం.

# ఉల్లి బస్తా రూ.50: మార్కెట్‌లో ధరలు పతనం

### కూలీ ఖర్చులు కూడారాని రైతులు

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** తెలంగాణలో ఉల్లి రైతుల పరిస్థితి దయనీయంగా తయారైంది. ఆరుగాలం కష్టించి పండించిన ఉల్లి పంటకు మార్కెట్‌లో అమ్ముకోవాలని తీసుకెళ్లే కనీసం కూలీ ఖర్చులు రాకపోవడంతో కన్నీటి పర్యాంతమవుతున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో ఉల్లికి గిట్టుబాటు ధరలు లేక రైతాంగం తీవ్ర నష్టాలకు గురవుతున్నారు. మార్కెట్‌లో బస్తాకు కనీసం 100 రూపాయలు కూడా రాకపోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. కరీంనగర్ జిల్లాలో ఒక రైతు ఉల్లిపాయ బస్తాను కేవలం 50 రూపాయలకే అమ్మేయాల్సిన పరిస్థితి తప్పలేదు. జిల్లాలోని శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామ శివారులోని జాతీయ రహదారి పక్కన ఓ రైతు అతి తక్కువ ధరకు ఉల్లి బస్తాలను అమ్మేయడంతో పలువురు వాటి కోసం ఎగబడ్డారు. అసలు విషయానికి వస్తే ఆ రైతు ఉల్లిగడ్డలను అమ్ముకునేందుకు వరంగల్ మార్కెట్‌కు వెళ్లారు. అక్కడ వ్యాపారులు అతి తక్కువ ధరలకు అడగడంతో చేసేదేమీ లేక చివరకు వాటిని తీసుకుని వెళ్లేందుకు రవాణా చార్జీలు కూడా వచ్చే వీలు లేకపోవడంతో జాతీయ రహదారి పక్కన కొత్తగట్టు వద్ద లారీ ఆపి ఉల్లిగడ్డను బస్తా 50 రూపాయలకే అమ్మేశారు. ఈ సంఘటన తెలంగాణలో ఉల్లి రైతుల దుస్థితి అద్దం పడుతోంది. కాగా రాష్ట్రంలో 65 వేల ఎకరాల్లో ఉల్లి సాగవుతోంది. ఇందులో యాసంగి పంట 36 వేల ఎకరాల్లో ఉంది. ఇటీవల రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాలతో దాదాపు 25 వేల ఎకరాల్లో ఉల్లిగడ్డలు పొలాల్లోనే కుళ్లిపోయాయి. అధిక ధరలకు విత్తనం కొనుగోలు చేసి, ఎరువులు, పురుగుమందులు వేసి పంటను కాపాడుకుంటే చేతికంది వచ్చిన తరుణంలో అకాల వర్షాలు రైతులను నట్టేట ముంచాయి.

రాష్ట్రంలోని రంగారెడ్డి, గద్వాల, మహబూబ్‌నగర్, నారాయణపేట్, నాగర్‌కర్నూల్, సూర్యాపేట్, ఖమ్మం, జగిత్యాల, నిజామాబాద్, మహబూబాబాద్, జనగామ, పెద్దపల్లి, ములుగు, భూపాలపల్లి, కరీంనగర్, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట్, నారాయణపేట్, మహబూబ్‌నగర్, వికారాబాద్ తదితర జిల్లాల్లో ఉల్లి సాగవుతోంది. అయితే వర్షాలకు సగానికి పంట కుళ్లిపోయిన పరిస్థితుల్లో మిగిలిన పంటకు అయినా మంచి రేటు వస్తుందని ఆశించినా అది కూడా లేకుండా పోయిందని రైతులు వాపోతున్నారు.

# తెలంగాణ వ్యాప్తంగా 3 రోజుల పాటు ఫిష్ ఫుడ్ ఫెస్టివల్

### రాష్ట్ర పండుగను తలపించేలా ఏర్పాట్లు: తలసాని శ్రీనివాసయాదవ్



**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** మృగశిర కార్తె సందర్భంగా జూన్ నెలలో 8,9,10 తేదీల్లో (మూడు రోజుల పాటు) రాష్ట్ర వ్యాప్తంగా ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌ను నిర్వహించనున్నట్లు మత్స్య,పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ తెలిపారు. ఈ మేరకు ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో బుధవారంనాడు మంత్రి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. నిర్వహణలో భాగంగా అన్ని జిల్లా కేంద్రాల్లో అందుబాటులో ఉండాల్సిన చేప ఉత్పత్తులు,వంటకాలపై విస్తృతంగా చర్చించారు. ఫెస్టివల్ నిర్వహణకు అనువైన ప్రాంతాలు గుర్తించి ఏర్పాటు చేయాలని అధికారులకు తలసాని దేశించారు. ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌లో చేపలు,రొయ్యలతో తయారు చేసిన ఫిష్ ఫ్రై, ఫిష్ కర్రీ, బిర్యాని వంటి అన్ని రకాల వంటకాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. స్వయం ఉపాధి పొందే విధంగా చేపలతో వివిధ రకాల వంటకాల తయారీపై అన్ని జిల్లాలకు చెందిన మత్స్యకారులైన మహిళలకు చేపల వంటకాలపై ఇప్పటికే ఉచిత శిక్షణ ఇచ్చామని పేర్కొన్నారు. వీరి సహకారంతో ప్రతీ జిల్లా కేంద్రంలో 20 నుండి 30 రకాల చేపల వంటకాలతో స్టాల్స్ ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదనంగా ప్రతి చోట విజయ డెయిరీ ఉత్పత్తులతో స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని, ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభానికి ఆయా జిల్లాలకు చెందిన మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ ఫుడ్ ఫెస్టివల్‌కు హాజరయ్యే వినియోగదారులకు ఆహ్లాదం పంచే విధంగా మూడు రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాని,రాష్ట్ర పండుగను తలపించేలా ఏర్పాట్లు ఉండాలని సూచించారు. మత్స్య సహకార సంఘాల సొసైటీ చైర్మన్‌గా నియమితులైన పిట్టల రవీందర్‌ను ఈ సందర్భంగా మంత్రి సత్కరించారు.

# సమస్త సమాచార రిసోర్స్ కేంద్రంగా బ్రాహ్మణ సదన్

### ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి

**హైదరాబాద్ (నాంపల్లి), మే 17 ప్రభాతవార్త:** గోపన్నపల్లిలోని తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమభవనాన్ని ఈ నెల 31 బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రారంభించనున్నట్లు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు ఛైర్మన్, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి తెలిపారు. బొగ్గులకుంటలోని దేవాదాయ ధర్మాదాయశాఖ ధార్మికభవన్‌లోని తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు కార్యాలయంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులతో విస్తృతస్థాయి సమావేశం రమణాచారి నిర్వహించారు. వందలాది సంఖ్యలో హాజరైన వారంతా తమ సంపూర్ణ సహకారాలు అందిస్తామని, ఈ కార్యక్రమం విజయవంతం కావాలని కోరుకున్నట్లు తెలిపారు. దేశంలో ఒక రాష్ట్ర ప్రభుత్వమే పూనుకొని బ్రాహ్మణ భవనం నిర్మించడం ప్రథమమని, తెలంగాణ ప్రభుత్వమే బ్రాహ్మణ సంక్షేమానికి నడుం బిగించడం హర్షదాయకమని రమణాచారి అన్నారు. తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తుసదన్ పేరుతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ భవనం రాష్ట్రంలో భావితరాలకు శాంతిని, భక్తిభావనలు, దైవభక్తిని పెంచేటట్లు ఆధ్యాత్మిక గ్రంథాలు, వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలు వంటి సాహిత్యంతో కూడిన గ్రంథాలయం, సమస్త సమాచార, రిసోర్స్ కేంద్రంగా; భక్తి, ఆధ్యాత్మిక భావజాల వ్యాప్తి, సత్కార్యాలకు, కళ్యాణాలు, ప్రత్యేక శిక్షణా శిబిరాలకు, బోధనా తరగతులకు, సంప్రదాయ తదితర ప్రవచనాల కార్యక్రమాలకు బ్రాహ్మణులు సద్వినియోగం చేసుకోవచ్చునని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్వత్‌సభ అధ్యక్షుడు రాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి, అ॥ల భారత బ్రాహ్మణ ఫెడరేషన్ కోశాధికారి కొండపల్లి కేశవరావు, వి.జగన్‌మోహన్‌రావు, గట్టు శ్రీనివాసాచార్యులు, రఘుకిరణ్, మంగపతిరావు, తులసి శ్రీనివాస్ తదితర వందలాదిమంది ప్రతినిధులతోపాటు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు సభ్యకార్యదర్శి అనిల్‌కుమార్, నిర్వహణాధికారి రఘురామ్‌శర్మ, సభ్యులు పాల్గొన్నారు.



రాష్ట్రవ్యాప్త బ్రాహ్మణ సంఘ ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తున్న డా. కె.వి.రమణాచారి, అనిల్‌కుమార్ రఘురామ్‌శర్మ తదితర పరిషత్తు కార్యనిర్వాహకులు

# ఎపి ఎస్‌ఆర్‌ఎంకు ఎస్ఇఆర్‌బి రీసెర్చ్ ప్రాజెక్టులు

### -10 మంది ప్రొఫెసర్లకు రూ.2.50కోట్ల గ్రాంట్స్ మంజూరు




**మంగళగిరి, మే 17, ప్రభాతవార్త :** ఏపి ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ పరిశోధనా రంగంలో ప్రతిష్ఠాత్మక మైలు రాయిని చేరుకొంది.యూనివర్సిటికి చెందిన సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్లు 10మందికి కేంద్ర ప్రభుత్వం రూ.2.50కోట్ల రీసెర్చ్ గ్రాంట్లు మంజూరు చేసింది.డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీకి చెందిన సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రీసెర్చ్ బోర్డు (ఎస్ఈఆర్బీ)దేశ వ్యాప్తంగా ఉన్న స్టేట్ యూనివర్సిటీలకు ఎస్‌యుఆర్ఈ పథకం క్రింద ఈ గ్రాంట్లను మంజూరుచేసింది.సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాల్లో సృజనాత్మక పరిశోధనలు జరిపే ప్రొఫెసర్లను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అందుబాటులోనికి తెచ్చింది.ఈ ఏడాది గ్రాంట్ల మంజూరుకోసం దేశవ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీల నుంచి సుమారు 2వేల ప్రతిపాదనలు డిఎస్టీకి అందగా అందులోని 466ప్రాజెక్టులకు గ్రాంట్లు మంజూరయ్యాయి.వీటిలో 151 ప్రాజెక్టులు ప్రైవేటు యూనివర్సిటీలవి కాగా అందులో 10ప్రాజెక్టులకు గ్రాంట్లు పొందిన ఘనత ఏపి ఎస్‌ఆర్‌ఎం వర్సిటికి లభించడం విశేషం,వీటి మొత్తం విలువ రూ.2.50కోట్లు మూడేళ్ల కాలపరిమితిలో పరిశోధనలు పూర్తిచేయాలని ఎస్ఈఆర్ మంజూరు ఉత్తర్వుల్లో పేర్కొంది. యూనివర్సిటికి చెందిన 10మంది ప్రొఫెసర్లు రూ.2.50కోట్ల ఎస్ఈఆర్బీ గ్రాంట్లు పొందారు.వీరిలో డాక్టర్ దేబబ్రత ప్రామాణిక్,డాక్టర్ రవికుమార్,డాక్టర్ పంకజ్ భల్లా (ఫిజిక్స్),డాక్టర్ సందీప్ సింగ్, డాక్టర్ పిచ్చయ్య,డాక్టర్ జయశీలన్(బయాలజీ),డాక్టర్ సవ్యసాచి చ క్రవర్తి,డాక్టర్ బస వ్వంత్ (కెమిస్ట్రీ) డాక్టర్ ఉమామహేశ్వర్(సివిల్),డాక్టర్ కౌషిక్ దాస్ (ఎన్విరాన్‌మెంట్ సైన్స్), సందీప్‌కుమార్‌వర్మ(మ్యాథ్స్)లు ఉన్నారు. యూనివర్సిటీలో విద్యార్థులకు పాఠ్యాంశాల బోధనతోపాటు పరిశోధనలకు కూడా పెద్దఎత్తున ప్రాధాన్యత ఇస్తున్నాం.ఇందుకు నిదర్శనంగా ప్రతిష్ఠాత్మకమైన ఎస్ఈఆర్బీ ప్రాజెక్టులకు గ్రాంట్లు మంజూరయ్యాయి.పరిశోధనల పరంగా ముందుకు సాగుతున్న ప్రొఫెసర్లకు అభినందనలు తెలియజేస్తున్నా అన్నారు. ఏపి ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలో సృజనాత్మక ఆవిష్కరణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం.



డిజిపి కార్యాలయంలో జరిగిన మాక్ డ్రిల్‌లో పాల్గొన్న అగ్నిమాపక శాఖ అధికారులు

## డిజిపి కార్యాలయంలో మాక్ డ్రిల్

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** డిజిపి కార్యాలయంలో బుధవారం నాడు మాక్ డ్రిల్ జరిగింది. అనుకోకుండా అగ్నిప్రమాదాలు జరిగతే తక్షణమే చేబట్టాల్సిన చర్య ల గురించి ఈ మాక్ డ్రిల్‌లో అగ్నిమాపక శాఖ అధికారులు డిజిపి కార్యాలయంలోని అధికారులు, సిబ్బందికి వివరించారు. మంటలను ఎలా ఆర్పాలి, అగ్నిమాపక సామాగ్రిని ఎలా వినియోగించాలి, ఆపద లో వున్న వారిని ఎలా కాపాడాలి అనే అంశాలపై వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐజి రమేష్ రెడ్డితో పాటు అగ్నిమాపక శాఖ అదనపు డిజి నారాయణ రావు, డిఎఫ్ఓ శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ అధికారులు నిర్వహించిన మాక్ డ్రిల్ డిజిపి కార్యాలయంలోని అధికారులు, సిబ్బందికి అగ్ని ప్రమాదాలపై ఎంతగానో అవగాహన కలిగించిది.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు 20

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే17:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి. బుధవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 20 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,44,083పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 4802మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,88,76,021మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనానుంచి 8,39,857 మంది కోలుకోగా (99.50శాతం) బుధవారం 28మంది కోలుకున్నారు.మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 115కు చేరింది. బుధవారం జిహెచ్‌ఎంసి పరిధిలో 11పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

## నటి కల్యాణికి మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ నోటీస్

**హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:** నటుడు ఎన్టీఆర్‌పై నటి కరాటే కల్యాణి చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని మూవీఆర్టిస్ట్ అసోసియేషన్ (మా) నోటీసులు ఇచ్చింది. ఎన్టీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం క్రమశిక్షణ ఉల్లంఘన కిందకు వస్తుందని పేర్కొంటూ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు మంచు విష్ణువర్ధన్ బుధవారం నోటీసులు పంపించారు. మూడు రోజులలోగా వివరణ ఇవ్వాలని ఆ నోటీసులో పేర్కొన్నారు.కాగా నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకల సందరభంగా ఖమ్మం లకారం చెరువులో 54 అడుగుల ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే ఎన్టీఆర్ విగ్రహం శ్రీకృష్ణుడి రూపంలో ఉండటంపై పలు హిందూ సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ఈ క్రమంలో ఎన్టీఆర్ విగ్రహ రూపంపై కల్యాణి మాట్లాడుతూ సీనియర్ ఎన్టీఆర్ ఏమైనా నిజమైన కృష్ణుడా అని ప్రశ్నించారు. దీంతో ఈ వ్యాఖ్యలపై వివరణ కోరుతూ విష్ణువర్ధన్ నోటీసులు జారీ చేయడం చిత్రపరిశ్రమలో చర్చనీయాంశమైంది.

## సిఎం కెసిఆర్‌కు అధికారమిస్తే తెలంగాణ మొత్తాన్ని అమ్మకానికి పెడుతున్నాడు

### వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్ మే 17 ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు అధికారం ఇస్తే రాష్ట్రం మొత్తాన్ని అమ్మకానికి పెడుతున్నాడంటూ వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. పేనుకు పెత్తనమిస్తే నెత్తంతా గొరిగినట్లు ఉందన్నారు.నాటి దొరలు బలవంతంగా భూములు దోచుకుంటే, నేతి దొరజీఓలతో భూములు అమ్మేసి, వేల కోట్ల వెనుకేస్తున్నాడన్నారు. రైతులకిచ్చిన అసైన్డ్ భూములను, పరిశ్రమలకు ఇచ్చిన భూములను సైతం వదలడం లేదన్నారు. ప్రభుత్వ ఆస్తులను అమ్మడం అంటే భావితరాన్ని హత్య చేయడంఅన్నారు. భవిష్యత్తు అవసరాలకు భూములే లేకుండా కొల్లగొడుతున్నా రంటూ మండిపడ్డారు. 2014లో ఉన్న ప్రభుత్వం అసైన్డ్ భూములు ఎన్ని, ఇప్పుడు ఉన్న భూములపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# అన్నపూర్ణ స్టూడియోస్, క్యూబ్ సినిమా సంయుక్తంగా
# స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ వర్చువల్ ప్రొడక్షన్ స్టేజ్

ఇండియన్ మీడియా బిజినెస్ దిగ్గజాలు అన్నపూర్ణ స్టూడియోస్, క్యూబ్‌సినిమా .. ఈరెండు సంస్థలు సంయుక్తంగా హైదరాబాద్‌లో ది ఎఎన్నార్, వర్చువల్ ప్రొడక్షన్ స్టేజ్‌ను ఏర్పాటు చేశాయి. స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ ఐసీవీఎఫ్‌ఎక్స్ (ఇన్‌కెమెరా విజువల్ ఎఫెక్ట్స్) వల్ల ఫిల్మ్ మేకర్స్





ప్రొడక్షన్ ప్రాసెస్‌ను సులభతరం చేయటానికి వీలవుతుంది. ఎఎన్నార్ వర్చువల్ ప్రొడక్షన్ స్టేజ్ ఈ విషయంపై 2022 అక్టోబర్ నుంచి రకరకాల ప్రయోగాలు చేస్తోంది.. ఇప్పటికే కొన్ని సినిమాలు యాడ్స్, మ్యూజిక్ వీడియోలను కూడ షూట్ చేసింది.. వాటన్నిటినీ పరిశీలించాక వర్క్‌ఫ్లో సొల్యూ షన్ నాణ్యత బాగుందని ఫిల్మ్ మేకర్స్‌కి అందుబాటులోకి తీసుకొచ్చారు. ఎలాంటి హద్దులు లేకుండా ఫిల్మ్ మేకర్స్ తమ క్రియేటివ్ గోల్స్ అచీవ్ చేయటానికి ఇది ఉపయోగపడుతుంది.. ఈసందర్భంగా క్యూబ్ సినిమా ఫౌండర్ పంచపకేశన్ మాట్లాడుతూ అన్నపూర్ణ స్టూడియోతోకలిసి పనిచేయటం ఆనందంగా ఉందన్నారు. మనదేశంలోనూ, ప్రపంచ వ్యాప్తంగానూ ఉనన ఫిల్మ్ మేకర్స్ కోసం మేం ఈ అత్యాధునిక టెక్నాలజీని పరిచయంచేస్తున్నామని తెలిపారు.

# బిచ్చగాడు-2 ప్రీరిలీజ్ ఈవెంట్

విజయ్ అటోనీ స్వీయ దర్శకత్వంలో బిచ్చగాడు2 సినిమా మే19న విడుదల కానుంది.. అజయ్ అంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్‌పై ఫాతిమా విజయ్ అంటోనీ ఈసినిమాను నిర్మించారు.. విజయ్ అంటోనీకి జోడీగా ఈసినిమాలో కావ్యా థాపర్ నటించారు.. తెలుగులో ఈసినిమాను ఉషా పిక్చర్స్ బ్యానర్‌పై విజయ్‌కుమార్, వీరనాయుడు సంయుక్తంగా మే 19న భారీఎత్తున రిలీజ్ చేస్తున్నా రు. తాజాగా ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌కు అడివి శేష్, ఆకాష్‌పూరి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.. అడివి శేష్ మాట్లాడుతూ, ఉషా పిక్చర్స్ నాయుడు గారికి థాంక్స్ అన్నారు.. సురేష్‌గారు నా కెరీర్ ప్రారంభం నుంచి అండగా ఉన్నారని అన్నారు. బిచ్చగాడు సినిమాలో నంబర్




ప్లేట్ సీన్ నాకు చాలా ఇష్టం అన్నారు. ఈచిత్రం కోసం ఫాతిమా, విజయ్‌గార్లుచాలా ప్రాణంపెట్టి చేశారన్నారు.. కావ్య తెలుగులో చాలా పెద్ద హీరోయిన్ అవుతుందన్నారు. 19న బిచ్చగాడు 2 సినిమా థియేటర్లలో రాబోతోందని తెలిపారు. కార్యక్రమంలో విజయ్ అంటోనీ మాట్లాడుతూ, తెలుగుప్రేక్షకులు చూపిస్తున్న అభిమానానికి థాంక్స్ అన్నారు. కమర్షియల్ సినిమాలు తీయటం చాలా ఈజీ అనుకుంటారని, కానీ పూరి జగన్నాథ్‌గారు అద్భుతంగా తీస్తుంటారని అన్నారు. ఆయన కుమారుడు ఆకాష్‌పూరి ఇక్కడకు రావటం ఆనందంగా ఉందన్నారు.. ఈచిత్రం అందరికీ నచ్చేలా ఉంటుందన్నారు. ఫాతిమా విజయ్ ఆంటోనీ మాట్లాడుతూ, విజయ్ అంటోనీకి తెలుగు ప్రేక్షకుల నుంచి ఎక్కువ ప్రేమ వస్తుందన్నారు.. బిచ్చగాడు సినిమాను పెద్దహిట్ చేశారన్నారు.ఆడియెన్స్ ఆయన్ని ప్రోత్సహిస్తూనే ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ విజయ్, కావ్యా థాపర్, లిరిక్ రైటర్ భాషాశ్రీ తదితరులు మాట్లాడారు.

# 'తారంగ' రిలీజ్‌కు రెడీ



ఎస్ ఆర్‌కె ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మితమువుతున్న చిత్రం తారంగ.. షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది.. ఈ సందర్భంగా తెలుగు ఫిల్మ్‌ఛాంబర్ లో యూనిట్ మీడియాతోమాట్లాడింది.. సీనియర్ హీరో సుమన్ మాట్లాడుతూ ఈచిత్రం చాలా బాగా నచ్చిందన్నారు. తక్కువ సమయంలోనే చిత్రం పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైందన్నారు.. ఈచిత్రం లో నిరా ్మత శ్రీనివాస్‌రెడ్డి ఒక మంచి పాత్ర పోషించారు.. ఈసినిమాలోకథ,మాటలు, ఫైట్స్ ప్రేక్షకులను రంజింపజేసేలా ఉన్నాయని అన్నారు.. హీరోలుగా నటించిన కట్ల ఇమ్మార్చెల్, కట్ల డాండి బాగా నటించారని అన్నారు. హీరోయిన్ కొత్త అమ్మాయి జా.నాగేశ్వరుని చాలా బాగా నటించిందన్నారు. ఈచిత్రం త్వరలోనే ప్రేక్షకులముందుకు రాబోతోందని అందిరికీ నచ్చేలా ఉంటుందన్నారు. సీనియర్ నటి కవిత మాట్లాడారు. జూలై నెలలో విడుదల చేయటానికి సన్నాహాలుచేస్తున్నామని నిర్మాత శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.




# 'బేబీ' మూవీ థర్డ్ సింగిల్

మాస్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఎస్కేఎన్ నిర్మాణంలో ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ తదితరులు నటిస్తున్న చిత్రం బేబీ... ఈచిత్రం నుంచి ఇప్పటికే రెండు పాటలు విడుదలై మంచి స్పందన అందుకున్నాయి.. ఇపుడు ప్రేమిస్తున్నా.. అనే మూడ పాటను తాజాగా విడుదలచేశారు. ఈపాటను నేషనల్ క్రష్ రష్మిక మందన్నా చేతులమీదుగా విడుదల



చేశారు.. కార్యక్రమంలోమారుతి మాట్లాడుతూ, ఒక్కోపాట, ఒకో ్క ప్రమోషన్ జనాల్లోకి రీచ్ అవుతోందన్నారు.. ఒక్కోపాటకు మిలియన్ వ్యూస్ వస్తున్నాయని తెలిపారు. ఇలాంటి గొప్ప కంటెంట్‌ను సాయి రాజేష్ తీశారన్నారు. టీం అంతా కష్టపడుతోందని అన్నారు.. సందీప్‌రాజ్ మాట్లాడుతూ, ఇది నాకు ప్రత్యేకమైన ఈవెంట్ అన్నారు. యూనిట్‌కు ఆల్‌దిబెస్ట్ అన్నారు.. సాయి రాజేష్, రష్మిక మందన్నా, ఆనంద్ దేవరకొండ, నిర్మాత ఎస్కేఎన్, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య, సురేష్, ఎడిటర్‌విప్లవ్ నైషధం, సింగర్ శ్రీరామచంద్ర, రోహిత్, సంగీత దర్శకుడు విజయ్ బుల్గానిన్ తదితరులు మాట్లాడారు.

# తండ్రీ కొడుకుల ఎమోషనల్ జర్నీ



వీరయ్య అంగవైకల్యంతో ఇబ్బంది పడుతున్నా కొడుకుని మాత్రం ఎంతో ప్రేమగా చూసుకుంటూ ఉంటాడు.. వీరయ్య కొడుక్కి మాత్రం విమానం ఎక్కాలని ఆలోచనలతోఎపుడూ తన చుట్టూ ఉన్నవారిని ప్రశ్నిస్తూనే ఉంటాడు.. తండ్రిని కూడ విమానం ఎక్కించమని బతిమాలుకుంటూ ఉంటాడు.. బాగా చదువుకుంటే నువ్వే విమానం ఎక్కవచ్చని కొడుకుతో అంటుంటాడు వీరయ్య. తండ్రీ కొడుకుల మధ్య అసలు ఈ విమానం సంగతి ఏంటి తెలుసుకోవాలంటే విమానం సినిమా చూడాల్సిందే అంటున్నారు మేకర్స్..తాజాగా ఈచిత్రం టీజర్‌ను విడుదల చేశారు. తండ్రి పాత్రలో సముద్రఖని నటించగా, కొడుకగా మాస్టర్ ధ్రువన్ చేశారు.



**స్వప్న సినిమా నిర్మాణంలో నందిని రెడ్డి దర్శకత్వంలో రాబోతున్న రూపొందిన చిత్రం 'అన్నీమంచి శకుమనములే'.. సంతోష్ శోభన్,మాళవిక నాయర్ ప్రధానపాత్రల్లో నటించారు. మిత్ర వింద మూవీస్ తో కలిసి ప్రియాంకా దత్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. మే 18న (గురువారం) ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా దర్శకురాలు నందినిరెడ్డి మీడియాతో మాట్లాడారు.**

# ఫ్యామిలీ అంతా కలిసి ఎంజాయ్ చేసేలా ఉంటుంది....



**ఫీల్ గుడ్‌ఫ్యామిలీ సినిమా కనుక లైన్ పెద్దగా ఉండదు..ఈచిత్రాన్ని ఎలా కొత్తకోణంలో చూపించబోతున్నారు?**

ఇది కొత్త పాయింట్ నోడౌట్... అందులో రాయటానికి మంచి స్కోప్ ఉంది.. సంతోష్, మాళవికతోపాటు మిగిలిన పాత్రలకూ ప్రాధాన్యత ఉన్న కథ ఇది.. సహజంగా హీరోహీరోయిన్లకు ఫాదర్, మదర్ ఉంటారు. బొమ్మరిల్లులో ప్రకాష్‌రాజ్ పాత్ర. అన్నింటికీ ఇన్‌వాల్వ్ అవుతూ ఉంటుంది. అలాగే అన్ని మంచి శకునములే విషయానికి వచ్చేసరికి పాత్రలన్నీ తీసుకునే నిర్ణయాలకు కనెక్షన్ ఉంటుంది..విక్టోరియా పురం అనే ఊరి కథ. ఆ ఊరికి ఈ పాత్రలకు సంబంధం ఏంటి? లవ్‌స్టోరీకి ఏమిటి సంబంధం? ఇలా అన్ని లింక్‌తోనూ ఉంటాయి.. అసలు ఇలాంటి కథకు చాలా పాత్రలు ఉండటం వారికి తగిన న్యాయం చేయటం అనేదే గొప్ప ఛాలెంజ్.

**విక్టోరియా పురం అనేది కథకు ఏంటి సంబంధం?**

ఆంధ్ర, తమిళనాడు బోర్డర్‌లో ఉన్నదే విక్టోరియాపురం.. కాఫీ తోటలకు ప్రసిద్ధి. అక్కడ చెఫ్ పెట్టే కాఫీని రాణి చాలా ఇష్టంగా తాగుతారు. అలా ఆ ఊరు ఫేమస్ అయ్యింది.. కాఫీ ఎస్టేట్, రెండు కుటుంబాలు, నాలుగు జనరేషన్స్,కోర్టు కేసు ఇలా అన్నిఅంశాలతో ఫ్యామిలీ ఎమోషన్స్‌తోప్రేక్షకులను కట్టిపడేసేలా ఉంటుంది.

**ఇందులోఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారు?**

కథకు కావాల్సిన అంశాలు ఉంటూ కథ జరిగే క్రమంలో అందరికీ ఎమోషన్ కనెక్ట్ అయ్యేలా ఉంటాయి... దాంతోపాటు ఎంటర్‌టైన్ చేశామాలేదా అనేది కూడ చూసుకుంటాను.. అందుకే అన్ని పాత్రలతో అల్లుకుపోతూ అందరినీ మెప్పించే ప్రయత్నం చేశా.. ఓ బేబీలో సెకండాఫ్ కీలకం.. ఇందులో అంతే ప్రేక్షకుల్ని టచ్ చేస్తుంది.

**రచయిత లక్ష్మీభూపాల్‌తో మీ జర్నీ?**

తను నా బ్రదర్ లాంటి వాడు. ఎమోషన్ సీన్స్ బాగా రాయగలడు.. నా సినిమాకు భూపాల్ ప్రేమతో రాస్తాడు.. కథ చర్చించుకున్నపుడు అంచనాల వేయగలడు. అంత ముందు చూపు ఉన్న తనకి.

**చాలా గ్యాప్ తర్వాత వాసుకి, షావుకారు జానకి, గౌతమి వంటి వారిని ఎంపిక చేసుకోవటానికి కారణం?**

వీరందరినీ కథ డిమాండ్ మేరకు తీసుకున్నాం రాజేంద్రప్రసాద్ లాంటి ఆర్టిస్టు ఉంటే వారిస్థాయికి తగినవారు కావాలి.. రావు రమేష్, నరేష్ వీళ్లంతా బిజీగా ఉన్నారు.. వారందరూ ఫ్యామిలీగా ఫీల్‌అయి ఈసినిమాను ఇంట్రెస్ట్‌తోచేశారు. ఇక మాళవిక మదర్ అంజుతో సహాకొత్తవారు అయితే స్క్రీన్‌పై ప్రేక్షకుడు ఎంజాయ్ చేస్తారని తీసుకున్నాం..

**దర్శకులుగా గ్యాప్ రావటానికి కారణం ఉందా?**

నాకు స్క్రిప్టును పూరీగారిలా స్పీడ్‌ఆ రాయటం కుదరదు.. సోలో రచయితగా రాస్తున్నపుడు టైం పడుతుంది.. అందుకే ఇపుడే రచయితల టీమ్‌ను పెట్టుకున్నాను.. ఈసినిమాకు నాకు మంచి ప్లాట్ దొరికింది. నాకు పెద్దగా గ్యాప్ అన్పించలేదు.. ఎందుకంటే ఆ గ్యాప్‌లో కథలు రాసుకున్నా..

**అన్నీ ఫ్యామిలీస్ ఫ్రెండ్లీ కథలేనా? కొత్తవి ఏమైనా చేస్తున్నారా?**

నా నెక్ట్స్ చిత్రం ఊహించని కథతో రాబోతున్నా.. వినూత్నంగా ఉంటుంది

# నరేష్ మళ్లీ పెళ్లి నుంచి మరో సాంగ్

సీనియర్ నటుడు నరేష్ గోల్డెన్ జూబ్లీ ప్రాజెక్టు మళ్లీ పెళ్లి హ్యూజ్ బజ్‌ను క్రియేట్‌చేస్తోంది.. యూనిక్ కథతో తెరకెక్కుతున్న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో పవిత్ర లోకేష్ హీరోయిన్.. మెగా మేకర్ ఎమ్మెస్ రాజు రచన, దర్శకత్వం వహించారు. విజయకృష్ణ మూవీస బ్యానర్‌పై నరేష్ స్వయంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే సినిమాకు సంబంధించిన ప్రమోషన కార్యక్రమాలు జోరుగాసాగుతున్నాయి.. ఫస్ట్‌లుక్, గ్లింప్స్, టీజర్, పాటలు ఇలా ప్రతి ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రం నుంచి కావేరి గాలిలా పాటను విడుదల చేశారు. సురేష్ బొబ్బిలి సంగీతం అందిస్తున్నారు. మనసును హత్తుకునే మెలొడియస్ ట్యూన్‌గా కంపోజ్ చేశారు. నరేష్‌అయ్యర్ ఆలపించిన ఈ పాటకు అనంతశ్రీరామ్ సాహిత్యం ఆకర్షణగా నిలిచింది.. సురేష్ బొబ్బిలి, అరుల్‌దేవ్ కలిసి సంగీతం అందించారు.. జయసుధ, శరత్‌బాబు కీలకపాత్రల్లో కన్పించనున్నారు.. వనిత విజయకుమార్, అనన్య నాగళ్ల, రోషన్, రవివర్మ, అన్నపూర్ణ, భద్రం, యుక్త, ప్రవీణ్‌న యండమూరి, మధు తదితరులు నటిస్తున్నారు. మే 26న ఈచిత్రం థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.








# జయతి ప్రధాన పాత్రలో 'నా ఫ్రెండ్‌దేమో పెళ్లి'

నివృతి వైబ్స్ మంచి వాల్యూస్‌తో ఆడియో, విజువల్ కంటె ంట్‌ను అందించటంలో ఎపటికపుడు తన ప్రతిభను నిరూపించు కుంటూనే ఉంది.. ఈ సంస్థ ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేకమైన స్థానాన్ని సంపా దించుకుంది.. గడచిన రెండేళ్లలో, తెలుగు, హిందీ, తమిళ, కన్నడ భాషల్లో 50కిపైగా మ్యూజిక్ వీడియో సాంగ్స్‌ను అందించింది.. ఇపుడు మరో తెలంగాణ జానపద పాట మ్యూజిక్ వీడియోగా వచ్చింది. నా ఫ్రెండ్ దేమో పెళ్లి.. అంటూ సాగే ఈ పాటలో జయతి ప్రధాపాత్రలో నటించింది.. బుల్లితెరపై వెన్నెల ప్రోగ్రామ్‌తో తిరుగులేని క్రేజ్, ఇమేజ్‌ను దక్కించుకున్న జయతి ఈ సాంగ్‌లో అద్భుతమైన హావ భావాలతో, మూమెంట్స్‌తో కట్టి పడేసింది.. ఈ మధ్యకాలంలో విడుదలైన సెన్సే షనల్ పాటలకు సంగీతాన్ని అందిస్తున్న మ్యూజిక్ డైరెక్టర్ బీమ్స్ సిసిరోలియో నా ఫ్రెండ్‌దేమో పెళ్లి. సాంగ్‌కు సంగీత సారధ్యం అందించారు.. శ్రావణభార్గవి అద్భుతంగా ఆల పించారు. యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేస్తూ డిజిటల్ మాధ్య మంలో ఒక బిలియన్ వ్యూస్ ఉన్న ఫ్లాట్‌ఫామ్స్ నివృతి వైబ్స్ సొంతం చేసుకుంది.. 2024 పూర్తయే సరికి 150 పైచిలుకు మ్యూజిక్ వీడియో సాంగ్స్ ను అందించటానికి సన్నాహాలు చేస్తున్నట్టు తెలిపారు.



# రూ.2 కోట్లతో వాటర్ పౌంటేన్ల ఏర్పాటుతో నగరానికి నూతన శోభ : కలెక్టర్
## -నగర సుందరీకరణతో పాటు వాయుకాలుష్య నివారణ చర్యలు

ప్రభాతవార్త-ఏలూరు : ఏలూరు నగరాన్ని సుందరీకరణ చేయడమే కాకుండా నగరంలో వాయు కాలుష్యం తగ్గించేందుకు దోహదపడేలా సుమారు రూ. 2 కోట్లతో ఏడు ప్రాంతాల్లో వాటర్ పౌంటేన్లు ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక సిఆర్.రెడ్డి పబ్లిక్ స్కూల్ నుంచి పాత బస్టాండు, తంగెళ్లమూడి వంతెన, కండ్రికగూడెం సెంటర్, అశోక్ నగర్ వంతెన ప్రాంతాల్లో నగరపాలక సంస్థ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు నగర వాసులకు స్వచ్ఛమైన గాలి, మంచి వాతావరణాన్ని అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నగరంలో అశోక్ నగర్ వంతెన దౌను, తంగెళ్లమూడి వంతెన వద్ద, జూట్



మిల్లు సెంటర్లో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం(ఎన్ సిఎపి) నిధులతో, పాత బస్టాండు సెంటర్, ఫైర్ స్టేషన్ సెంటర్ లో నగరపాలక సంస్థ నిధులతో, కండ్రికగూడెం, సిఆర్.రెడ్డి పబ్లిక్ స్కూల్ సెంటర్ వద్ద ఈడా నిధులతో వాటర్ పౌంటేన్ల నిర్మాణాలను త్వరితగతిన చేపట్టి పూర్తిచేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఒక్కొక్క వాటర్ పౌంటేన్ 30 లక్షల రూపాయల అంచనాతో చేపట్టడం జరుగుతుందన్నారు. నగరంలో పాత బస్టాండు, జూట్ మిల్ సెంటర్, కండ్రికగూడెం, తంగెళ్లమూడి, శాంతినగర్, ప్రాంతాల్లో వాయు కాలుష్యం ఎక్కువగా ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఈమేర ఆ ప్రాంతాల్లో వాటర్ పౌంటేన్లు ఏర్పాటు ద్వారా కొంతమేర వాయు కాలుష్యాన్ని నియంత్రించవచ్చన్నారు. అదే విధంగా జెడ్పి కార్యాలయం సమీపంలో నిర్మిస్తున్న వాటర్ పౌంటేన్ నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట నగర మున్సిపల్ కమీషనరు ఎస్.వెంకటకృష్ణ, ఎస్ ఇ వెంకటేశ్వరరావు, డిఇ సత్యనారాయణ, ఎఇ రాఘవేణి, తదితరులు ఉన్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# పట్టణంలోశివారు ప్రాంతాలకు
## మంచినీరు సమస్య రాకుండా చర్యలు



భీమవరం మే 17 ప్రభాతవార్త : పట్టణ శివారు ప్రాంతాలకు త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా పక్క ప్రణాళికతో నీటి సరఫరా జరగాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ శ్రీమతి పి ప్రశాంతి భీమవరం అభివృద్ధి పనులపై మున్సిపల్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకాష్ నగర్, దుర్గాపురం, బీసీ కాలనీ, రాయలం, తదితర ప్రాంతాల ప్రజలకు వేసవిలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలన్నారు. త్రాగునీటి కొరతపై జేకెసి, స్పందన ద్వారా అందుతునాయన్నారు. త్రాగునీటి సమస్యపై స్పందనలో ఫిర్యాదులురాని విధంగా నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాంతాల వారిగా జనాభా ప్రాతిపదికన నీటి సరఫరాను లెక్కించి అందుకు తగినన్ని ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలన్నారు. ప్రతి పనికి ఒక నిర్ణీత కాలం ఉంటుందని, రెడ్మిక్స్ వేసిన తర్వాత వారం రోజుల్లో తారు పోయాల్సి ఉంటుందని, ఎందుకు నిర్ణీత గడువులో పనులు జరగడం లేదని ఇంజనీరింగ్ అధికారులను నిలదీశారు. ప్రతి షాపు ముందు ఫెవర్ బ్లాక్స్ ఏర్పాటు చేయాలని పలు సమావేశాల్లో ఆదేశించిన నేటి వరకు ఆచరణ కాకపోవడంపై ఒకింత అసహనాన్ని వ్యక్తం చేశారు. యుద్ధ ప్రాతిపదికన ఫెవర్ బ్లాక్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ట్రేడ్ లైసెన్సు రెన్యువల్స్, కొత్తవి జారీ విషయంలో ప్రత్యేక శ్రద్ధవహించాలన్నారు. డ్రైనేజ్ నిర్మాణాలకు ప్రణాళికను రూపొందించి సమర్పించాలన్నారు. లోసరి రోడ్ ఆర్ అండ్ బి రోడ్డు మొదలయ్యే ప్రాంతంలో రోడ్డు పక్కన చెత్తను తొలగించి అడ్డుగా జిఏ షీట్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. లోసరి రోడ్డు లోని చిన్న వంతెన కల్వర్టు పక్కన పెద్ద ఎత్తున చెత్తను డంపు చేస్తున్నారని దాన్ని తొలగించి చైల్డ్ లింక్ మెష్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ దేవరకొండ అఖిల, భీమవరం మున్సిపల్ కమిషనర్ ఎస్.శివరామకృష్ణ, జిల్లా పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారి ఆర్ విజయ్, ఏసిపి గౌర్, డి.ఇ నారాయణరావు, ఎం.ఇ త్రినాధరావు పాల్గొన్నారు

# మత్స్య కారులు ప్రభుత్వ పథకాలతో
# ప్రగతి సాధించాలి



ముదునూరి ప్రసాదరాజు : ప్రభాతవార్త నరసాపురం : ప్రభుత్వం అందిస్తున్న ఫలాలను సద్వినియోగం చేసుకొని మత్స్యకార కుటుంబాలు ఆర్థికంగా , విద్యాపరంగా అభివృద్ధి చెందాలని, రేవు ముత్యేలారావు ఐఏఎస్ ను ఆదర్శంగా తీసుకోవాలి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు అన్నారు. వేట నిషేధ సమయంలో మత్స్యకార భరోసా అండగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ శ్రీమతి పి.ప్రశాంతి అన్నారు. బుదవారం స్థానిక అల్లూరి కళ్యాణ మండపంలో జరిగిన జిల్లా స్థాయి మత్స్యకార భరోసా ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు తో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీమతి పి.ప్రశాంతి పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీమతి పి. ప్రశాంతి మాట్లాడుతూ మత్స్యకారులకు ఆర్థిక భరోసాను కలుగజేసే విధంగా వేట నిషేధ కాలంలో మత్స్యకార భరోసా సాయాన్ని ప్రభుత్వం అందజేయడం జరుగుచున్నదన్నారు. జిల్లాలో 1,635 మంది లబ్ధిదారులకు ఒక్కరికి 10 వేల రూపాయలు చొప్పున 1.63 కోట్ల రూపాయలను ఈరోజు జరిగిన కార్యక్రమం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి విడుదల చేయడం జరిగిందన్నారు. వీరిలో మొగల్తూరు మండలంలో 690 మంది, నరసాపురం మండలంలో 945 మంది లబ్ధిదారులు ఉన్నట్లు తెలిపారు. రాష్ట్ర చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు వెన్నుదన్నుగా నిలవాలనే లక్ష్యంతో వివిధ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరుగుచున్నదన్నారు. పశ్చిమగోదావరి జిల్లా 19 కిలోమీటర్ల మేర తీరప్రాంతం కలిగి ఉందన్నారు. నరసాపురం, మొగల్తూరు మండలాల్లో విస్తరించి ఉన్న సముద్ర తీర ప్రాంతంలో 3,500 వరకు మత్స్యకార కుటుంబాలు ఉన్నాయన్నారు. వీరిలో 1,635 మంది లబ్ధిదారులకు నేడు మత్స్యకార భరోసాను లబ్ధిదారుల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. అలాగే 2022 - 23 ఆర్థిక సంవత్సరంలో 1,407 మంది లబ్ధిదారులకు 1.40



కోట్ల రూపాయలను మత్స్యకార భరోసా కింద ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వంలో లబ్దిదారులు 80 వేలమందికి 104.62 కోట్లు ఇస్తే ఈ ప్రభుత్వంలో లక్షా 23 వేల 5 వందల మంది లబ్ధదారులు గుర్తించి సుమారు 6 కోట్లు అందించినట్లు తెలిపారు. ప్రజలు ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను గమనించి ప్రభుత్వానికి అండగా నిలవాలని ఈ సందర్భంగా చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు కోరారు. ఈ సందర్భంగా పొన్నపల్లి ఎటిగట్టు ప్రతిష్టత పనులు పరిశీలించారు. ప్రధానమంత్రి మత్స్యకార సమృద్ధి యోజన పథకం ద్వారా 75 వేల విలువచేసే ద్విచక్ర వాహనాలను ఆరు మంది లబ్ధిదారులకు 40 శాతం సబ్సిడీ ద్వారా ఈ సందర్భంగా పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఎంబిసి చైర్మన్ పెండ్ర వీరన్న, సబ్ కలెక్టర్ ఎం సూర్య తేజ, డిప్యూటీ ట్రైనీ కలెక్టర్ దేవరకొండ అఖిల , మత్స్యశాఖ జెడి ఆర్జీవిఎస్ ప్రసాద్, మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షులు అంద్రాజు చల్లారావు, వైస్ ప్రెసిడెంట్ నాగిడి భానుమూర్తి, నరసాపురం మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి బర్రి శ్రీ వెంకటరమణ, జడ్పిటిసి తిరుమాణి బాపూజీ, మున్సిపల్ కమిషనర్ కె వెంకటరావు, తహసిల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ ఎంపీడీవోలు వైవి శివప్రసాద్ యాదవ్, డాక్టర్ ఆర్వీ ఆనంద్ కుమార్, ఎంపిపి మైలబత్తుల సోనీ, నాయకులు దొంగ మురళీకృష్ణ గోరు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు

# చెరువులోకి దిగి వ్యక్తి మృతి

గోపాలపురం మే 17, (ప్రభాతవార్త): గేదెల కోసం చెరువులోకి దిగిన వ్యక్తి ప్రమాదవశాత్తు నీట మునిగి మరణించిన సంఘటన మండలంలోని గుడ్డిగూడెం గ్రామంలో జరిగింది. ఎస్సై రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం ముప్పిడి శ్రీను అనే వ్యక్తి ఉదయం సుమారు 10 గంటల సమయంలో గేదెలను మేపేందుకు పాకాల చెరువు వద్దకు తోలుకెళ్లాడన్నారు. గేదెలు చెరువులోకి దిగి ఎంతసేపటికి పైకి రాకపోవడంతో వాటి కోసం దిగిన శ్రీను ప్రమాదవశాత్తు నీట మునిగి ఊపిరాడక మరణించినట్లు చెప్పారు. చుట్టు ప్రక్కల ప్రజలు రక్షించేందుకు ప్రయత్నించేలోపు అప్పటికే శ్రీను మరణించినట్లు అతని భార్య రమణ తమకు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై రామకృష్ణ చెప్పారు. దీనిపై నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామన్నారు.

# లావేటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం

కైకలూరు మే 17 (ప్రభాతవార్త) నియోజకవర్గ కేంద్రమైన కైకలూరు పట్టణంలోని రైల్వే స్టేషన్ లో మండుటెండలో వేసవికాలంలో ప్రయాణికులకి దాహాన్ని తీర్చేందుకు బుధవారం లావేటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ఓబీసీ రాష్ట్ర నాయకుడు శ్రీ లావేటి వీర శివాజీ ప్రారంభించారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు రెండో విడత కూడా చలివేంద్రం ఏర్పాటు చేశానని తెలిపారు. కైకలూరు నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నానని ఇంకా కొనసాగిస్తానని లావేటి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు కాపవరపు శివకుమార్, సర్వేశ్వరరావు, మైనార్టీ నాయకులు ఎండి ఇక్బాల్, కైకలూరు నియోజకవర్గం ఎస్సీ నాయకుడు వాసపల్లి సతీష్ కన్నా, రజక సంఘం నాయకులు గుడికందుల నాగేశ్వరరావు, కోటేశ్వరావు మాస్టర్, కలిదిండి చంటి, బాలాజీ, కడలి శ్రీనివాసరావు, భార్గవ్ కుమార్, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు తుపాకుల సోమాచారి పాల్గొన్నారు.

# జిల్లాలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించండి : కలెక్టర్
## -గ్రీవెన్స్ అర్జీల ఎండార్స్మెంట్ లో తప్పులు దొర్లితే చర్యలు తప్పవు


ప్రభాతవార్త-ఏలూరు : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా జగనన్న కు చెబుదాం కార్యక్రమం అమలపై ప్రత్యేకమైన దృష్టి సారిస్తుందని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్నవెంకటేష్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ ని గౌతమి సమావేశ మందిరం నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతితో కలిసి జిల్లాలోని ఆర్డీవోలు, తాసిల్దార్లు ఎంపీడీవోలు, పోలీస్ అధికారులు, మండల స్థాయి అధికారులతో జగనన్నకు చెబుదాం కార్యక్రమం అమలు పై జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ మే 9వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలో పగడ్బందీగా నిర్వహించడానికి అవసరమైన చర్యలు చేపట్టారని చెప్పారు. ప్రతి సోమవారం గ్రీవెన్స్ అర్జీల పరిష్కారం నాణ్యత, స్పష్టతతో, ఎండార్స్మెంట్ ఉండాలని అధికారులకు కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు. గ్రీవెన్స్ అర్జీని 24 గంటల్లోగా ఓపెన్ చేయాలని, అలాగే సమస్యను పూర్తిగా చదివి, క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఫోటోలతో సహా నాణ్యతతో, రీ ఓపెనింగ్ లేకుండ, అర్జీదారుడు సంతకముతో ఎండార్స్మెంట్ ను అప్లోడ్ చేయాలని తెలిపారు. జిల్లాలో గ్రీవెన్స్ అర్జీలలో ఇటీవల రీఓపెనింగ్ లు ఎక్కువగా రావడం గమనించడం జరిగిందని తెలిపారు. జిల్లా, మండల శాఖల అధికారులు దృష్టి పెట్టి రీ ఓపెనింగ్ అర్జీలు లేకుండా చూడాలని కలెక్టర్



అధికారులను ఆదేశించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి సంబంధించిన వెబ్ సైట్ లో పొందు పరచిన అంశాలను, వీడియో కాన్ఫిరెన్స్ లో పవర్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించడం జరిగింది. ఈ సమావేశం లో తెలుసుకున్న అంశాలను మండల అధికారులు జగనన్నకు చెబుదాం పక్రియను నిర్వహిస్తున్న క్రింద సిబ్బందికి సమావేశం ఏర్పాటు చేసి అంశాలను తెలియ పరచాలని కలెక్టర్ సూచించారు. గ్రీవెన్స్ సమస్యలపై ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించని అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. జిల్లా కేంద్రం, మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన ఆడిట్ కమిటీలు ప్రతి సోమవారం గడిచిన వారంలో వచ్చిన అర్జీలను ఆడిట్ చేసి అదే రోజు సాయంత్రానికల్లా నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో ఏవిఎస్ఎస్.మూర్తి, జడ్పీ సీఈవో రవికుమార్, డిఆర్డిఎ పిడి విజయరాజు, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన రావు, వ్యవసాయ శాఖ జె. రామకృష్ణ, డిఎల్డిఓ రమణ, డీఎస్పీ శ్రీనివాసులు, వివిధ జిల్లా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

కైకలూరు మే 17 (ప్రభాతవార్త) : కైకలూరు జగనన్న కాలనీ లో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ లు గుత్తేదారుల కు సూచించారు. మండల కేంద్రమైన కైకలూరు జగనన్న గ్రీన్ విలేజ్ ను వారు బుధవారం పరిశీలించారు. ఈ కార్యక్రమం లో దూలం వినయ్, వల్లూరి మధు తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణహితమైన అలవాట్లు చేసుకోవాలి

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** ప్రతీ ఒక్కరూ పర్యావరణ హితమైన అలవాట్లు చేసుకోవాలని అటవీ శాఖ లాగింగ్ డివిజన్ స్థానిక ప్రభుత్వ వెదురు, టింబర్ డిపో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు వి.భానుప్రకాష్, అరుణ అన్నారు. భారత ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యావరణ హిత జీవనశైలి అనే కార్యక్రమంలో భాగంగా స్థానిక అటవీ శాఖ ప్రభుత్వ వెదురు, కలప డిపో సిబ్బంది బుధవారం పట్టణంలోని అల్లూరి సీతారామరాజు మున్సిపల్ పార్కు, జిల్లా పరిషత్ హైస్కూలు ప్లస్ క్రీడామైదానాల్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయాన్నే వాకింగ్, యోగా, వ్యాయామం కోసం వచ్చే ఔత్సాహికులకు అవగాహన కల్పించారు. పర్యావరణానికి అనుకూలంగా ఏడు నేపథ్యాల గురించి వివరించారు. పర్యావరణ



హిత జీవనశైలిపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అప్ల్యాండ్ క్షత్రియ సేవా సమితి అధ్యక్షుడు గోరింట విజయరామరాజు, విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ ఎం.నరసింహరాజు, అల్లూరి సీతారామరాజు, పార్క్ వ్యాయామ ఇన్ఛార్జ్ అల్లూరి రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వార్షిక కేలండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఆళ్ళ నాని

ప్రభాతవార్త-ఏలూరు : దేశంలో ఎక్కడా లేని విధంగా ఏడాది పొడవునా ఏ నెలలో ఏ సంక్షేమ పథకాల లబ్ది అందిస్తున్నామనేది సంక్షేమ క్యాలెండర్ ద్వారా ముందుగానే ప్రకటించి తదనుగుణంగా ఆయా పథకాలను అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ళ కాళీ కృష్ణ శ్రీనివాస్ (నాని) అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన సంక్షేమ కేలెండర్ ను ఆళ్ళ నాని బుధవారం స్థానిక శ్రీరామ్ నగర్లోని తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆళ్ళ నాని మాట్లాడుతూ మేనిఫెస్టోలో చెప్పిన 98.44 శాతం హామీలను ఇప్పటికే ప్రభుత్వం అమలు చేసిందన్నారు. సంక్షోభాలెన్ని వున్నా చెప్పిన సమయానికి పథకాలను అందించడం సీఎం జగన్ కు దక్కుతుందని మరెవరికీ సాధ్యం కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం లబ్ధిదారులకు అందేలా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం అమలు చేసే అన్ని సంక్షేమ పథకాలను సంబంధించిన వివరాలన్నీ ఈ క్యాలెండర్లో పొందుపరిచారని తెలిపారు. సంక్షేమ పథకాలను ఏ నెలలో సంబంధిత అధికారులు లబ్దిదారులకు అందజేయాలో షెడ్యూల్ వివరిస్తూ క్యాలెండర్లో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి ఎస్.భవాని, జిల్లా పౌర సంబంధాల అధికారి ఆర్వీఎస్.రామచంద్రరావు, డివిజనల్ పౌర సంబంధాల అధికారి సిహెచ్ కె.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



# మైసన్నగూడెంలో గడప గడపకు మన ప్రభుత్వం

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** మండలంలోని మైసన్నగూడెంలో బుధవారం చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నది లేనిది ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు మంజూరవుతాయన్నారు. జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, సర్పంచ్ శింగులూరి హైమావతి, మండల వైసీపీ అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, మండల కన్వీనర్ గురజాల పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో మామిడి రైతులకు ధరలు లేక విలవిల

మొగల్తూరు మే 17 ప్రభాతవార్త : అధిక వర్షాలు మంచు కారణంగా మండలంలో సుమారు నాలుగు వేల ఎకరాల మామిడితోట రైతులు ఆందోళన చెందుతున్నారు అప్పు చేసి మామిడి తోటలు కొనుగోలు చేశామని ధరలు లేవన్నారు అంతేకాకుండా గత మూడు సంవత్సరాల క్రితం నుండి మామిడి కాయ లో పురుగులు రావడంతో కొనేవారు లేక ఇబ్బందులు పడుతున్నారు రంగున్న మామిడి కాయ మంచు కారణంగా రంగు మారిపోవటంతో కొనేవారు కొనుగోలు చెయ్యడం లేదని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు ఆరునెలల పాటు చంటి పిల్లల పెంపకం లాగా చూసికొంటు సమయానికి మామిడి తోటకు మందులు పిచికారి వేసేవారిమని అన్నారు తీరా మామిడి పంట చేతికొచ్చేసరికి అధిక వర్షాలు,మంచు, మామిడి పండు పై ఈగలు వాలడంతో కాయలో పురుగు ఉండటంతో తినేవారు ఇబ్బంది పడుతున్నారు అన్నారు మొగల్తూరు మామిడికి ఉన్న పేరు ఎక్కడా లేదన్నారు ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని మరియు మామిడి కాయలను ఎక్స్ పోర్టు కల్పించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు

# ఉపాధి కూలీలకు సదుపాయాలు కల్పించాలి

పెనుమంట్ర, మే-17, ప్రభాతవార్త: పని ప్రదేశంలో టెంట్ గాని ఫస్ట్ ఎయిడ్ కిట్ బాక్స్ గాని వివిధ రకాల సదుపాయాలు లేవని జుత్తిగ ఉపాధి హామీ కూలీలు కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు కే సుబ్బరాజు , సంఘం నాయకులు జి వెంకటేశ్వర్లు లకు మొరపెట్టుకున్నారు. మండలంలోని జుత్తిగలో పని ప్రదేశంలో పర్యటించి ఉపాధి కూలీల యొక్క సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సుబ్బరాజు , వెంకటేశ్వర్లు లు మాట్లాడుతూ గతంలో పనిచేసిన రోజులకి పే స్లిప్పులు పనిముట్లకు అద్దెలు ఇచ్చేవారని, ప్రస్తుతం అవి ఏమి కనబడలేదని అన్నారు. గతంలో కేంద్ర బడ్జెట్లో నాలుగు శాతం , తర్వాత మూడు శాతం తర్వాత రెండు శాతం ప్రస్తుతం వన్ పాయింట్ ఫైవ్ ఈ పథకానికి నిధులు కేటాయించినట్లు సమాచారం ఉందన్నారు. ప్రస్తుతం జాబ్ కార్డుదారులకి వంద రోజులు పని చెప్పాలంటే బడ్జెట్ రూ 2 లక్షల 40 వేల కోట్లు కేటాయించాలని అధికార లెక్కలు చెబుతా ఉన్నాయని అన్నారు. కానీ ప్రస్తుతం కేటాయించింది 60 వేల కోట్లు మాత్రమే కేటాయించి 33 శాతం కోత విధించిందని అన్నారు. గతంలో 20 మందికి ఒక గ్రూపు కి ఒక మేటు చొప్పున పనిచేయించేవారని అన్నారు. ప్రస్తుతం 60 మందికి ఒక గ్రూపు ఏర్పాటు చేసి దేనికి సైట్ సూపర్వైజర్ అని పేరు మార్చి స్మార్ట్ ఫోన్ ద్వారా పని వద్ద ఫోటో ద్వారా మస్టర్ వేయడం పని ప్రాంతంలో స్మార్ట్ ఫోన్ సిగ్నల్ లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. 2021 - 202 2 లో రూ 98467.85 కోట్లు కేటాయించారని తెలిపారు. ప్రస్తుతం ధరలు విపరీతంగా పెరుగుతున్న సందర్భంలో ప్రతి కుటుంబానికి 200 రోజులు పని కల్పించి ప్రతిరోజు ప్రతి మనిషి యొక్క ఇంటికి రోజుకి రూ 600 కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు సుప్రీంకోర్టు చెప్పిన ప్రకారంగా కనీస వేతనం రూ. 26000 ఇవ్వాలని ఉ ఒడగా కింద స్థాయిలో రాజకీయ పార్టీలు సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో అమలు చేయడానికి వీరికి



చేతులు రావడంలేదని ఎద్దేవా చేశారు. రానున్న రోజుల్లో దీనిపై ఉపాధి హామీ కూలీలను కలుపుకొని పెద్ద ఎత్తులో న్యాయమైన పోరాటాలకు చేస్తామని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జి దుర్గ , కే లక్ష్మి , జి లక్ష్మి , జి నర్సమ్మ , టి సుమలత , జి మాణిక్యం , ట జి రామ తులసి , జే నాగలక్ష్మి , సిహెచ్ సుబ్బలక్ష్మి , ఏ ముసలమ్మ , జె సూర్యారావు , బి దానేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ చెరువు ప్రాంతవాసులకు మంచినీటి సరఫరా



నిడమర్రు, మే 17, ప్రభాతవార్త : మండలంలోని చానమిల్లి శివారు ఎల్లమ్మ చెరువు ప్రాంత ప్రజలు మంచినీటి కోసం ఇబ్బందులు పడుతుండటంతో ఈ విషయం తెలిసిన జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు వాటర్ ట్యాంకర్ ద్వారా మంచినీటిని సరఫరా చేశారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు డాక్టర్ మురళీ, గౌతు వెంకన్నబాబు, జనసైనికులు పాల్గొన్నారు.

**ఉప్పాకపాడులో...:**

ఉంగుటూరు మండలం ఉప్పాకపాడు గ్రామంలోనూ జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు గ్రామస్తులకు బుధవారం వాటర్ ట్యాంకర్ ద్వారా మంచినీటిని సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఎమ్పీటీసీ ఇంటి మంగరాజు, టి.నాగు, సత్తి మణికంఠ, రవి, ముత్యాలు, జి.గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20వ తేదీన గురుకుల విద్యాలయాలలో పరీక్షలు.

లింగపాలెం ప్రభాతవార్త మే 17...ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయంలో సమస్త చే నిర్వహించబడుతున్న పాఠశాలల్లో 5 6.7.8 తరగతులకు జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం కు మరియు డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం కు 2023 24 సంవత్సరమునకు ప్రవేశానికి నిర్వహించబడు ఏపీ ఆర్ ఎస్ సి ఏ టి 2023 ఏపీఆర్జేసీ అండ్ డి సి సి ఈ టి 2023 ప్రవేశ పరీక్షల హాల్ టికెట్స్ విడుదల చేయడమైనది విద్యార్థి ఐడి మరియు పుట్టిన తేదీలతో హెచ్ టి టి పి ఎస్ఏ://పీ ఆర్ ఎస్. ఎ పి సి ఎఫ్ ఎస్ ఎస్. ఇన్ సైట్ నుంచి హాల్ టికెట్స్ పొందవలెను పరీక్ష తేదీ ఈనెల 20న అన్ని జిల్లా కేంద్రాలలో పరీక్షా కేంద్రానికి ఒక గంట ముందు తప్పనిసరిగా చేరుకోవాలి బ్లూ లేక బ్లాక్ బాల్ పాయింట్ పెన్లు వెంటతెచ్చుకోనవలెను సెల్ఫోన్ మరియు ఇతర పరికరములు అనుమతించబడవు ఒక్క నిమిషం ఆలస్యం అయినా పరీక్షలకు అనుమతించబడువని ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల ( బాలికలు) నాగిరెడ్డిగూడెం ప్రిన్సిపల్ ఎం సురేష్ బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు వివరాలకు. 995 9666 156 సంప్రదించగలరు

## పెన్షన్ దారులు ఈకేవైసీ చేయించుకోవాలి

పెనుమంట్ర, మే-17, ప్రభాతవార్త: ప్రభుత్వ పింఛనుదారులకు సమర్థవంతమైన సేవలు అందించుటకు ప్రభుత్వము ఈకేవైసి విధానమును ప్రవేశపెట్టినందున పెనుమంట్ర మండలములోని పింఛనుదారులందరు పెనుగొండ ఉప ఖజానా కార్యాలయమునకు ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ మరియు పెన్షన్ పేమెంట్ ఆర్డర్ తో వెళ్ళి ఈ కేవైసి చేయించుకొవలని పెనుమంట్ర మండల ప్రభుత్వ పింఛనుదారుల సంఘము అధ్యక్షులు తామాడ సత్యనారాయణ తెలిపారు. ఇలా చేయించుకొనని పింఛనుదారులకు పింఛను చెల్లింపు నిలిపివేయబడ వచ్చునని తామాడ తెలిపారు.

## సోమేశ్వరుని లక్ష పత్రిపూజ



భీమవరం టౌన్ మే 18 ప్రభాతవార్త : వైశాఖమాసం త్రయోదశి సందర్భంగా పంచారామ క్షేత్రమైన శ్రీఉమా సోమేశ్వర జనార్ధన స్వామివారికి లక్ష పత్రిపూజ నిర్వహించారు. ఆలయ ఈవో చాగంటి సురేష్ నాయుడు పర్యవేక్షణలో అర్చకులు చెరుకూరి రామకృష్ణ, వేలూరి వెంకటకృష్ణ నరసింహశర్మ అధ్వర్యంలో పలివెల కృష్ణమూర్తి, కుమారుడు మాధవగుప్తా దంపతులచే స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం లక్ష పత్రిపూజ, లక్ష కుంకుమార్చన, జ్యోతిర్లింగార్చన నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

## మాజీమంత్రి శ్రీ రంగనాథ రాజును సన్మానించిన సుదీర్ రెడ్డి




పెనుమంట్ర, మే-17, ప్రభాతవార్త: ఆచంట ఎమ్మెల్యే, మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు మంగళవారం సాయంత్రం పెనుమంట్ర గ్రామంలో నిర్వహిస్తున్న హనుమాన్ జయంతి వారోత్సవాల్లో భాగంగా స్వామి వారిని దర్శించుకున్నారు. శ్రీ హనుమాన్ కు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రథోత్సవాన్ని ప్రారంభించారు. శ్రీ రంగనాథరాజును ఉత్సవ కమిటీ సభ్యులు మరియు తేతలి సుధీర్ రెడ్డి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, మోహన్ రెడ్డి, హరి ప్రసాద్ రెడ్డి, సాయి నారాయణరెడ్డి, రాంబాబు చిరంజీవి రెడ్డి, శ్రీనివాసరెడ్డి, గోపిరెడ్డి,ఎంపీపీ కర్రీ వాసురెడ్డి పాల్గొన్నారు.

## వేసవి ఎండలకు అప్రమత్తంగా ఉండాలి

**నిడమర్రు, మే 17, ప్రభాతవార్త :** వేసవి ఎండలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిడమర్రు ఎంపీడీవో పీవీవీ.ప్రకాష్ సూచించారు. బుధవారం ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడారు. మండలంలో ఉన్న ప్రజలు పని ఉంటేనే బయటకు రావాలని, వడగాల్పులకు మరికొన్ని రోజులు వీచే అవకాశం ఉందన్నారు. ఉదయం 9 గంటల లోపు, తిరిగి సాయంత్రం 5 గంటలు దాటిన తర్వాతే పనులు పూర్తి చేసుకోవాలని హితవు పలికారు.

## ఆంజనేయ స్వామివారికి చక్రస్నానం




జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో శ్రీహనుమద్ జయంతి సహిత కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా ఆఖరి రోజైన బుధవారం స్వామివారికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. మండపంపై ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై అర్చక స్వాములు స్వామివారి ఉత్సవమూర్తిని తోడ్కొని వచ్చి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. తదనంతరం శ్రీస్వామివారి పుష్కరిణిలో చక్రస్నానం కార్యక్రమం జరిగింది. సాయంత్రం 7 గంటలకు ప్రత్యేక పూజలతో విద్యుద్దీప అలంకరణ మధ్య కనుల పండువగా తెప్పోత్సవం నిర్వహించారు. దేవస్థానం ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రం వద్ద పలువురు భక్తులు మజ్జిగ సేవించారు. మధ్యాహ్నం 1 గంట వరకు దేవస్థానానికి వివిధ సేవల రూపేణా 60వేల 497 రూపాయలు ఆదాయం సమకూరింది. నిత్యాన్నదాన సత్రంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ధర్మకర్తలు కర్పూరం రవి, పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావు పర్యవేక్షణలో తగిన ఏర్పాట్లు చేశామని ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షురాలు కీసరి సరిత విజయభాస్కర్‌రెడ్డి, కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

## జగనన్నకు చెబుదాం కాల్ పై దర్యాప్తు



కొయ్యలగూడెం, మే-17, ప్రభాతవార్త: జగనన్నకు చెబుదాం కాల్ ద్వారా వచ్చిన ఫిర్యాదు మేరకు ఎక్సైజ్ శాఖ అధికారులు బుధవారం బయ్యన్న గూడెం గ్రామంలో విచారణ చేపట్టారు. వివరాలలోకి వెళితే బయన గూడెం లోని జగనన్న కాలనీ నిర్మాణ ప్రాంతంలో ప్రభుత్వ మద్యం దుకాణం నిర్వహిస్తున్నారని దీనివల్ల తాము ఇబ్బందులు పడుతూ ఇళ్లను నిర్మించుకోలేకపోతున్నామని ప్రజలు తెలిపారు. మందుబాబులు వీర రంగంతోపాటు ఇళ్ల స్థలాల్లో అసాంఘిక కార్యకలాపాలు పాల్పడుతున్నారని అన్నారు. దీనిపై స్పందన కార్యక్రమంలోఆరు నెలల క్రితం ఫిర్యాదు చేసినట్లు మహిళలు తెలిపారు. అయితే సమస్య పరిష్కారం కాకపోవడంతో తిరిగి జగనన్నకు చెబుదాం ద్వారా మరో మారు ఫిర్యాదు చేశామని అన్నారు. దీంతో ఎక్సైజ్ శాఖ డిపో కి చెందిన ఎస్ఐ అబ్దుల్ ఖలీల్, ఎయం ఆర్ దుర్గాప్రసాద్ సిబ్బందితో కలిసి వచ్చి స్వయంగా విచారణ నిర్వహించారు. అయితే గతంలో స్పందనలో ఇచ్చిన ఫిర్యాదుకు తమ వాంగ్మూలం తీసుకోకుండానే సిబ్బంది ఫిర్యాదు క్లోజ్ చేసినట్లు ప్రజలు అధికారుల వద్ద ఆరోపించారు. ప్రస్తుతం జగనన్న ఇళ్లను నిర్మించు కోలేకపోతున్నామని దీనిపై సంబంధిత శాఖా అధికారులు వెంటనే స్పందించి మద్యం దుకాణాన్ని ప్రజలకు ఏ విధమైన నష్టం కలగని ప్రదేశంలో ఏర్పాటు చేసుకోవాల్సిందిగా సూచించారు. దీనిపై వీఆర్వో తెల్లం గంగారత్నం సమక్షంలో ప్రజల వద్ద నుంచి అధికారులు ఫిర్యాదు స్వీకరించారు. గ్రామస్థులకు మద్దతుగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోతన తాతారావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు తుమ్మలపల్లి గంగరాజు, ఉపసర్పంచ్ కోరుకొండ లలిత మద్దతుగా నిలిచి మద్యం దుకాణాన్ని వేరే ప్రాంతానికి తరలించాలని అదేవిధంగా ప్రతిష్టాత్మకమైన స్పందన పై వచ్చిన ఫిర్యాదును పక్కదో పట్టించిన ఎక్సైజ్ శాఖలోని అధికారులపై సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉప సర్పంచ్ కోరుకొండ లలిత, డ్వాక్రా గ్రూపు లీడర్లు, వార్డు నంబర్స్ నక్కా లక్ష్మి ప్రసన్న, తోట విజయ లక్ష్మీ, దాసరి సుబ్బాయమ్మ, తోంట కృష్ణ, వుక్కుర్తి నీలయ్య, బాలం సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### కలెక్టర్ వెంకటేష్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఏలూరు డిఎస్పీ శ్రీనివాసులు



ప్రభాతవార్త-ఏలూరు : ఏలూరు డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఇ. శ్రీనివాసులు బుధవారం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. డిఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ 1991 బ్యాచ్ కు చెందిన తాను ఆయా జిల్లాల్లో పనిచేశానన్నారు. ప్రస్తుతం పులివెందులలో పనిచేస్తూ బదిలీపై ఏలూరుకు రావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకటేష్, డిఎస్పి శ్రీనివాసులు అభినందించారు.

## జర్నలిస్టులకు సహాయ సహకారాలు అందిస్తాం



పెనుమంట్ర, మే-17, ప్రభాతవార్త: పోడూరు మండలం తూర్పు పాలెం క్యాంప్ కార్యాలయం లో చెరుకువాడ శ్రీ రంగనాథరాజును ఆయన క్యాంప్ కార్యాలయంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు బుధవారం కలిశారు గత ప్రభుత్వంలో మీడియా ప్రతినిధులకు ఇళ్ల స్థలాల పేరుతో ఖాళీ పట్టాలని చేతిలో పెట్టి ఇళ్ల స్థలాలు కేటాయించకుండా మోసం చేసారని తెలిపారు. ఇందుకు జర్నలిస్టుల కష్టాలను గుర్తించి వారికి మండల హెడ్ క్వార్టర్స్ నందు స్థలాలు కేటాయించడమే కాకుండా ఇల్లు నిర్మించుకునే విధంగా తన సహాయ సహకారాలు అందిస్తానని అండగా ఉ ంటానని శ్రీ రంగనాథరాజు భరోసా ఇచ్చారు. వీరితోపాటు పెనుమంట్ర మండలం ఎంపీపీ కర్రీ వాసు రెడ్డి గారు పాల్గొన్నారు.

## పట్టణం లో ధాత్రుత్వం ఎక్కువ



భీమవరం మే 18 ప్రభాతవార్త : భీమవరం పట్టణంలో దాతృత్వం ఎక్కువ అని, పేద విద్యార్థులకు చేయూతనివ్వడంలో దాతలు ముందు ఉంటారని ఈ ఏడాది మున్సిపల్ హైస్కూల్లోని పదో తరగతి విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, ఆ ప్రతిభ వంతులను ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు అభినందించడం మరింత ప్రోత్సాహమని మున్సిపల్ కమిషనర్ ఎం శివరామ కృష్ణ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో మున్సిపల్ హైస్కూల్లో పదో తరగతిలో ప్రతిభ చాటిన 9 మంది విద్యార్థులను అభినందించారు. జిల్లా కేంద్రం అయిన సందర్భంలో ఇటువంటి ప్రగతి రావడం ఒక స్పూర్తి అని, ప్రతి ఏడాది స్వచ్ఛంద సంస్థలు, దాతలు పేద విద్యార్థులకు పూర్తి సహకారం అందిస్తున్నారని, దాతలు అందించే దాతృత్వనికి విద్యార్థులు మంచి ఫలితాలే నిదర్శనమని కమిషనర్ అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ 6 మున్సిపల్ హైస్కూల్లో 9 మంది విద్యార్థులు విశేష ప్రతిభ చటారని, వారిని అభినందించామని, అరసవల్లి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో వారికి బహుమతులను అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో అరసవల్లి సుబ్రహ్మణ్యం, ప్రదానోపాద్యాయులు కే వెంకటరావు, పిబి శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పారిజాతగిరిలో గజ వాహన సేవ


**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాతగిరిలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం నిత్య హోమాలు, వసంతోత్సవం, చక్రస్నానం, మహాపూర్ణాహుతి, గజ వాహన సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉభయదారులుగా అబ్బిన దత్తాత్రేయ - సత్యవతి, బూరుగుపల్లి రవీంద్ర - శ్యామల, కోటపోతుల బాబి శ్రీనివాస్ - లక్ష్మీ దంపతులు వ్యవహరించారు. ఆలయ అర్చకులు నల్లూరి రవికుమారాచార్యులు దాతలకు స్వామివారి శేష వస్త్రాలు, ప్రసాదాలు అందించి వేద పండితులతో సన్మానించారు. సాయంత్రం రూపాదేవి శిష్య బృందం, సభ్యులు కూచిపూడి భరత్‌నాట్య ప్రదర్శన చేశారు. స్వామివారి కి గజవాహనంపై తిరువీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. శ్రీసత్యసాయి పవన్ ఈ పూజా కార్యక్రమాన్ని జరిపించారని ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు తెలిపారు.

## రాష్ట్ర వ్యాప్తంగా మానవత సంస్థ సేవలు



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : మావనత సంస్థ 2004లో జంగారెడ్డిగూడెంలో 108 మంది సభ్యులతో ప్రారంభమై నేడు ర్హాష్ట వ్యాప్తంగా 80వేల మంది సభ్యులతో విస్తరించి పేద వారికి అన్ని రకాల ఉపయోగపడుతూ ఎన్నో సేవలందిస్తోందని మానవత వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్.రామచంద్రారెడ్డి తెలిపారు. జంగారెడ్డిగూడెం మానవత సంస్థ అధ్యక్షుడు మహంకాళి రంగప్రసాద్ మానవత సంస్థ తరపున స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం వ్యవస్థాఫక అధ్యక్షుడు రామచంద్రరెడ్డి & రపారంభించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ గంగాధర్, మానవత ప్రధాన కార్యదర్శి మహంకాళి శ్రీనివాస్, రీజియన్ చైర్మన్ అయినాల వెంకటరమణమూర్తి, దల్లి రామాంజనేయరెడ్డి, కెజె.మాథ్యూస్, ఎలికె తాతారావు, టివిఎ.గోపాలరావు, ఆకుల ధరన్మరాజు, త్రిపుర రమేష్, దల్లి కేదారేశ్వరరెడ్డి, రామాంజనేయరెడ్డి (కడప) తదితరులు పాల్గొన్నారు.

## నూకాలమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలు



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం శ్రీచక్రసహిత శ్రీనూకాలమ్మ వారి ఆలయంలో నాల్గవ వార్షిఖోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం అమ్మవారు విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధానార్చకులు మనోజ్ శర్మ బృందం వివిధ కార్యక్రమాలను జరిపారు. కాగా, గురువారం అమ్మవారి మూల విరాట్‌కు అష్టోత్తర, శతకలశాభిషేకం, విశేష సౌభాగ్య ద్రవ్యాలతో అభిషేకాలు, నీరాజన మంత్రపుష్పం, వేద దర్బారు సేవ, చతుదర్వేద స్వస్తి, తీర్థప్రసాద వితరణ, స్వర్ణవర్ణపూర్ణ కవచాల అలంకరణలో అమ్మవారి దివ్య దర్శనం ఉంటుందని ఆలయ అర్చకులు మనోజ్ శర్మ తెలిపారు. ఆలయ కమిటి చైర్మన్ రాజాన సత్యనారాయణ (పండు) మాట్లాడుతూ అమ్మవారి ఆలయానికి భూమా వేణుగోపాలరావు - పద్మావతి, భష్ట్రమా దిలీప్‌కుమార్ - లక్ష్మీవిజయకుమారి, భష్ట్రమా మహేంద్రబాబు - శ్రీలక్ష్మి దంపతులు రూ.25,116లు విరాళంగా అందజేశారన్నారు. పూజా కార్యక్రమాల్లో ఆలయ కమిటి సభ్యులు, శ్రీనూకాంబిక సేవా బృందం సభ్యులు పాల్గొన్నారు.

## కాగితాలతో బొమ్మలు తయారీ



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** మండలంలోని లక్కవరం శాఖ గ్రంథాలయంలో బుధవారం వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా ఉదయం విద్యార్థులతో నీతి కథలు చదివించడం, అనంతరం కాగితాలతో బొమ్మలు తయారు చేయించారు. ఎ.నాగేంద్రకుమార్ మాస్టారు విద్యార్థులను పేపరు కాగితంతో బొమ్మలు తయారు చేసే విధానాన్ని వివరించారు. పలువురు విద్యార్థులు పాల్గొన్నారని గ్రంథ పాలకుడు ఎం.రియాజ్ తెలిపారు.

## దత్తత పిల్లలకు మంచి జీవితాన్ని అందించండి : కలెక్టర్ వెంకటేష్



ప్రభాతవార్త-ఏలూరు :దత్తత పాప కొండాలమ్మను దత్తత తల్లిదండ్రులు మంచి విద్యా బోదనలు ఇప్పించి, మంచి భవిష్యత్తు కల్పించాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ కోరారు. బుధవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో దత్తత స్వీకరణ కార్యక్రమంలో భాగంగా చట్ట ప్రకారం అన్ని అర్హతలతో దరఖాస్తు చేసుకున్న కేరళ రాష్ట్రానికి చెందిన రవీంద్ర పిళ్లే, ఉషా రవీంద్ర దంపతులు ఆడపిల్ల దత్తత కోసం 2015వ సంవత్సరంలో అర్జీ చేసు కోవడం జరిగింది. జిల్లా బాలల సంరక్షణ గృహంలో ఉన్న కొండాలమ్మ అనే 9 సంవత్సరాల పాపను జిల్లా మెజిస్ట్రేట్ మరియు జిల్లా దత్తత అధికారైన జిల్లా కలెక్టర్ సమక్షంలో వారికి అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ దత్తత తల్లిదండ్రులకు కలెక్టర్ అభినందనలు తెలియజేసి, కొండలమ్మ కు మంచి విద్యాబోధనలు చెప్పించి మంచి భవిష్యత్తు కల్పించాలని కలెక్టర్ కోరారు. రవీంద్ర పిళ్లే ఆర్మీలో పనిచేసి రిటైర్ అయ్యారు. ప్రస్తుతం ప్రైవేటు కంపెనీలో సెక్యూరిటీ సర్వీసెస్ అందిస్తున్నారు. ఇతని భార్య ఉషా రవీంద్ర గృహిణిగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ లలిత, డిసిపిఓ సిహెచ్ సూర్య చక్రవేణి, రక్షణ అధికారి రాజేష్, ఈవో మల్లిక పాల్గొన్నారు.

## మొబైల్ మజ్జిగ చలివేంద్రం ప్రారంభం




ఉంగుటూరు (నిడమర్రు), మే 17, ప్రభాతవార్త : వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు మొబైల్ మజ్జిగ చలివేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణపురం, కైకరం, పూళ్ళ, కురెళ్ళగూడెం, భీమడోలు మార్కెట్‌లో బస్టాప్‌ల వద్ద నిలబడిన ప్రయాణీకులకు మజ్జిగను సరఫరా చేశారు. ఏర్పాటు చేసి ప్రయాణీకులకు మజ్జిగ పంపిణీ చేశారు. జనసైనికులు ప్రత్తి మదన్ పాల్గొన్నారు.

## నేడు నిడమర్రులో గడప గడపకు మన ప్రభుత్వం

నిడమర్రు, మే 17, ప్రభాతవార్త : మండల కేంద్రమైన నిడమర్రు సచివాలయ పరిధిలో గురువారం సాయంత్రం 4 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు బువ్వనపల్లి క్యాంపు కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, అధికారులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది హాజరు కావాలని కోరారు.

## మానవ సేవ యే మాధవ సేవ దిశగా



లింగపాలెం (చింతలపూడి) ప్రభాతవార్త మే 17 : చింతలపూడి మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన పిల్లం రేణుక అనే గ్రామ వాలంటీర్(సచివాలయం 1- క్లస్టర్ 18) ఒకవైపు వాలంటీర్ భాద్యతలు చేపడుతూ మరోవైపు తనలోని సేవాభావాన్ని చూపుతున్నారు..వయసు నిండిన వృద్ధులకు వారవారం వారి నిత్యావసరాలు తీరుస్తూ వారికి తోచిన సాయం చేస్తున్నారు..ఆమె సేవాగుణాన్ని అభినందిస్తూ ఆ గ్రామ పంచాయతీ సర్పంచ్ , సెక్రటరీ, సచివాలయం సిబ్బంది మరియు, గ్రామస్తులు సన్మానించారు..రేణుకను ఆదర్శంగా తీసుకుని ప్రతి యువత వృద్దులపట్ల దయచూపాలని, వారి ఇంటిలోని వృద్దులను ఆదరించాలని ఆ గ్రామ సర్పంచ్ ప్రసంగించారు...అందరు నిస్సహాయులైన వృద్దులపట్ల కనికరం చూపుతూ తోచిన సేవ చెయ్యాలని రేణుక కోరారు

## మానసిక వ్యాధులు మరియు వాటి లక్షణాలను గ్రామాల్లో గుర్తించాలి.



లింగపాలెం (చింతలపూడి) మే 17... చింతలపూడి మండలం రాఘవాపురం పీహెచ్సీలో మానసిక వ్యాధులు మరియు వాటి లక్షణాలను గ్రామాలలో ఎలా గుర్తించాలి రోగికి కౌన్సిలింగ్ ఎలా ఇవ్వాలి అనే అంశాలపై మానసిక వైద్య విభాగం ఏలూరు సైకాలజిస్ట్ సోషల్ డి తిరుపతి స్వామి మానసిక వ్యాధులపై అవగాహన కల్పించడం జరిగింది పి.హెచ్.సి వైద్యాధికారి కిరణ్ చైతన్య ఆధ్వర్యంలో ఈ అవగాహన సదస్సు నిర్వహించడంజరిగింది ఈ సందర్భంగా సోషల్ వర్కర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు ఎమ్మెల్యే హెచ్ పిలు మానసిక వ్యాధిగ్రస్తులను ఎలా గుర్తించడం మరియు మానసిక వ్యాధులు మొదలగు మానసిక వ్యాధులపై పూర్తి అవగాహన కల్పించడం జరిగింది సి హెచ్ ఓ లు హెచ్ వి హెల్త్ అసిస్టెంట్లు ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు ఎం ఎల్ హెచ్ పి మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# మట్టి ట్రాక్టర్ల,లారీల, స్పీడుకు ,బ్రేకులు పడేనా....

## పరిమితికి మించిన లోడుతో దూసుకుపోతున్న లారీలు, ట్రాక్టర్లు .... కాసుల మత్తులో అధికార యంత్రాంగం .... సమాచారం ఉన్న పట్టించుకోని వైనం

ఉండి. మే.18.. ప్రభాత వార్త .:మండలంలో మట్టి ట్రాక్టర్లు , లారీలు ,స్పీడ్ కు ,వాహనదారులు,ప్రజలు,బెంబేలెత్తిపోతున్నారు .గ్రామీణ, రాష్ట్రీయ, జాతీయ రహదారులపై పరిమితికి మించిన మట్టిలోడుతూ ట్రాక్టర్లు, లారీలు ,రాత్రి ,పగలు తేడా లేకుండా మితిమీరిన వేగంతో దూసుకుపోతున్నాయి. వాహనదారులు, ప్రజలు, వివిధ పనుల మీద రోడ్లపైకి రావాలంటేనే బెంబేలెత్తిపోతున్నారు .రోజు వందలాది ట్రాక్టర్లు, లారీలు,మట్టిలోడుతో మితిమీరిన వేగంతో రాకపోకలు సాగించడంతోమట్టి ట్రాక్టర్లు, లారీల, రూపంలో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో అని ప్రజలు, వాహనదారులు ,ఆవేదన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పరిమితికి మించిన మట్టిలోడు వేయడం వల్ల రోడ్లపై మట్టి గడ్డలు పడి ప్రమాదాలకుదారితీస్తున్నాయి అన్నట్లుగాఎటువంటి అతిశక్తి లేదు.రోడ్లపై పడిన మట్టి గడ్డలు వేసవి తాపానికి ఎండి దుమ్ము ధూళిగా మారుతుంటే దుమ్ము ధూళి కళ్లల్లో పడటంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు ఢీ కొట్టిన సంఘటనలు మండలంలో కోకొల్లలుగా ఉన్నాయి . మట్టి ట్రాక్టర్లు ,లారీలు ,అతివేగం కారణంగా ఉండి మెయిన్ పంటకాలువలో దూసుకుపోయిన సందర్భాలు ,మట్టి ట్రాక్టర్లు లారీలు, ఢీ కొట్టి కాళ్లు చేతులు విరిగిపోయినటువంటి కాకుండా ప్రాణాలుసైతం గాలిలో కలిసిపోయిన సందర్భాలు ఉన్నాయనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు మండల పరిధిలోని చెరుకువాడ, అత్త మూరు ,ఉండి ,ఉప్పులూరు, నుండి వందలాది ట్రాక్టర్లు, లారీలు,అక్రమంగా మట్టిని భీమవరం పరిసర ప్రాంతాలకు మితిమీరిన వేగంతో, అధిక లోడుతో,రాష్ట్రీయ, జాతీయ రహదారులపై, రాకపోకలు సాగిస్తున్న ,రెవెన్యూ అధికారులు గానీ, మైనింగ్ అధికారులు గానీ ,రవాణా శాఖ అధికారులు గానీ ,పోలీస్ శాఖ అధికారులు గానీ పట్టించుకున్న పాపాన పోలేదని ప్రసారం మండలం జోరుగా సాగుతుంది .ఎటువంటి అనుమతులు లేకుండాఅక్రమంగా మట్టి రవాణా జరుగుతుందో ప్రభుత్వ





ఆదాయానికి భారీగా గండి పడుతుందని విమర్శలు మండలంలో జోరందుకున్నాయి.వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణాలు సాగిస్తుంటే ఎక్కడికక్కడే నిలుపుదల చేసి హెల్మెట్ కొనుగోలు చేయించడమే ,జరిమానం విధించడం చేసే పోలీసులు, రవాణా శాఖ అధికారులు మట్టి ట్రాక్టర్లు, లారీలు, హెచ్చరించిన అతి వేగంగా, పరిమితికి మించిన లోడుతో దూసుకుపోతుంటే ,ఏం చేస్తున్నారనేవిమర్శలు సామాన్య మానవుడు నుండి విద్య, ఉద్యోగ వర్గాల్లో సైతం తల ఎత్తటం కోసమేరుపుగా చెప్పుకోవచ్చు .అక్రమ మట్టి వ్యాపారస్తులతమ మట్టి ట్రాక్టర్లు, లారీల ,సాధ్యమా రాకపోకలకు సాగించేందుకు ఆయా శాఖల అధికారులకు పెద్ద మొత్తం లోమామూళ్లు చెల్లిస్తున్నారనేప్రచారం మండలంలో జోరుగా సాగుతుంది .దాని కారణంగానేమట్టి లారీలు ట్రాక్టర్లు మితిమీరిన వేగంతో అధిక లోడుతో రాకపోకలు సాగిస్తున్న నిమ్మకు నీరుత్తున్నట్లు వ్యవహరిస్తున్నారనే ప్రచారం జోరు అందుకుంది . సామాన్య వాహనదారులపై తమ ప్రతాపం చూపించే పోలీసు, రవాణాశాఖ అధికారులు ,మట్టి ట్రాక్టర్లు, లారీలు, మీద కూడా చూపించాలని ప్రజాసంఘాల నాయకులు ,అభ్యుదయవాదులు, స్వచ్ఛంద సంస్థల నాయకులు ,కోరుతున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, మైనింగ్, రవాణా శాఖ, పోలీస్ శాఖ ,అధికారులు స్పందించి అధిక స్పీడు, పరిమితికి మించిన లోడుతో రాకపోకలు సాగిస్తున్న మట్టి ట్రాక్టర్లు, లారీలపై,కొరడా ఝులిపించాలని ,మట్టి ట్రాక్టర్లు, లారీల వల్ల ప్రమాదాల బారిన పడి ప్రజలు వాహనదారుల ప్రాణాలు గాల్లో కలిసిపోకముందే తగు చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు ,అభ్యుదయవాదులు,స్వచ్ఛంద సంస్థల నాయకులు కోరుతున్నారు .

## కుల మతాలకతీతంగా సేవ చేయడమే లక్ష్యం

### మానవతా వ్యవస్థాపన అధ్యక్షులు ఎన్. రామచంద్రారెడ్డి



దేవరపల్లి మే 17(ప్రభాతవార్త):కుల మతాలకు అతీతంగా సేవ చేయడమే మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ లక్ష్యమని మానవత సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్.రామచంద్రారెడ్డి అన్నారు. కోస్టల్ బ్యాంకు ఆర్థిక సహకారం మరియు దాతల సహకారంతో మానవతా సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఫ్రీజర్ బాక్సులు, శాంతి రథం, భద్రపరచుటకు నిర్మించిన భవనాన్ని ప్రధాన దాత కోస్టల్ లోకల్ ఏరియా బ్యాంక్ చీఫ్ మేనేజర్ టి. శివ నాగేశ్వరరెడ్డి ప్రారంభించారు. ఫ్రీజర్లు భద్రపరిచే వేదికను కోస్టల్ బ్యాంక్ మేనేజర్ కేతా శ్రీనివాస్ ప్రారంభించారు. శాంతి రథం భద్రపరిచే ప్రాంతాన్ని మానవత జిల్లా అధ్యక్షులు గంగాధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు ఎన్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని మానవత్వంతో ఆదుకోవడం మానవతా సంస్థ ప్రధాన లక్ష్యం అన్నారు. సమాజంలోని అందరూ శాంతితో జీవించేలా, మానవతా సంస్థలు పనిచేయాలన్నారు. కుల మత వర్గ భేదాలు లేకుండా సంస్థలోని సభ్యులందరూ కలిసిమెలిసి పని చేయాలన్నారు.

## కొనే నాథుడు లేక అగచాట్లు

చాట్రాయి, ప్రభాత వార్త : ఈ ఏడాది బంగినపల్లి మామిడి రైతులు కుదేలయ్యారు. బంగినపల్లి మామిడి కి గతంలో ఈ ప్రాంతంలో మంచి డిమాండ్ ఉండేది. కానీ ఈ ఏడాది బంగిడిపల్లి రైతులకు కాలం కలిసి రాలేదు. అకాల వర్షాలు మామిడి రైతులను అతలా కుతలం చేశాయి. ఒకప్పుడు మార్కెట్లో మహారాజుగా పిలవబడే బంగిలిపల్లి మామిడి నేడు కొనే దిక్కులేని పరిస్థితి ఏర్పడింది. రైతులకు కోత ఖర్చులు కూడా రాకపోవడంతో పంట కొందరు కోయటమే మనమేగా కొంతమంది రోడ్లమీద పోసి వెళ్ళిపోతున్నారు. లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటను చివరి వరకు కాపాడుకునేందుకు రైతులు అష్ట కష్టాలు పడగా చివరకు చిల్లు గవ్వ రాని పరిస్థితి ఏర్పడింది. కనీసం సొమ్ము చేసుకునేందుకు రైతుల పడుతున్న కష్టం చెప్పనలివి కాకుండా ఉంది. ప్రస్తుతం మార్కెట్లో తోతాపూరికి తప్ప ఇక మరి ఇతర మామిడి రకాల కు



డిమాండ్ లేకుండా పోయింది. దీంతో మామిడి రైతుల ఆవేదన వర్ణనాతీతంగా మారింది. ఈ ప్రాంతంలో బంగినపల్లి తోటలో సుమారు 5000 ఎకరాలకు పైగా ఉ ఒడగా కొనే నాథుడు లేక బోరున వినిపిస్తున్నారు. అకాల వర్షాల వల్ల మంగు రావడంతో పాటు కాయ కొద్ది రోజుల్లోనే కుళ్ళిపోతుందని అందువల్లే కొనలేకపోతున్నావని వ్యాపారులు చెప్తుండగా ఆకాల వర్షాలు వల్ల దెబ్బతిన్న మమ్మల్ని ఆదుకోవాలంటూ రైతులుప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ఈ విధంగా బంగినపల్లి రైతులు నష్టపోవడం ఇటీవల కాలంలో ఇదే తొలిసారిగా చెప్పవచ్చు. అయితే మామిడి సాగు గురించి, తెగుళ్ల గురించి చెప్పే నాథుడు లేకుండా పోయారని ఉ ద్యానవన శాఖ అధికారులు కేవలం కాగితాలకే పరిమితం అయ్యారని మామిడి రైతు గోడు వినిపించుకునే పరిస్థితిలో లేరని రైతులు వాపోతున్నారు. నష్టపోయిన రైతులను వివరాలు సేకరించి ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## పొన్నపల్లి ఏటిగట్టు పనులు పరిశీలన

నరసాపురం – ప్రభాతవార్త : నరసాపురం పొన్నపల్లిలో నిర్మిస్తున్న ఏటిగట్టు పనులను జిల్లాకలెక్టర్ పి. ప్రశాంతి రాష్ట్రప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు బుధవారం సాయంత్రం పరిశీలించారు. రూ.27 కోట్లతో పొన్నపల్లి ఏటిగట్టును పునర్మిస్తున్న విషయం తెలిసిందే. ఈ పనులను ఇటీవలే ప్రారంభించారు. వర్షాలుపడేలోగా పనులు చకచకా ముందుకు సాగాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రధానమంత్రి మత్స్యకార సమృద్ధియోజనా పథకం ద్వారా 75 వేలు రూపాయలు విలువచేసే ద్విచక్ర వాహనాలను ఆరుగురు లబ్దిదారులకు 40శాతం సబ్సిడిపై



పంపిణీచేసారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు యంఈఓ హైమావతి

ప్రభాత వార్త పెరవలి మండలం : పెరవలి మండలంముక్కామల గ్రామంలో బుదవారం ప్రభుత్వ విద్యార్థులను చేర్పుచుటకు ఉపాధ్యాయులు అడ్మిషన్ డ్రైవ్ నిర్వహించారు . హై స్కూల్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ పాఠశాలలో నూతన విద్యార్థులు చేర్చుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముక్కామల హై స్కూల్ నందు ఉపాధ్యాయ సిబ్బంది వాలంటరీ సిబ్బంది సమక్షంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల విద్యాధికారి హైమావతి వివరించడం జరిగింది . ఈ సందర్భంగా హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ అరిగెల నాగరాజు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం విద్యకిచ్చే ప్రాముఖ్యత గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని ముఖ్యంగా నాడు నేడు కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి కార్యక్రమాలు కార్పొరేట్ స్కూలుకు దీటుగా ఉన్నాయని విద్యా కానుక కిడ్స్ అమ్మబడి క్రమ పద్ధతిలో మిడ్ డే మీల్స్ నాణ్యతతో కూడిన విధంగా ఉన్నాయన్నారు అనంతరం మా చిన్నతనంలో చదువుకోవడానికి ఎంతో ఇబ్బంది పడే వాళ్లమని ముఖ్యంగా రాసుకోవడానికి ఒక పలక బలపం కూడా ఉండేది కాదని అప్పట్లో పై చదువులు చదవాలన్న అందని ద్రాక్షగా ఉండేవని కావున ప్రతి విద్యార్థి కూడా రాష్ట్ర ప్రభుత్వం కల్పించే ప్రభుత్వ పథకాలు మీకు కేటాయించే ప్రతి ఇంటి యజమానులకు ఈ విషయాలను సవివరంగా తెలియజేయాలని సభాముఖంగా వాలంటీర్లకు గ్రామ సర్పంచ్ కేతా త్రిమూర్తులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు గొలుగూరి సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు వి శ్రీనివాసరావు, పీవీ వెంకట్రావు, ఆర్ వి ఎస్ ప్రకాష్ రావు, వెంకటరమణ ,సిఆర్పి శ్రీనివాసరావు ,వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ గండేపల్లి రామకృష్ణ, వెల్ఫేర్ అసిస్టెంట్ షేక్ అహ్మద్ అలీషా, వాలంటరీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## కరెంటు కోతలపై ఎమ్మెల్యే ఆందోళన

పాలకొల్లు – ప్రభాతవార్త : పాలకొల్లు నియోజకవర్గంలో పలు గ్రామాల్లో కరెంటు కోత దయనీయంగావుందని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు విద్యుత్‌శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ ముందు ఏకరువుపెట్టారు. అప్రకటిత కోతలపైప్రజలు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారన్నారు. వేసవికాలం వచ్చినా వర్షాలువచ్చినా గాలిదుమారంతో కరెంటుపోతోందని ఆయన ఆవేదన వ్యక్తంచేసారు. చంద్రబాబు హయాంలో ఈ నియోజకవర్గంలో కరెంటు కోత తెలీదన్నారు. ప్రస్తుతం విధిస్తున్న కోతలవల్ల పిల్లలు చంటిబిడ్డ తల్లులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారని వృద్ధులకు ప్రాణాంతకంగా



మారిందన్నారు. రాత్రివేళ కరెంటు లేకపోవడంతో పగటివేళ ఎండలతో వడగాల్పులతో ప్రజలు అవస్థలుపడుతున్నారన్నారు.

## అత్తిలి లో చలివేంద్రాలు .

.అత్తిలి, ప్రభాత వార్త: వేసవిలో ఎండలు మండిపోతుంటే రోడ్ల పై అత్యవసరంగా వెళ్లే ప్రయాణికులకు దారిలోగల చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని ప్రయాణికులు అభినందిస్తున్నారు .అత్తిలి లో వైట్ల బ్రాహ్మణుడు సత్రం వద్ద , పెద్ద వంతెన వద్ద , బస్సు స్టాండ్ సమీపంలోను , మార్కెట్ లోను చలివేంద్రాలు ఏర్పాటు చేసారు . పెద్ద వంతెనవద్ద విశ్వవిజ్ఞాన పీఠం వారు చలివేంద్రం నిర్వహిస్తున్నారు . ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ అత్తిలి శాఖ వారు మజ్జిగ చలివేఒద్రం నిర్వహిస్తున్నారు. వడ్డి ధర్మారావు జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు సహకారం తో చలివేంద్రం కొనసాగుతోంది.

### చేనేత కార్మిక సంఘ నాయకుని మృతికి సంతాపం

తణుకు – ప్రభాత వార్త : ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం సీనియర్ నాయకులు వాసా రామ్మోహన్ రావు మృతి చేనేత కార్మిక ఉద్యమానికి తీరని లోటని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కాసా రత్నకుమార్.కార్యదర్శి పిచ్చుక ఆదిశేషు,పూర్వపు జిల్లా కార్యదర్శి బళ్ళ చిన వీరభద్రరావు అన్నారు. ఆచంట వేమవరం గ్రామానికి చెందిన రామ్మోహన్ రావు స్థానిక చేనేతసహకార సొసైటీ డైరెక్టర్ గా ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షునిగా పని చేసి ప్రస్తుతం జిల్లా ఉపాధ్యక్షునిగా కొనసాగుతూ చేనేత కార్మికుల సమస్యలపై తుది శ్వాస విడిచే వరకు అంకితభావంతో పనిచేశారన్నారు. ఆయన మృతి పట్ల ప్రగడ సంతాపాన్ని తెలుపుతూ కుటుంబ సభ్యులకు, రత్న కుమార్,ఆదిశేషు, వీరభద్రరావు సానుభూతిని తెలిపారు .

### కాగితాలతో ఆకృతులు తయారీ పై శిక్షణ

.అత్తిలి – ప్రభాత వార్త :అత్తిలి శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణలో భాగంగా విద్యార్థుల చేత కాగితాలతో వివిధ ఆకృతులు తయారీ పై శిక్షణ ఇచ్చారు .ఉపాద్యాయుడు టి .భక్త హనుమాన్, కె .విశ్వేశ్వరరావు , ఎం .శ్రీదేవి పి .వెంకటేశ్వరరావు , గ్రంథాలయాధికారి డి .కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు .

### 24 వ వార్డు లో జనం కోసం జనసేన కార్యక్రమం

.తణుకు – ప్రభాత వార్త :తణుకు పట్టణంలోని 24వ వార్డు నుండి తణుకు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్ర రావు ఆధ్వర్యంలో జనంలోకి జనసేన జనం కోసం జనసేన అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను ఆశయాలను రాష్ట్ర ప్రజలకు ఆయన చేసిన సేవలను తెలియజేశారు. విడివాడ రామచంద్రరావు మాట్లాడుతూ తణుకు మున్సిపాలిటీలో ఏ వార్డులో చూసిన పారిశుధ్యం లేదని ,మౌలిక సదుపాయాలు, డ్రైనేజీ వ్యవస్థ ,మంచినీటి పైప్ లైన్ అసలే బాగో లేవని జగన్ మోహన్ రెడ్డి దయవల్ల చెత్త పన్ను పెరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తణుకు టౌన్ జనసేన పార్టీ అధ్యక్షులు కొమిరెడ్డి శ్రీనివాస్, తణుకు టౌన్ యూత్ అధ్యక్షులు గర్రెతులసీరామ్, 24వ వార్డు జనసేన పార్టీ నాయకుడు ఆకుల సతీష్, బెజవాడ సత్యనారాయణ, రాజనేని అరుణ్, గుమ్మల ప్రతాప్ ,పిల్ల జగన్, కారుమూరి మారుతి, రిల్లు తేజ, టౌన్ ప్రధాన కార్యదర్శి పంతం నానాజీ జనసేన పార్టీ జిల్లా సెక్రెటరీ తామరపు నరసింహారావు, తణుకు నియోజకవర్గం జనసేన పార్టీ లీగల్ సెల్ సెక్రెటరీ కొయ్యల విజయ్ కుమార్, కురసాల శ్రీనివాస్, జవ్వాది ప్రసాదు , మొఖమట్ల సతీష్ శివటం శీను పాల్గొన్నారు.

## భూములు ఇచ్చిన పేద రైతులకు అండగా ఉంటాం :

### ఉండి జనసేన నియోజకవర్గం అసెంబ్లీ ఇన్చార్జ్ జుత్తుగా నాగరాజు

పాలకోడేరు: ప్రభాత వార్త: పాలకోడేరు మండలం పాలకుడు గ్రామంలో జగనన్న కాలనీకి పేద రైతుల దగ్గర్నుంచి తీసుకున్న ఎకరం నర భూమికి నష్టపరిహారం చెల్లించకుండా ప్రభుత్వం మరియు అధికారులు కాలయాపన చేస్తున్నారని సుమారు పది రోజుల నుంచి బాధిత రైతులు మండుటెండను సైతం లెక్కచేయకుండా దీక్ష చేపడుతున్న కనీసం వారి వద్దకు వచ్చి ప్రభుత్వ పెద్దలు గానీ అధికారులు గానీ హామీ ఇవ్వకపోగా, పాలకూర మండల తహసిల్దార్ వచ్చి బాధితు రైతులను మీరు కోర్టుకెళ్లండి నష్టపరిహారం చెల్లించడం కుదరదంటూ బాధిత రైతుల మీద ఆగ్రహం వ్యక్తం చేయడాన్ని జనసేన ఉండి నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జ్ జుత్తుగా నాగరాజు ఖండించారు. ఎన్నో ఏళ్ల నుంచి వారు సాగు చేసుకుంటూ భూమిని మీకు నష్టపరిహారం చెల్లిస్తామని చెప్పి, ఇప్పుడు నష్టపరిహారం చెల్లించకుండా ఈ విధంగా ప్రభుత్వం మరి అధికారులు చెప్పడం చాలా హాస్యాస్పదమని, ప్రభుత్వం మరి అధికారులు వెంటనే స్పందించి ఈ యొక్క జగనన్న కాలనీకి ఇండ్ల స్థానాల కోసం పేద రైతులు ఇచ్చిన భూమికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా



వారికి తోడుగా జనసేన పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాలకోడేరు మండల జనసేన అధ్యక్షుడు గాదం నానాజీ, జనసేన నాయకులు సిరిగినీడి శ్రీనివాసు, సవరం సత్య కృష్ణ, ప్రసాదు, టిడిపి నాయకులు గుత్తుల సత్యనారాయణ, పాలకోడేరు టిడిపి యూత్ అధ్యక్షులు రెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ సంస్కృతికి దర్పణం నాటకరంగం

నరసాపురం – ప్రభాతవార్త : నాటకరంగం భారతీయ సంస్కృతికి దర్పణం పడుతుందని ఎన్ని వినోదాలు విభాగాలు వచ్చినా నాటిక నాటకం వంటి ప్రక్రియ గొప్పవని విశ్రాంత న్యాయమూర్తి రంగస్థలం నటులు ఎం.ఎస్.కె ప్రభు అన్నారు. జైరాజేంద్ర ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో జరిగిన భక్తపోతన పద్య నాటక ప్రదర్శనలో ఆయన మాట్లాడారు. నాటక రంగాన్ని అభివృద్ధి చేసినవారిని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసారు. దాసరి నారాయణరావుతోవున్న అనుబంధాన్ని ఆవుల సాంబశివరావుతో గల నాటకరంగ ప్రస్థానాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని సభల్లో పాల్గొన్నా నాటకం వేయకపోతే తృప్తివుండదన్నారు. భక్తపోతన వంటి పద్యనాటక ప్రదర్శనలు సమాజానికి సాహిత్యానికి సాంస్కృతిక రంగాలకు ఎంతో అవసరమన్నారు. డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణరావు మాట్లాడుతూ ప్రభు వంటి మహనీయుల కృషి పట్టుదల మార్గదర్శకమన్నారు. న్యాయవాది జి.వి.కె రామారావు మాట్లాడుతూ సాహిత్యాన్ని కళలను కాపాడుకోవాలన్నారు. న్యాయమూర్తి ప్రభు



జీవితంలో సాధించిన ఉన్నత శిఖరాలను పొన్నపల్లి శ్రీరామారావు వివరించారు. డాక్టర్ కడిమెళ్ల వరప్రసాద్ శతావధాని, చక్రావధానుల రెడ్డప్ప దవేజి, నరసాపురం పాలకొల్లు కళారంగాల ప్రముఖులు మాట్లాడారు. ఈసందర్భంగా ప్రభుకు బిరుదునిచ్చి ఘనంగా సత్కరించారు. కళా విశారధ బిరుదుతో ఆయనను పలువురు సత్కరించారు.

## మహిళను వేధిస్తున్న కేసులు వ్యక్తి అరెస్ట్

కొయ్యలగూడెం, మే–17, ప్రభాతవార్త: మహిళను వేధిస్తున్న కేసులో వ్యక్తిని అరెస్టు చేసినట్లు కొయ్యలగూడెం పోలీసులు బుధవారం తెలిపారు. వివరాలు ప్రకారం కొయ్యగూడెం మండలం బయ్యన గూడెం గ్రామం కు చెందిన నెమల అనంతలక్ష్మిని అదే గ్రామానికి చెందిన బాలాజీ అనే అతను వెంటపడి నువ్వు నాకు ఇష్టం నువ్వు పెళ్లి చేసుకోక పోతే చనిపోతాను అని రోజు అనంతలక్ష్మి ని వేధిస్తుండగా, ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొయ్యల గూడెం పోలీసులు తెలిపారు.

### పొగాకు బోర్డులో ఆర్ఓ ప్లాంట్ ప్రారంభం

గోపాలపురం మే 17, (ప్రభాతవార్త): గోపాలపురం పొగాకు బోర్డులో ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంటును గుంటూర్ పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు ప్రారంభించారు. వర్జీనియా పొగాకు రైతుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పిన్నమనేని మధు మోహన్ తన తండ్రి గోపాలకృష్ణ జ్ఞాపకార్థం ఆర్ఓ ప్లాంటును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎం ఎం.ఆదిశేషయ్య, ఏఎస్ అమల్ డీ శ్యాం, ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, ఇల్లూరి పెంటలరాజు, రైతులు పాల్గొన్నారు.



## వేసవి విజ్ఞాన్ శిబిరంలో చదవడం మాకిష్టం అంటూ బాలమిత్ర విద్యార్థులు

ద్వారక తిరుమల ప్రభాతవార్త: స్కూల్ విద్యార్థులకు,ఉచిత వేసవి విజ్ఞాన శిబిరము నిర్వహణలో భాగముగా బుధవారం ఉదయం చదవడం – మాకిష్టం అంటూ బాలమిత్ర, నీతి చంద్రిక కథలు లైబ్రేరియన్ జి.బంగారు పాప విద్యార్థులతో చదివించారు.తర్వాత క్రీడా అంశం అయిన చెస్ పోటీని రిసోర్స్ పర్సన్ గా వ్యవహరిస్తున్న జి.నాగరాజు గ్రంథాలయాధికారి,ప్రభుత్వ జూనియర్ కాలేజ్ హుజూర్ నగర్ తెలంగాణలో నిర్వహించి,ఈ చెస్ పోటీ లో పాల్గొని గ్రాండ్ మాస్టర్లుగా హోదా పొందిన భారతీయులు, విశ్వనాథ్ ఆనంద్,హరికృష్ణ,కోనేరు హంపి మొదలగు వారు భారతశానికి పేరు తీసుకువచ్చారు. అని మానసిక ఉల్లాసానికి, ఉత్సహానికి క్రీడాలు దోహద పడతాయని,చదువుతో పాటు, క్రీడలు కూడా,మేధస్సు పెరుగుతుంది అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమములో



గ్రంధాలయ సహాయకురాలు బట్టుమణి,పాఠకులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా ఇవ్వాలనే తపన విద్యుత్ అధికారి యం.డేవిడ్

పెరవలి మండలం పెరవలి సబ్ ఇంజనీర్ స్థాయి నుండి మండల స్థాయి ఉద్యోగినిగా పదోన్నతి పొందిన పెరవలి మండల విద్యుత్ అధికారి బాధ్యతలు స్వీకరించి నేటికి ఏడాది పూర్తి అయిన సందర్భంగా పెరవలి మండల విద్యుత్ అధికారి యం. డేవిడ్ నిచ్చల్ జూనియర్ఇంజనీర్ ఏ రమేష్ సిబ్బంది సమక్షంలో కేక్ కటింగ్ నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా డేవిడ్ నిచ్చల్ మాట్లాడుతూ ఈ సంవత్సర కాలంలో విధి నిర్వహణలో ఎన్నో అలుపెరుగని సమస్యలను. ఎదుర్కొంటూ ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా ఇవ్వాలనే తపన తప్ప మరిఅవినీతికి ఆస్కారం లేకుండా పాత్ర పోషించడం ఎంతో సంతోషకరమని . సిబ్బంది అంతా పాల్గొన్నారు మండల ప్రజలు అన్నదమ్ముల వలె నాకు సహకరించారని.వారికి ప్రత్యేక మైన కృతజ్ఞతలు అభినందనలు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెరవలి మండల సిబ్బంది. షిఫ్ట్ ఆపరేటర్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న

### డి సి సి బి చైర్మన్ పివిఎల్ నరసింహారాజు

పాలకోడేరు: ప్రభాత వార్త: పాలకోడేరు మండలం వేంద్ర గ్రామంలో వైయస్సార్సీపి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మరియు ఉండి నియోజకవర్గ సమన్వయకర్త పివిఎల్ నరసింహారాజు ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు మన ప్రభుత్వం చేసిన మంచి పనులను వివరిస్తూ అలాగే మీ గ్రామంలో ఏ విధమైన ఇబ్బందులు ఉన్నా మన పా ల కోడేరు ఎంపీపీ భూపతి రాజు సత్యనారాయణ రాజు ( చంటి రాజు ) వద్దకు వెళ్లి వారి సమస్యలను చెప్పుకుంటే వెంటనే ఎంపీపీ గారు నాకు తెలియజేస్తారని తగు చర్యలు నేను తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాలకోడేరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు భూపతి రాజు సత్యనారాయణ రాజు( చంటి రాజు ), పాలకోడేరు సహకార బ్యాంకు చైర్మన్ కె విశ్వనాథరాజు, వేంద్ర గ్రామ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు సానబోయిన వేణు, వేంద్ర గ్రామ సర్పంచ్ కడలి నాగేశ్వరి, వేయి రమణ, కడలి రాంబాబు, గూడూరి కిరణ్, మరియు వైఎస్ఆర్సిపి మండల నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## నూతన ట్రాన్స్ ఫార్మర్ పనులను పర్యవేక్షిస్తున్న సర్పంచ్ బొల్లా శ్రీనివాస్

పాలకోడేరు: ప్రభాతవార్త : గ్రామంలో లోవోల్టేజీ సమస్య పరిష్కారం కోసం సర్పంచి బొల్లా శ్రీనివాస్ చర్యలు తీసుకున్నారు. గ్రామంలోని చినపేట, గోపీకృష్ణ థియేటర్, క్రిస్టియన్పేట, మునుగులమ్మ ఆలయం, సంతమార్కెట్ ప్రాంతాల్లో గత కొంత కాలంగా ప్రజలు లో వోల్టేజీ సమస్యను ఎదుర్కొంటున్నారు. వేసవి కావడంతో సమస్య మరింత తీవ్రమైందని దీంతో ట్రాన్స్కో అధికారులను సంప్రదించి గ్రామంలో అవసరమైన చోట అదనంగా విద్యుత్తు పరివర్తకాలను బుధవారం ఏర్పాటు చేయించినట్లు సర్పంచి బొల్లా శ్రీనివాస్ తెలిపారు.

# గంగూలీకి జెడ్‌కేటగిరీ భద్రత



**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్, బిసిసిఐ మాజీ చీఫ్ సౌరభ్ గంగూలీకి బెంగాల్‌ప్రభుత్వం సెక్యూరిటీని పెంచింది. ఆతడికి జడ్‌కేటగిరీ భద్రత కల్పించాలనినిర్ణయించింది. ఇప్పటివరకూ గంగూలీకి వైకేటగిరీ సెక్యూరిటీ రక్షణ ఉండగా ఆగడువు ముగియడంతో భద్రతను మరింతపెంచాలని మమతా బెనర్జీ ప్రభుత్వంనిర్ణయించింది. ఇకపై గంగూలీకి ఎనిమిదినుంచి పదిమంది పోలీసులు అన్నివేళలా రక్షణగా ఉంటారు. తనకు భద్రత పెంచాలని గంగూలీ కోరకపోయినా ఆతడికి మరింతభద్రత అవవసరమని ప్రభుత్వమే భావించింది. విఐపిల సెక్యూరిటీ గడువు ముగియడంతో సమీక్షించిన అధికారులు గంగూలీ సెక్యూరిటీని జడ్‌కేటగిరీకి పెంచాలనినిర్ణయించారు. ఇప్పటివరకూ గంగూలీకి స్పెషల్‌బ్రాంచ్‌నుంచి ముగ్గురు పోలీసులు రక్షణ కల్పించగా శాంతిభద్రతలకు చెందిన మరో ముగ్గురు ఆయన నివాసం వద్ద కాపాల ఉంటున్నారు. ఢిల్లీడేర్‌డెవిల్స్ క్రికెట్ డైరెక్టర్గఆ న్న దాదా మే 21న కోల్‌కత్తాకు తిరిగొస్తాడు. అప్పటినుంచి జడ్‌కేటగిరీ రక్షణ కల్పించనున్నట్లు బెంగాల్ అధికారులు తెలిపారు. గతంలో మహేంద్ర సింగ్‌దోనీకి కూడా జడ్‌కేటగిరీభద్రత కల్పించారు. దాడులు జరగొచ్చన్న నిఘా సమాచారం ఉంటే సహజంగానే భద్రతను పెంచుతారు. ధోనీకి ఇంటెలిజెన్స్ సూచనలతో జడ్‌కేటగిరీ కల్పించారు. ముప్పులేదని తెలియడంతో మళ్లీ వైకేటగిరీకి తరలించారు. ఇపుడు గంగూలీభద్రతను పెంచడాన్నిబట్టిచూస్తే ఆతడికి ప్రాణహాని ముప్పు ఉందా అని అనుమానం రేకెత్తుతోంది. బెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో దాదాకు స్నేహపూర్వక సంబంధాలున్నాయి.

# ముంబయి టీమ్ వధేరాకు వింత పనిష్మెంట్!



**ముంబయి:** ఇండియన్‌ప్రీమియర్‌లీగ్ ఆటతోనేకాకుండా గ్రౌండ్ వెలుపల జరిగే విషయాలతోకూడా వార్తల్లోకి వస్తోంది. రాజస్థాన్ రాయల్స్ ప్లేయర్ చాహల్‌చేసే రీల్స్, ఇతర ఆటగాళ్ల సరదా వ్యవహారాలు అన్నీ ప్రేక్షకులకు చేరువచేస్తున్నాయి లీగ్‌ఫ్రాంచైజీలు. ముంబయి ఇండియన్స్ జట్టు ఆటగాడు నేహాల్ వధేరాకు ఆ టీమ్ ఒక వింత శిక్షను వేసింద.ఇ జట్టు మ్యాచ్‌కుముందుకానీ ప్రాక్టీస్‌కు ముందుకానీ టీమ్ మీటింగ్‌లు ఏర్పాటుచేస్తాయి. ముంబయి సైతం లక్నోతో మ్యాచ్‌కు ముందు బ్యాటర్లతో మీటింగ్ ఏర్పాటుచేసింది. అయితే ఈ సమావేశానికి నేహాల్ వధేరా ఆలశ్యంగా వచ్చాడట. దీనితోముంబయి టీమ్ నేహాల్‌కు వింతశిక్ష వేసింది. క్రికెట్ ఆడే సమయంలో ధరించే ప్యాడ్స్‌తో ఎయిర్‌పోర్టుమొత్తం తిరగాలని హుకుంజారీచేసింది. టీమ్ వేసిన శిక్షను ఆడుతూ పాడుతూ నవ్వుతూ పాటించేసాడు వధేరా. ఎయిర్‌పోర్టులో ప్యాడ్‌లతోనే అందరితోను కలియతిరిగాడు. ఈ విడియోలు ఇపుడు టీమ్ ఫ్రాంచైజీ సోషల్‌మీడియాలోవైరల్‌చేసింది. ఐపిఎల్‌సీజన్‌లో నేహాల్ వధేరా ముంబయి ఇండియన్స్ తరపున అరంగేట్రంచేసాడు. తన ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. ఎనిమిది ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు దిగి 214 పరుగులుసాధించాడు. చెన్నై సూపర్‌కింగ్స్‌పై 64, ఆర్సీబీపై 52 పరుగులతో గుర్తింపు పొందాడు.

# నాన్నకోసమే ఈ మ్యాచ్ ఆడా

## మోహిసిన్‌ఖాన్ కన్నీటిపర్యంతం



**లక్నో:** ముంబయి ఇండియన్స్ లక్నో సూపర్‌జెయింట్స్‌మధ్య జరిగిన ప్రతిష్టాత్మక మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్‌కు మ్యాచ్‌పోకుండా లక్నో బౌలర్ మొహిసిన్‌ఖాన్ అద్భుత బౌలింగ్‌చేసాడు. ముంబయి జట్టు గెలవడానికి చివరి ఆరుబంతుల్లో 11పరుగులుచేయాల్సిరావడంతోమ్యాచ్‌ను కాపాడుకునేందుకు ఖాన్ అవిరళకృషి చేసాడు. హిట్టర్లు కామెరాన్‌గ్రీన్, టిమ్‌డేవిడ్‌క్రీజులో ఉన్న సమయంలోకూడా మెహిసిన్‌ఖాన్ మ్యాచ్ చేజారకుండాచూసాడు. కట్టుదిట్టంగా బంతులువేసాడు. చివరి ఓవర్‌లో ఐదు పరుగులే ఇచ్చాడు. ముంబయి ఇండియన్స్‌కు విజయాన్ని దూరంచేసాడు. మ్యాచ్ అనంతరం మొహిసిన్‌ఖాన్ కన్నీటిపర్యంతం అయ్యాడు. పదిరోజులుగా తన తండ్రి ఐసియులో ఉన్నాడని, అత్యవసర ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నట్లు తెలిపాడు. నాన్నకోసమే ఈ మ్యాచ్ ఆడానని, ఆయన దాన్నిచూసి ఉంటాడనుకుంటున్నట్లు తెలిపాడు. గాయాలవల్ల ఏడాదికాలంగా తానుసైతం క్రికెట్‌కు దూరం అయ్యానని, గడ్డుపరిస్థితులను ఎదుర్కొన్నానని, అన్నాడు. వాటన్నింటినీ అధిగమించేలా మ్యాచ్‌ను కాపాడుకోడం ఆనందంగా ఉందన్నాడు.



# ఆర్సీబీతో అమీతుమీకి సన్‌రైజర్స్ రెడీ

## నేడు ఉప్పల్‌లో 65వ ఐపిఎల్ మ్యాచ్

**హైదరాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌మరో ఆసక్తికరకపోరుకు సిద్ధమైంది. రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరుతో గురువారం ఉప్పల్ స్టేడియంలో జరిగే మ్యాచ్‌తో సన్‌రైజర్స్ భవిష్యత్తు తేలుతుంది. ఇప్పటికే ప్లే ఆఫ్స్‌రేసునుంచి తప్పుకున్న సన్‌రైజర్స్ విజయాలతో ఈసీజన్‌ను మెరుగ్గా ముగించాలనిచూస్తోంది. ఈమ్యాచ్ గెలవడమే కాకుండా తమతోపాటు ఆర్సీబీని ఇంటికి తీసుకెళ్లాలని చూస్తోంది. మరోవైపు ఆర్సీబీకి కూడా ఇది డూఆర్‌డై మ్యాచ్. ప్లే ఆఫ్స్ చేరాలంటే ఈమ్యాచ్ తప్పకుండా గెలవాలి. ఓడితేమాత్రం ఇంటిదారి పట్టాల్సిందే. రాజస్థాన్ రాయల్స్‌తోజరిగిన గత మ్యాచ్‌లో సంచలన ప్రదర్శన చూపించిన ఆర్సీబీ 112పరుగుల భారీ తేడాతోగెలిచి అనూహ్యాంగా ప్లేఆఫ్స్‌రేసులోకి వెళ్లింది. ఇదేజోరులో సన్‌రైజర్స్‌ను చిత్తుచేసి ప్లే ఆఫ్స్ అవకాశాలు మెరుగుపరుచుకోవాలనిచూస్తోంది.

సన్‌రైజర్స్ హైదరాబాద్‌మాత్రం బెంచ్ ఆటగాళ్లకు ఛాన్స్ ఇవ్వాలనిచూస్తోంది. గత మ్యాచ్‌లో గ్లెన్‌ఫిలిప్స్‌పై వేటువేసిన ఆరెంజ్ ఆర్మీ సన్వీర్‌సింగ్‌కు అవకాశం ఇచ్చింది. అయితే ఘోరంగా విఫలం అయ్యాడు. ఈక్రమంలోనే 13.25 కోట్లు పెట్టి కొనుగోలుచేసిన హ్యారీబ్రూక్‌కు మరోఛాన్స్ ఇవ్వాలని టీమ్‌మేనేజ్‌మెంట్ భావిస్తోంది. ఆతడు జట్టులోకి వస్తే ఫజల్‌హక్ ఫరూకీ బెంచ్‌కేపరిమితం అవుతాడు. ఆతనిస్థానంలో ఉమ్రాన్‌మాలిక్ బరిలోకి రావచ్చు. సన్వీర్‌సింగ్‌ను కూడా పక్కనపెట్టవచ్చు దారుణంగా విఫలం అయిన మయాంక్ అగర్వాల్‌మరోసారి బెంచ్‌కేపరిమితంకానుండగా అన్‌మోల్‌ప్రీత్‌సింగ్ అభిషేక్‌శర్మ ఓపెనింగ్‌కు వస్తారు. రాహుల్‌త్రిపాఠి, ఎయిడెన్ మార్క్‌రమ్, హెన్రిచ్ క్లాసెన్, మిడిలార్డర్ బాద్యతలు పంచుకుంటారు. బ్రూక్‌కు మరో ఛాన్స్ ఇస్తే ఆతడు మిడిలార్డర్‌లో ఆడనున్నాడు. నటరాజన్‌ను ఇంపాక్ట్‌ప్లేయర్‌గా వాడుకుంటారు. భువనేశ్వర్‌కుమార్ పేస్‌బాద్యతలు తీసుకుంటే మయాంక్ మార్కండే స్పిన్నర్‌గా వస్తాడు. ఇక తుదిజట్టు అంచనాల్లో అన్‌మోల్‌ప్రీత్‌సింగ్, అభిషేక్‌శర్మ, రాహుల్‌త్రిపాఠి, ఎయిడెన్‌మార్క్‌రమ్, హ్యారీబ్రూక్, గ్లెన్‌ఫిలిప్స్, హెన్రిచ్‌క్లాసెన్, అబ్దుల్ సమద్, సన్వీర్‌సింగ్, వివ్రాంత్‌శర్మ, ఉమ్రాన్‌మాలిక్, భువనేశ్వర్‌కుమార్, మార్కోజాన్సెన్, మయాంక్ మార్కండేలు ఉంటే ఇంపాక్ట్‌ప్లేయర్‌గా టి.నటరాజన్ వ్యవహరిస్తాడు.

# మళ్లీ మళ్లీ అదే తప్పుచేసారు..

## ముంబయి బౌలింగ్‌పై కోచ్ అసహనం




**ముంబయి:** లక్నోసూపర్‌జెయింట్స్‌తోజరిగిన మ్యాచ్‌లో ముంబయి బౌలర్లు ధారాళంగా పరుగులు ఇచ్చుకోవడంపై జట్టు బౌలింగ్‌కోచ్ షేన్‌బాండ్ అసంతృప్తి వ్యక్తంచేసాడు. లక్నో 17 ఓవర్లకు 123/3 స్కోరుతో ఉంటే చివరి మూడు ఓవర్లలో ఏకంగా 54 పరుగులు రాబట్టింది. ముంబయి బౌలర్‌క్రిస్ జోర్డాన్ ఒకేఓవర్‌లో 24 పరుగులు ఇచ్చాడు. దీనితో లక్ష్యం ఒక్కసారిగా పెరిగింది. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ మార్నస్ స్టొయినిస్ కీలక ఇన్నింగ్స్ ఆడి 89 పరుగులుచేసాడు. దీనితో తొలుత బ్యాటింగ్‌చేసిన లక్నో 20 ఓవర్లకు 177 పరుగులు చేసింది. మూడు వికెట్లు నష్టపోయింది దీనిపై ముంబయి బౌలింగ్‌తీరుపై షేన్‌బాండ్ అసహనంవ్యక్తంచేసాడు. అనుకున్న ప్రణాళికలతో బౌలింగ్‌చేయడంలో మా బౌలర్లు విఫలంకావడం తీవ్ర నిరుత్సాహానికి గురిచేసింది. మార్నస్ వంటి బ్యాటర్‌క్రీజులో ఉంటే ఏంచేయాలనేదానిపై స్పష్టతతోనే ఉన్నాం. కానీ చివరిలో నిలకడగా బౌలింగ్‌చేయలేకపోయాం జట్టుప్లాన్‌ప్రకారం బ్యాటర్లు మన ప్లేస్‌మెంట్‌కు అనుకూలంగా షాట్లు కొట్టేలా బౌలింగ్‌చేయాలి. అప్పుడే వారికి పరుగులు రావడంకష్టంగా ఉంటుంది.స్టొయినిస్‌ను తీసుకుంటే ఆతడు స్ట్రెయిట్‌గా ఆడతాడు. ఆతడికిఅలాంటి బంతులు వేయకుండా ఉండాలి. ఇరుజట్లలో ప్రధాన వ్యత్యాసం చివరి ఓవర్లే. ప్రతి మ్యాచ్‌కు ముందు సన్నద్ధతతో పొరపాట్లగురించి గుణపాఠాలునేర్చుకుంటూ ఉంటాం. కానీ ఈమ్యాచ్‌లోమాత్రం చేసిన తప్పిదాలనే పునరావృతంచేసాం. ఇదే తీవ్రంగా నిరాశపరిచిందన్నాడు.

# ట్రోలింగ్ మావాక్కు అన్నట్లు చేస్తున్నారు..

## సోషల్‌మీడియాపై రాహుల్ ఆవేదన

**ముంబయి:** టీమిండియా క్రికెటర్ కెఎల్‌రాహుల్ సోషల్‌మీడియా ట్రోలింగ్‌పై ఆవేదన చెందాడు. ఏడాదికాలంగా రాహుల్ లక్ష్యంగా సోషల్‌మీడియాలో విపరీతమైన ట్రోలింగ్‌జరుగుతోంది. చాలవరకూ పట్టించుకోపోయినా ఏదో ఒక సమయంలో ట్రోలింగ్ తనపై ప్రభావంచూపుతున్నదని తానే స్వయంగా వెల్లడించాడు. ఐపిఎల్‌లో ఆర్సీబీతో మ్యాచ్ అనంతరం గాయపడిన కెఎల్‌రాహుల్ టోర్నీకి దూరం అయ్యాడు. లండన్‌లో రాహుల్‌కు సర్జరీ జరిగింద.ఇ సర్జరీ అనంతరం రాహుల్ ది రణ్‌వీర్‌షోలో మాట్లాడుతూ ఈ ట్రోలింగ్ తనతోపాటు కొంతమంది ఇతర ప్లేయర్స్‌నుకూడా అప్పుడప్పుడూ ప్రభావితంచేస్తోందని అన్నాడు. ట్రోలింగ్ వారి హక్కు అన్నట్లు వ్యవహరిస్తున్నాడని అసహనం వ్యక్తంచేసాడు. మాకు మద్దతు అవసరమైన సమయంలో అభిమానులు తాము ఏది అనుకుంటే అదే అనే హక్కు అన్నట్లు వ్యవహరిస్తారు. కానీ ఆ వ్యక్తి ఎలాంటిపరిస్థితుల్లో ఉన్నాడని ఎవరూ ఆలోచించరు. మేమెవరం కూడా చెత్తగా ఆడాలనికోరుకోమని, ఇదే మా జీవితం అని మేం చేసేది ఇదే నాకు క్రికెట్ తప్ప మరేమీ తెలియదని వెల్లడించాడు. నేనుచేసేది క్రికెట్ ఆడటమే. నేను నాగేమ్‌పై సీరియస్‌గా లేనని లేదా కఠినంగా శ్రమించడంలేదని ఎవరైనా ఎలా అంటారు. స్పోర్ట్స్‌లో అలా కష్టానికి తగిన పలితం వచ్చే అవకాశం ఉండదని నేను ఎంత కష్టపడినా ఫలితం నాకు అనుకూలంగా రాకపోయే అవకాశాలు కూడా ఉంటాయని రాహుల్ అన్నాడు.



# అదానీపై సెబీకి సుప్రీం గడువు

**న్యూఢిల్లీ, మే 17:** అదానీ గ్రూప్ హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలపై దర్యాప్తును పూర్తి చేయడానికి బుధవారం సుప్రీం సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియాకి ఆగస్టు 14 వరకు అదనంగా మూడు నెలల గడువు ఇచ్చింది. గౌతమ్ అదానీ నేతృత్వంలోని గ్రూప్ స్టాక్ ధరల తారుమారు ఆరోపణలపై దర్యాప్తునకు సంబంధించి తాజా స్థితి నివేదికను దాఖలు చేయాలని ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం సెబీని ఆదేశించింది. న్యాయమూర్తులు పిఎస్ నరసింహా, జెబి పార్దివాలాతో కూడిన ధర్మాసనం, ఈ విషయంలో కోర్టుకు సహకరించడానికి వీలుగా తమకు సమర్పించిన జస్టిస్ ఎఎం సప్రే కమిటీ నివేదికను అందరికి అందుబాటులోఉంచాలని సెబీకి స్పష్టం చేసింది. దీనిపై తదుపరి విచారణను జులై 11కు వాయిదా వేసింది. అంతకుముందు ఈఅంశంపై విచారణకు మరింత సమయం కావాలని సెబి జులై 25న సుప్రీం కోర్టును కోరింది. జులై 31లోగా తన నివేదికను సమర్పించాలని రెగ్యులేటర్‌ని సుప్రీంగతంలో ఆదేశించింది. జనవరిలో అదానీ గ్రూప్ మారిషస్ కేంద్రంగా కంపెనీలను ఏర్పాటు చేసి, వాటికి నిధులు మళ్లింపు చేసిందని, మారిషస్ నుంచి షేర్లను కృత్రిమంగా కొనిపిస్తూ వాటి ధరలను పెంచుకుంటూ పోయిందని హిండెన్ బర్గ్ ఆరోపించింది. దీని కారణంగా అదానీ గ్రూప్ షేర్లు 70శాతం వరకు పడిపోయాయి. అంతేకాకుండా ఇన్వెస్టర్లు కూడా లక్షల కోట్ల మేర సంపదను కోల్పోయారు. ఇదే సమయంలో హిండెన్‌బర్గ్ వ్యవహారంపై కొందరు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీంతో తమకు నివేదికను సమర్పించాలని సుప్రీంకోర్టు సెబీని ఆదేశిస్తూ 2నెలలు గడువు విధించింది.



# యేడాది దాటినా కోలుకోని ఎల్ఐసి షేర్లు

**ముంబై, మే 17:** భారత ఈక్విటీ మార్కెట్లో ఎల్ఐసి లిస్టింగ్‌ను గేమ్ చేంజర్‌గా అభివర్ణించారు. రూ.21వేల కోట్ల సమీకరణతో భారత ఐపిఒ చరిత్రలో అతిపెద్ద ఇష్యూగా రికార్డులోకి ఎక్కింది. బీమా పరిశ్రమ దిగ్గజంగా అభివర్ణించారు నిపుణులు. తిరుగులేని మార్కెట్ వాటా ఎల్ఐసి సొంతమన్నారు. అనలిస్టులు ఇలా రకరకాల విశ్లేషణలు చెప్పారు. దీర్ఘకాలం కోసం సబ్‌స్క్రైబ్ చేసుకోవాలని సూచించారు. చాలా మంది రిటైల్ ఇన్వెస్టర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఐపిఒ ఇష్యూ ధరపై రిటైల్ ఇన్వెస్టర్లు, పాలసీదారులకు అదనపు డిస్కౌంట్ కూడా ఇచ్చారు. అసలు ఇష్యూ ధర రూ.949. దీనిపై రిటైల్ ఇన్వెస్టర్లకు రూ.45 డిస్కౌంట్, పాలసీదారులకు



రూ.60 డిస్కౌంట్ ఇచ్చారు. డిస్కౌంట్ పోను రిటైల్ ఇన్వెస్టర్లకు ఒక్కో షేరు రూ.904, పాలసీదారులకు రూ.889 పడింది. 2022 మే 17న లిస్ట్ అయింది. రూ.920 గరిష్టాన్ని నమోదు చేసింది. ఇక అంతే, ఆ తర్వాత తిరిగి ఆ ధరను ఇంత వరకు చేరుకోలేకపోయింది. అక్కడి నుంచి రూ.530 వరకు పడిపోయింది. ప్రస్తుతం రూ.568 వద్ద ట్రేడవుతోంది. సుమారు 38శాతం తక్కువకే ఎల్ఐసి షేరు ఇప్పుడు అందుబాటులో ఉంది. ఇప్పటి వరకు మార్కెట్ విలువపరంగా రూ.2.5 లక్షల కోట్ల నష్టం వాటిల్లింది. గత యేడాది కాలంలో నష్టాలు తెచ్చిపెట్టిన బ్లూ చిప్ స్టాక్స్‌లో ఇదీ ఒకటిగా నిలిచింది. మార్చి త్రైమాసికంలో మ్యూచువల్ ఫండ్స్ ఎల్ఐసిలో తమ వాటాను కొంతమేర అమ్మేశాయి. ఎఫ్ఐఐలు కూడా వాటాలు తగ్గించుకున్నారు. మంచి చౌక బేరమూ అన్నట్లు రిటైల్ ఇన్వెస్టర్లు తమ వాటాని 1.92 శాతం నుంచి 2.04శాతానికి పెంచుకున్నారు. జియోజిట్ ఫైనాన్స్ సర్వీసెస్ ఇప్పటికీ దీర్ఘకాలం కోసం ఈ షేరును సిఫారసు చేస్తోంది. కాకపోతే పరుగులు పెట్టేంత లాభాలను ఆశించొద్దని నిపుణులు సూచిస్తున్నారు.

# భారత్‌కు టెస్లా ప్రతినిధుల రాక!

**న్యూఢిల్లీ, మే 17:** అత్యాధునిక టెక్నాలజీ, స్వచ్ఛ ఇంధనం, నాణ్యతతో కూడిన కార్లకు టెస్లా పెట్టింది పేరు. ప్రపంచ వ్యాప్తంగా ఈ కార్లకు ఉన్న క్రేజే వేరు. చైనా, అమెరికా మార్కెట్లలో వీటి హవా కొనసాగుతోంది. అయితే ఇప్పటి వరకు భారత్‌లోకి మాత్రం ఇవి ప్రవేశించలేదు. మన దేశ రోడ్లపై వీటి ప్రయాణాన్ని ఆస్వాదించాలని చాలా మంది ఆసక్తిగా వేచి చూస్తున్నారు. కానీ ధర పెద్ద అడ్డంకిగా మారింది. ఈ క్రమంలో భారత్‌లో టెస్లా ప్రవేశంపై గత కొంతకాలంగా చర్చ జరుగుతోంది. తాజాగా దీనిపై ఓ ఆసక్తికరమైన అప్‌డేట్ వచ్చింది. టెస్లాకు చెందిన కొంతమంది సీనియర్ ఉన్నతోద్యోగులు ఈ వారంలోనే భారత్‌లో పర్యటించనున్నట్లు తెలిసింది. కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులతో చర్చలు జరపనున్నట్లు తెలుస్తోంది. ప్రధానమంత్రి కార్యాలయానికి చెందిన కీలక అధికారులతోనూ వీరు భేటీ అయ్యే అవకాశం ఉందని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు తెలిపారు. అయితే దీనిపై ఇటు ప్రభుత్వం నుంచి కానీ, అటు టెస్లా నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. భారత్‌లో టెస్లా తమ కార్లను నేరుగా విక్రయించడం లేదు. అలాగే ఇక్కడతయారీ కూడా చేపట్టడం లేదు. కానీ కార్ల తయారీకి కావాల్సిన కొన్ని పరికరాలను మాత్రం భారత్ నుంచి సమకూర్చుకుంటోంది. దీని మరింత విస్తరించే దిశగా తాజాగా చర్చలు జరిపే అవకాశం ఉందని తెలుస్తోంది. భారత్‌లో సోనా గ్రూప్ టెస్లాకు డిఫరెన్షియల్ గేర్లను అందిస్తోంది. అలాగే సంధార్ టెక్నాలజీస్ పలు ఇతర పరికరాలను అందిస్తోంది. పరిశ్రమవర్గాలు మాత్రం టెస్లా ప్రతినిధుల రాకకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు. టెస్లా ప్రతినిధులు కేవలం పరికరాల సేకరణ విస్తరణకు మాత్రమే పరిమితం కాకపోవచ్చని భావిస్తున్నారు.



# 'ఫ్యూచర్' రేసు నుంచి తప్పుకున్న రిలయన్స్, అదానీ!

**ముంబై, మే 17:** దేశంలోని రెండు అతిపెద్ద సంస్థలు రిలయన్స్ రిటైల్, అదానీ గ్రూప్‌లు దివాలా ప్రక్రియలో ఉన్న ఫ్యూచర్ రిటైల్ (ఎఫ్ఆర్ఎల్) కోసం తుది బిడ్డింగ్ ప్రక్రియ నుంచి వైదొలగినట్లు తెలుస్తోంది. ఫ్యూచర్ రిటైల్‌ను దక్కించుకునేందుకు అంతగా తెలియని కంపెనీల నుంచి చివరి రౌండ్ బిడ్డింగ్‌లో ఆరు బిడ్డు వచ్చాయని పలు నివేదికలు తెలిపాయి. వాటిలో రియాల్టీ సంస్థ స్పేస్ మంత్ర కంపెనీ అత్యధిక మొత్తానికి వేలం వేసింది. మిగిలిన బిడ్డర్లలో పినాకిల్ ఎయిర్, పాల్గన్ టెక్ ఎల్ఎల్‌సి, లెహర్ సొల్యూషన్స్ కంపెనీలు విడివిడిగా ఫ్యూచర్ రిటైల్ కొనుగోలు కోసం దరఖాస్తులను సమర్పించాయి. అలాగే గుడ్‌విల్ ఫర్నీచర్, సర్వాభిష్ట ఈ వేస్ట్ మేనేజ్‌మెంట్ ఇతర బిడ్డర్ల జాబితాలో ఉన్నాయి. ఫ్యూచర్ రిటైల్ కోసం మొత్తం 49 ఆసక్తి వ్యక్తీకరణలు వచ్చాయి. గతంలో రిలయన్స్ రిటైల్, అదానీ గ్రూప్ కంపెనీలు ఇఒఐని సంపరించిన బిడ్డర్లలో ఉన్నాయి. గత నెలలో కార్పొరేట్ దివాలా పరిష్కార



ప్రక్రియను పూర్తి చేసేందుకు ఫ్యూచర్ రిటైల్‌కు అదనంగా 90 రోజుల సమయాన్ని నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ మంజూరు చేసిన విషయం విదితమే.

# వాణిజ్యం

# ఫండ్స్‌లో తగ్గిన పెట్టుబడులు

**ముంబై, మే 17:** ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు తగ్గాయి. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా డేటా ప్రకారం, ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ స్కీములు ఏప్రిల్‌లో రూ.6,480 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. గత నెలతో పోలిస్తే మూడోవంతు పెట్టుబడులు తగ్గాయి. ఇది గత 12 నెలల సగటు కంటే 47శాతం తక్కువ. గత యేడాది నవంబర్ తర్వాత ఈక్విటీ ఫండ్లలో పెట్టుబడులు తగ్గుతున్నాయి. లార్జ్‌క్యాప్‌ఫండ్లలోకి పెట్టుబడులు భారీగా తగ్గాయి. మార్చి నెలలో రూ.911 కోట్లుగా ఉన్న పెట్టుబడులు ఏప్రిల్‌లో రూ.53 కోట్లకు పడిపోయింది. స్మాల్ క్యాప్ ఫండ్లలో మార్చిలో రూ.2,430 కోట్లుగా ఉండగా, ఏప్రిల్‌లో రూ.2,218 తగ్గింది. మిడ్‌క్యాప్ ఫండ్లలో మార్చిలో రూ.2,182 కోట్ల పెట్టుబడులు రాగా, అవి ఏప్రిల్‌కు రూ.1,782 కోట్లకు తగ్గాయి. గత కొన్ని సంవత్సరాలలో ఏప్రిల్‌లో ఇన్‌ఫ్లోలు అస్థిరంగా ఉన్నాయి. ఏప్రిల్ 2022లో రూ.15,890 కోట్ల ఇన్‌ఫ్లోలు రాగా, ఏప్రిల్ 2021, 2020లో ఇన్‌ఫోలు వరుసగా 3,437 కోట్లు, 6,213 కోట్లుగా ఉన్నాయి. అయితే ఏప్రిల్ 2020 కొవిడ్ సంక్షోభం బలహీనంగా ఉంది. నెలవారీ సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌లు స్వల్పంగా తగ్గి 13,727 కోట్లకు పడిపోయింది. ఏప్రిల్‌లో నమోదైన కొత్త సిప్‌ల సంఖ్య 1.9 మిలియన్లుగా ఉంది. మ్యూచువల్ ఫండ్ ఫోలియోలు 146.4 మిలియన్ల ఆల్‌టైమ్ గరిష్టస్థాయికి చేరుకున్నాయి.

# స్టాక్ సూచీలకు రెండో రోజూ నష్టాలే


**ముంబై, మే 17:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజూ నష్టాల్లో ముగిసాయి. ఉదయమే ప్రతికూలంగా ప్రారంభమైన సూచీలు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. మీడియా, స్థిరాస్తి రంగాల్లో అమ్మకాలు వెల్లువెత్తగా, వాహన, ఎఫ్ఎంసిజి స్టాక్స్‌కు కొనుగోళ్ల మద్దతు లభించింది. చివరికి సెన్సెక్స్ 371.83 పాయింట్ల నష్టంతో 61,560.64 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 104.75 పాయింట్లు క్షీణించి 18,181.75 పాయింట్ల వద్ద నిలిచింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐటిసి, భారతీఎయిర్‌టెల్, మారుతీ సుజుకి, అల్ట్రాటెక్ సిమెంట్స్, మహీంద్రాఅండ్‌మహీంద్రా, ఎస్‌బిఐ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఏసియన్



పెయింట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టిసిఎస్, ఇన్ఫోసిస్, టాటా స్టీల్, విప్రో, టాటా మోటార్స్ బజాజ్ ఫైనాన్స్, టైటాన్ కంపెనీ, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. పారాదీప్ ఫాస్ఫేట్స్ ఆదాయం మార్చితో ముగిసిన త్రైమాసికంలో దాదాపు రెండింతపై 3,713.62 కోట్లరూపాయలకు చేరింది. అదేసమయంలో నికర లాభం మాత్రం 73.4 శాతం తగ్గి రూ.9.47 కోట్లకు పరిమితమైంది. కంపెనీ షేరు బుధవారం 4.05 శాతం క్షీణించి రూ.53.25 వద్ద నిలిచింది. బలమైన వృద్ధి అంచనాల నేపథ్యంలో ఆరియోన్‌ప్రో సొల్యూషన్స్ షేరు బుధవారం 10శాతం ర్యాలీ చేసి రూ.582.45 వద్ద నిలిచింది.

# భారత్‌పైనే గ్లోబల్ కంపెనీల ఫోకస్

**ముంబై, మే 17:** కరోనా సమయంలో సెమీకండక్టర్ చిప్‌ల కొరత వల్ల చాలా కంపెనీలు ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. ముఖ్యంగా దిగుమతి ఆధారపడి భారత్ ఆటోమొబైల్ కంపెనీలు చాలా ఇబ్బందులు పడ్డాయి. దీంతో భారత్‌లో సెమీ కండక్టర్ చిప్ తయారు చేయాలని కొన్ని కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. దీంతో ప్రధాన గ్లోబల్ సెమీకండక్టర్ కంపెనీలు భారత్‌లోని ప్రతిష్టాత్మక సెమీకండక్టర్ ప్రోగ్రామ్‌పై ఆసక్తిని వ్యక్తంచేశాయి. సమీప భవిష్యత్తులో అధికారికంగా ఆసక్తిని వ్యక్తంచేసే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. దీనికి సంబంధించి వచ్చే వారంలోగా ప్రకటనలు వచ్చే అవకాశం ఉందని వారు అంచనా వేస్తున్నారు. సెమీకండక్టర్ తయారీని ఆకర్షించడానికి భారత దేశం ప్రకటించిన ఇతర ప్రయోజనాలతో



పాటు, ఫెడరల్, స్టేట్ సబ్సిడీలలో 10 బిలియన్ డాలర్లకుపైగా పోటీదారుల పరంగా ఇది ఫీల్డ్‌ను విస్తృతం చేస్తుంది. గ్లోబల్ సెమీకండక్టర్ కంపెనీలను ఆకర్షించడానికి ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలితాలను ఇచ్చాయి. కమ్యూనికేషన్స్, ఇన్ఫర్మేషన్‌టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్, సిలికాన్ వ్యాలీలో మూడు రోజులు పర్యటనలో సెమీకండక్టర్ స్పేస్‌లో 60కిపైగా కంపెనీలతో సమావేశమయ్యారు. భారతదేశం సెమీకండక్టర్ ప్రోగ్రామ్‌పై భారీ విశ్వాసం ఉంది. మేము అనేక పెద్ద ఆటగాళ్ల నుంచి ఆసక్తిని పొందాము. మొత్తం పర్యావరణ వ్యవస్థ భారతదేశానికి రావాలని కోరుకుంటోంది అని రైల్వే మంత్రి వైష్ణవ్ అన్నారు. ఆర్థిక ప్రోత్సహకాలు, అధిక నాణ్యత ప్రతిభ, మౌలిక సదుపాయాలలో పెట్టుబడులు, కోర్‌చిప్ తయారీదారులలో మాత్రమే కాకుండా పరిశ్రమకు మద్దతు ఇచ్చే అనుబంధ యూనిట్లలో కూడా పెద్ద పెట్టుబడులను ఆకర్షించడానికి అనుకూలమైన విధానాలతోసహా సులభతరం చేస్తామనిప్రభుత్వం తెలిపింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.